ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
5-9-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 216, పేజీలు : 10+4 వెల : 6.50

నేడు సొరెన్ విశ్వాస పరీక్ష 5లో

జమ్ములో తొలిసారి గులాంనబీ ర్యాలీ

# వ్యాపార దిగ్గజం మిస్త్రీ మృత్యువాత



## టాటాగ్రూప్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీని బలిగొన్న కారు ప్రమాదం

అహ్మదాబాద్ నుంచి ముంబయికి వస్తుండగా వంతెన రెయిలింగ్‌ను ఢీకొన్న కారు

సూర్య నదిపై అదుపు తప్పిన మెర్సిడిన్ బెంజ్

**ఘటనలో మరో వ్యక్తి కూడా మృతి.. ఇద్దరికి తీవ్రగాయాలు**

**ముంబయి, సెప్టెంబరు 4:** టాటాగ్రూప్ మాజీ ఛైర్మన్ సైరస్‌మిస్త్రీ రోడ్డుప్రమాదంలో కన్నుమూసారు. అహ్మదాబాద్‌నుంచి ముంబయికి కారులో ప్రయాణిస్తున్న మిస్త్రీ తెల్లవారు ఝామున3.15 గంటలకు ఆయన ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ అదుపుతప్పి సూర్యనదిపై ఉన్న వంతెన రైలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో సైరస్‌మిస్త్రీతోపాటు మరొక వ్యక్తి అక్క డికక్కడే మృతిచెందారు. ≫2





ప్రధాని, ప్రముఖుల దిగ్భ్రాంతి 5లో

# పర్యాటకానికి కొత్త కళ



## 48 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

కొత్త ప్రాజెక్టుల కోసం రూ. 2868.6 కోట్ల పెట్టుబడులు

'లండన్ ఐ' తరహాలో విశాఖలో భారీ ప్రాజెక్టు

విశాఖ, తిరుపతి, హార్సిలీహిల్స్‌లో ఒబెరాయ్ రిసార్టులు

ఎస్ఐపిబి సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు 4ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ఈ రంగంలో భారీగా పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించి పర్యాటక రంగంలో విశేష గుర్తింపు ఉన్న ఒబరాయ్ గ్రూప్స్‌తో కీలక ఒప్పందాలు చేసుకుంటుంది. కేరళ,తమిళనాడు తరహాలో పర్వత శ్రేణులు అటవీ ప్రాంతాల్లోని ఆకర్షణీయ ప్రదేశాల్లో జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలు తీర్చిదిద్దుతుంది. చారిత్రక,ఆధ్యాత్మిక విశిష్టత ఉన్న ప్రాంతాలతో కలిపి పర్యాటక ప్రాంతాల్లో విల్లాలు, రిసార్ట్స్, ఏడు నక్షత్రాల హోటళ్లను ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో సంస్కరణలు ద్వారా పలు ప్రసిద్ద సంస్థల పెట్టుబడులకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఎపి సమాచార, పౌరసంబంధాలశాఖ, టూరిజం విభాగం ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ పర్యాటక రంగానికి ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా తీర్చిదిద్దేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. టూరిజమంటే ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూడాలన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే దిశలో రాష్ట్రంలో ప్రాజెక్టుల ఏర్పాటు జరుగాల్సి వుందన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం నిర్దేశిత సమయంలోగా జరగాల్సి వుందన్నారు. ఆధునీక వసతులను పర్యాటక ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా వారిని ఎక్కువ ఆకర్షించవచ్చునన్నారు. పెద్ద సంఖ్యలో దేశ,విదేశాల నుంచి పర్యాటకులు పెరగడం వలన ఆదాయ వనరులు పెరుగుతా యన్నారు. ప్రత్యక్షంగాని, పరోక్షంగాని దీనిపై ఆధారపడేవారికి మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. తద్వారా ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాలు పెరుగుతా యన్నారు.

రాష్ట్రంలో టూరిజం శాఖ పటిష్టమైన రీతిలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తోందన్నారు. పర్యాటక రంగాన్ని ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చర్యలను చేపట్టింది. అందుకు అనుగుణంగా పర్యాటక ప్రాంతాలకు కొత్త హంగులు కల్పిస్తున్నారు. పర్యాటకులను ఆకర్షించే దిశలో వాటిని అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలు, పర్యాటక హోటళ్ల వివరాలు ప్రపంచ వ్యాప్తంగా త్రిపి ఒక్క పర్యాటకునికి తెలిసే విధంగా ఆన్‌లైన్ సోషల్ మీడియా వేదికగా వాటికి మంచి ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. అందరికి అందుబాటులోకి ఈ యాప్‌ను తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు, కోస్తా మరియు రాయలసీమ పర్యాటక సర్క్యూట్లకు ఒక్కొక్క మేనేజరు చొప్పున మొత్తం నలుగురు మేనేజర్లను నియమించి ప్రత్యేక వోల్వో బస్సుల ద్వారా రెండు లేక మూడు రోజుల పాటు పర్యాటక ప్యాకేజీలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా సర్క్యూట్లలో గల పర్యాటక ప్రాంతాలకు చుట్టుప్రక్కల ఉన్న రాష్ట్రాల నుండి కూడా ప్రత్యేక బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటుబోట్ల నిర్వాహణ సజా ≫2

## అప్పుల బాధతో ఐదుగురు
# రైతుల ఆత్మహత్య
## వేర్వేరు జిల్లాల్లో విషాదం

**ప్రభాతవార్త /న్యూస్ నెట్‌వర్క్**

చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోగా రుణ దాతల నుంచి వత్తిడి అధికం కావడంతో రాష్ట్రంలో వేర్వేరు జిల్లాల్లో అయిదుగురు అన్నదాతలు ఆత్మ హత్యలు చేసుకున్నారు. మరో మహిళా రైతు పరిస్థితి విషమంగా ఉంది. చనిపోయిన వారిలో నలుగురు రాయలసీమ జిల్లాలకు చెందిన వారే ఉన్నారు. వీరంతా పురుగుల మందు తాగి ఆత్మ హత్యలకు పాల్పడ్డారు. పంట చేతికి రాకపోగా కుటుంబం గడవడం కూడా వీరికి భారంగా మారింది. దీనితో తమ పంటచేలలోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం విషాదాన్ని నింపింది. కడపజిల్లా బ్రహ్మంగారి మఠం మండలం మల్లేగుడి పాడు గ్రామానికి చెందిన రైతు పుల్లల చెరువు కొండారెడ్డి (55) అయిదెకరాల్లో వరి పత్తి పండించాడు. అయిదేళ్లుగా నష్టాలు వచ్చాయి. దీనితో బ్యాంకుల్లో భూములను తనఖా పెట్టి 3.5 లక్షల రూపాయలు,గ్రామంలో మరో ఏడులక్షలు అప్పులు చేశారు. అప్పులు తీరకపోవడం మనస్తాపానికి గురయ్యాడు. మూడు రోజులు కిందట పురుగుల మందు తాగడంతో కుటుంబీకులు తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఘటనలో శ్రీసత్యసాయి జిల్లా గుదిమండ మండలం కరికెరకు చెందిన రైతు నరసింహప్ప (46) పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు, ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తెకు పెళ్లి కాగా కుమారుడు ఇంటర్ చదివి ఆర్థిక ఇబ్బందులతో డిగ్రీలో చేరలేదు. రెండేళ్లుగా రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని విత్తన పత్తి సాగు చేసి నష్టపోయాడు,. 5 లక్షల రూపాయల వరకు అప్పులు ఉన్నాయి. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రాత్రి మృతి చెందాడు. మరో ఘటనలో నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం నడిమిగేరికి చెందిన శ్రీహరి (42) దంపతులు పురుగుల మందు సేవించారు. శ్రీహరికి తన నాలుగు ఎకరాల్లో వివిధ పంటలను సాగుచేసేవాడు. మూడేళ్ల నుంచి దిగుబడి లేక నష్టాల పాలయ్యాడు. సుమారు 8 లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు, అప్పులు తీర్చేందుకు నల్లబెల్లి ప్రాంతంలో నర్సరీని ఏర్పాటుచేశాడు. ఇందుకోసం బ్యాంకులో మరో ఏడున్నర లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు, నర్సరీ నడవక రుణభారం మరింతగా పెరిగింది. దీనితో దిక్కుతోచని ఆయన భార్య ఉమామహేశ్వరితో కలిసి నర్సరీలోనే పురుగుల మందుతాగారు. వారిని కర్నూలు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శ్రీహరి చనిపోయాడు. భార్య ఉమామహేశ్వరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలి ≫2

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.01 కోట్లు

మరణాలు-65.03 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 6,804

మరణాలు - 21

**తెలంగాణలో**

తాజా కేసులు- 102

మృతులు -0

## ప్రబలుతున్న డెంగ్యు జ్వరాలు

**ఏజెన్సీ ప్రాంతంలో మరింత అధికం**

**సచివాలయం సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** డెంగీ జ్వరాల ప్రభావంతో రక్తకణాలు శాతం తగ్గి ఏజెన్సీ ప్రాంతాల్లో రోజురోజుకు మరణాల సంఖ్య పెరిగిపోతున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత పది రోజుల్లో పది మందికి పైగా మృత్యు వాతకు గురైనట్లు ఆయా గ్రామ పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు లెక్కలు తేటతెల్లం చేశారు. దీంతో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఇంత జరుగుతున్న ముందస్తు చర్యలు చేపట్టకపోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం ప్రజా ప్రతినిధులు, మంత్రులు కూడా డెంగీ జ్వరాల నియంత్రణపై ఎలాంటి పర్యచేయకుండా సంబంధం లేనట్టు వ్యవహరిస్తుండడంతో తీవ్ర విమర్శలు ≫2

# పెచ్చరిల్లుతున్న మతవిద్వేషాలు: రాహుల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినతర్వాత మతవిద్వేషాలు పెచ్చుమీరాయని, బిజెపి సంఘ్‌పరివార్ నాయకులు దేశాన్ని మతం పేరిట విడదీసే కుట్రలుచేస్తున్నారని కాంగ్రెస్‌నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన మెహంగాయ్‌పర హల్లాబోల్ ర్యాలీనుద్దేశించి ఆయన ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన రాహుల్ తన ప్రసంగంలో అధికార బిజెపి విద్వేషాలను రెచ్చగొడుతున్నదని పేర్కొన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షం నోరునొక్కేసారని, అందువల్లనే ఇపుడు నేరుగా ప్రజలతో మాట్లాడేందుకు భారత్‌జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ప్రస్తుతం అలుముకున్న వాస్తవాలను ప్రజలకు వివరించి వారిసమస్యలను కూడా వినేందుకే ఈ యాత్రను చేపట్టామన్నారు. ప్రధానిమోడీ, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ప్రజల్లో భయాందోళనలు పెంచుతున్నాయని, విద్వేషాలను పెంచిపోషిస్తూ దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ వైఖరి భారత్‌కు ఎంతమాత్రం మేలుచేయదని, చైనా పాకిస్థాన్‌లకు మాత్రమే మేలుచేస్తుందని ఆయన ఆరోపించారు. ఉపాధికల్పించడంలో మోడీ ఘోరంగా విఫలం అయ్యారని, అయితే కేవలం ఇద్దరు పారిశ్రామికవేత్తలప్రయోజనాలకు మాత్రమే పనిచేస్తున్నారని, వీరిద్దరికోసమే మోడీ 24 గంటలుపనిచేస్తున్నారని, అందుకు ప్రతిగా ఈ ఇద్దరు పారిశ్రామికవేత్తలుకూడామోడీకోసమే పనిచేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి విద్వేషాలు, హింస పెచ్చుమీరి పోయాయయని ధ్వజమెత్తారు. మీడియా, న్యాయవ్యవస్థ, ఎన్నికలసంఘాలపై ప్రభుత్వ ఒత్తిడిపెరిగిందని, అన్ని వ్యవస్థలపైనా బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘాల దాడి పెరిగిందన్నారు. ఈవిద్వేషాలు, ఏకపక్షపాలనద్వారా కేవలంఇద్దరు పారిశ్రామిక వేత్తలుమాత్రమే ప్రయోజనం పొందుతున్నారని, బిజెపి వారిమేలుకోసమే పనిచేస్తోందన్నారు. దేశంలోనిరుద్యోగం, ద్రవ్యోల్బణం మరింత పెరుగుతోందని ఆందోళన వ్యక్తంచేసారు.

# నిధులు వదిలేస్తున్న జగన్ సర్కార్

రోడ్ల నిర్మాణానికి వచ్చే నిధులకు పడిన బ్రేక్

ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల చేతిలో ఉంది

జనసేన, బిజెపి ఉద్యమాలు విడివిడిగా చేస్తాయి

బిజెపి ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ నిధులు వద్దని లేఖలు రాస్తోందన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల నిర్మాణం కోసం ఏన్టీబీ ప్రాజెక్ట్‌లో భాగంగా కేంద్రం నిధులు ఇవ్వడానికి సిద్ధపడిందన్నారు. అయితే ఇందులో తమ వాట నిధులు ఇవ్వడానికి రాష్ట్రం ముందుకు రావడంలేదన్నారు. పైగా తమ వద్ద నిధులు లేవని కేంద్రానికి లేఖ రాసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల రూ.ఆరువేల కోట్ల మేర ఎన్టీబీ నిధులు మురిగిపోతున్నాయన్నారు. మొదటి దశలో రూ.2600కోట్లకు టెండర్లు పిలిచినా నిరుపయోగంగా ఉన్న పరిస్థితి ఉందన్నారు. ఇదే తరహాలో రైల్వే ప్రాజెక్టులు కుడా పక్కకు వెళుతున్నాయన్నారు.

రాష్ట్రంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటూ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు లేఖ రాయడం ఆయన వ్యక్తిగతమా తెలుగుదేశం పార్టీ విధానమా అని ప్రశ్నించారు. టిడిపి హయంలో పరిశ్రమల కోసం చేసుకున్న ఒప్పందాల సమయంలో పర్యావరణం విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తూ ఓ వైపు మంత్రులు,వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏలు అడ్డుకుంటుంటే, మరో పక్క లేఖలు రాసి టిడిపి అడ్డుకుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ విషయంలో తమ పార్టీ వైఖరిలో మార్పులేదన్నారు. ఆ పార్టీ వంశపార్యంపర పాలన రీత్యా పార్టీ జాతీయ స్థాయి నిబంధనలను అనుసరించి పొత్తుల అంశంపై ఎటువంటి ఇప్పుడు ప్రస్తావన ఉండదన్నారు. అయినా తమ పార్టీ పొత్తులకు సంబంధించి నిర్ణయం అధిష్టానందేనన్నారు.

తెలుగుదేశం, కొన్ని పార్టీలు పొత్తుల ప్రస్తావన తెస్తున్నాయన్నారు. కేంద్రంలో బిజెపిని దించడానికి ఎవరితోనైనా కలుస్తామని సిపిఐ నారాయణ చెబుతున్నాడన్నారు. కమ్యూనిస్టులు కామెడీ మాటలు దగ్గరదగ్గర ఒకేటనన్నారు. పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ వంటి దేశాలతో నారాయణ కలుస్తారా? అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు ఈ దేశంలో కాలంచెల్లిన రాజకీయాలు చేయాలని తాపత్రాయపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా మాఫియా చెప్పు చేతల్లో ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పేదలకు సీట్లివ్వాలన్న నిబంధనను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. హైకోర్టు ప్రభుత్వానికి అక్షింతలు వేసినా మంత్రి బొత్సా సత్యనారాయణ ఎందుకు నోరు మెదపలేదన్నారు. ≫2

## ఆసియా కప్ : భారత్‌పై పాక్ విజయం

ఐదు వికెట్ల తేడాతో గెలుపు 'ఆట'లో

## రాష్ట్రానికి రూ. 948 కోట్ల గ్రాంటు మంజూరు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ స్థానిక సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 15,705.65 కోట్ల రూపాయలను కేంద్రం విడుదల చేసింది. ఇందులో భాగంగా రెండో విడత కింత తాజాగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, త్రిపుర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోని స్థానిక సంస్థలకు 4,189.58 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 569 కోట్ల రూపాయలు, కర్నాటకకు 628.07 కోట్ల రూపాయలు, త్రిపురకు 44.10 కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్‌కు 2,239.80 కోట్ల రూపాయలు, గుజరాత్‌కు 708.60 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇప్పటికే తొలి విడతలో తెలంగాణకు 273 కోట్ల రూపాయలను విడుదల చేసింది. 15వ ఆర్థిక సంఘ సిఫారసుల మేరకు స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్యం, బహిరంగ మలవిసర్జన రహిత నిర్వహణ, తాగునీటి సరఫరా, వర్షపు నీటి సేకరణ, నీటి రీసైక్లింగ్ తదితర కీలకమైన సేవలను మెరుగు పరచేందుకు తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ సిఫార్సులకు అనుగుణంగా గ్రామీణ స్థానిక సంసథలకు ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేస్తోంది. పంచాయితీరాజ్ సంస్థలకు కేటాయించిన మొత్తం గ్రాన్ ఇన్ ఎయిడ్‌లో 60 శాతం జాతీయ ప్రాధాన్య తలైన తాగునీటి సరఫరా, వర్షపు నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం కోసం కేటాయించగా, మిగిలిన 40 శాతం అన్ టైడ్ నిధులు స్థానిక నిర్దిష్ట అవసరాల కోసం పంచాయితీరాజ్ సంస్థల విచక్షణ ప్రకారం వినియోగిస్తారు.

కాగా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులు అందిన 10 రోజుల్లో రాష్ట్రాలు స్థానిక సంస్థలకు గ్రాంట్లను బదిలీ చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ≫2



ఆదివారం గుజరాత్, మహారాష్ట్ర సరిహద్దులో తీవ్రంగా గాయపడిన వారిని బయటకు తీస్తున్న దృశ్యం

# వ్యాపార దిగ్గజం మిస్త్రీ మృత్యువాత

>> మెర్సిడిస్ బెంజ్ కారులో ఆయన అహ్మదాబాద్‌నుంచి ముంబయికి వస్తున్నారు. ఈ ప్రాంతం గుజరాత్‌మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉంది. రెండో మృతుడిని పాండోల్‌గా గుర్తించారు. మరో ఇద్దరు ప్రయాణీకులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. సూర్యనదిపై చరోతివద్ద ఉన్న వంతెనపైకి వచ్చిన కారు అదుపుతప్పి రెయిలింగ్‌ఱు ఢీకొట్టింది. లగ్జరీ కారులో నలుగురు ప్రయాణిస్తుంటే మిస్త్రీ అక్కడికక్కడే చనిపోయారు. ప్రమాదం పాల్‌ఘర్‌జిల్లాలోని ఖాసా పోలీసు స్టేషన్‌పరిధిలో ఉంటుంది. దీనితో మృతదేహాలను ఖాసా ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసుల సమాచారం ప్రకారం డ్రైవర్‌కు కారు వేగం అదుపు తప్పిందని, డివైడర్‌కు ఢీకొన్ననట్లుగా కనిపిస్తోందని చెప్పారు. ఈ సంఘటన చూసేందుకు ప్రమాదంలాగే ఉందని పోలీసు అధికారులు తెలిపారు. ఢీకొన్న తీవ్రత ఎక్కువగా ఉంది. కారులోని ఎయిర్‌బాగ్స్ స్పందించలేదని తెలిపింది. అందువల్లనే ఇద్దరి ప్రాణాలు పోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా మిస్త్రీకి భార్య ఇద్దరు పిల్లలున్నారు.షాపూర్జీ ఆయన సోదరుడే. మిస్త్రీమరణం పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. ఒక విజయవంతమైన వాణిజ్యపారిశ్రామికవేత్తను కోల్పోయామని ఆయన పేర్కొన్నారు. 2012లో టాటా సన్స్‌గ్రూప్‌నకు ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. టాటా పేరులేకుండా ఛైర్మన్ అయినవారిలో రెండో వ్యక్తిగా పిన్నవయసులోనే అంటే 48 ఏళ్లకే టాటాసన్స్ ఛైర్మన్‌పదవిని అలంకరించారు. అప్పటివరకూ ఛైర్మన్‌గా ఉన్న రతన్‌టాటా వైదొలగడంతో సైరస్‌ను టాటాగ్రూప్ ట్రస్టు యజమాన్యం ఎంపికచేసింది. సైరస్‌మిస్త్రీ టాటాసన్స్‌కు ఆరవ ఛైర్మన్‌గా వచ్చారు.

టాటాగ్రూప్‌లో షాపూర్జీ పల్లోంజీ అత్యధిక వాటాలు కలిగి ఉండటంతో ఆ దామాషా పద్ధతిలో సైరస్‌ను ఎంపికచేసారు. అయితే 2016 అక్టోబరులోనే మిస్త్రీని ఛైర్మన్‌పదవినుంచి టాటాసన్స్ బోర్డు తొలగించింది. మాజీ ఛైర్మన్ రతన్ టాటా తిరిగి తాత్కాలిక బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత ఏడో ఛైర్మన్‌గా టిసిఎస్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ బాధ్యతలుచేపట్టారు. 2019 డిసెంబరులో జాతీయ కంపెనీ లా అప్పిలేట్‌ట్రిబ్యునల్ చంద్రశేఖరన్ నియామకం అక్రమమని చట్టవ్యతిరేకమని తీర్పుచెపుతూ మిస్త్రీని ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమించాలని ఆదేశించింది. అయితే సుప్రీంకోర్టుకు అప్పీలుచేయడంతో 2021 మార్చి 26వ తేదీ ఎన్‌క్లాట్ ఉత్తర్వులను పక్కనపెట్టింది. ఈ ఏడాదిమేనెలలోకూడా సర్వోన్నత న్యాయస్థానం షాపూర్జీ పల్లోంజి గ్రూప్ 2021 ఉత్తర్వులను పుఃసమీక్షచేయాలన్న అప్పీలును తిరస్కరించింది. అంతేకాకుండా టాటాగ్రూప్ సైరస్‌మిస్త్రీ తొలగింపునిర్ణయాన్ని సమర్ధించింది. మిస్త్రీకి టాటాసన్స్‌లో 18.4శాతం వాటాలున్నాయి. సైరస్ ఇన్వెస్ట్‌మెంట్స్‌ద్వారా ఈ పెట్టుబడులుపెట్టారు. ప్రస్తుతం ఆయన సంపద విలువలు 10 బిలియన్ డాలర్లుగా ఉంది. పార్శి కుటుంబంలో జన్మించిన 54 ఏళ్ల సైరస్ మిస్త్రీ నిర్మాణరంగంలో దిగ్గజంగా కొనసాగిన పారిశ్రామికవేత్త పలోంజి మిస్త్రీకుమారుడు. ఈ ఏడాది జూన్ 27వ తేదీనే సైరస్ తండ్రి పల్లోంజి మిస్త్రీ చనిపోయారు. సైరస్; షాపూర్జీ సోదరులతోపాటు లైలా, ఆలూ అనే కుమార్తెలు కూడా ఆయనకున్నారు. వీరిలో ఒక కుమార్తె రతన్‌టాటా సోదరుడు నోయల్ టాటాను వివాహంచేసుకున్నారు.

# పర్యాటకానికి కొత్త కళ

>> వృగా సాగేందుకు రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 24 ప్రభుత్వ, 164 ప్రయివేటు బోట్లు అన్నింటిని ఆపరేషన్లోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నం, విజయ వాడ, నాగార్జున సాగర్, సూర్యలంక తదితర ప్రాంతాల్లో సీ ప్లైన్‌లను నడిపేందుకు సంబంధిత సంస్థలతో చర్చిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రవాణా, బోటింగ్ సౌకర్యాల మెరుగుతో పాటు పర్యాటక హోటళ్ల నిర్వాహణను మెరుగుపర్చి ఆన్‌లైన్, సోషల్ మీడియావేదికగా వాటికిమంచి ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పరిశుభ్రతకు, భద్రతకు, ఆనందానికి, ఆహ్లాదానికి కేంద్రాలుగా పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్న చోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక ప్రాంతాలకు అదనంగా మరికొన్ని కొత్త ప్రాంతాలను గుర్తిస్తామని అన్నారవిశాఖపట్టణంలో లండన్ ఐ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసేదిశలో దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రాన్ని రూ.2868.6 కోట్లుతో పర్యాటకరంగ పరంగా అభివృద్ధి చేస్తున్నట్లుతెలిపారు రాష్ట్రానికి పర్యాటకులు విస్తారంగా వచ్చే విధంగా ప్రత్యేక చరయలు తీసుకుంటున్నామన్నారు.ఒక్కో ప్రాజెక్టు రూ.250 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీని ద్వారా పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్తామన్నారు.ఈ దిశలో పెట్టుబడులు ఆహ్వానించామన్నారు. మొత్తం అయిదు టూరిజం పరంగా గుర్తింపును పొందిన కంపెనీలు రానున్న ఐదేళ్ల కాలంలో పూర్తి చేసామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అందుబాటులోకి వచ్చే ప్రాజెక్టుల్లో దాదాపు 1,564 గదులు అందుబాటులోకి రావడంతో పాటుగా 48వేల మందికి మంచి వేతనాలతో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. విశాఖ పట్టణం, తిరుపతి, గండికోట, హార్సిలీ హిల్స్, పిచ్చుకలంకలో విఖ్యాత కంపెనీ ఓబెరాయ్ ఆధ్వర్యంలో రిసార్టులు ఏర్పాటుచేస్తామన్నారు. ఓబెరాయ్ విలాస్ బ్రాండ్‌తో రిసార్టులు, విశాఖపట్టణం శిల్పారామంలో హయత్ ఆధ్వర్యంలో స్టార్ హోటల్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తాజ్ వరుణ్ బీచ్ పేరుతో విశాఖలో మరోహోటల్,రిసార్టు అపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు.విశాఖపట్టణంలో టన్నెల్ ఆక్వేరియం, స్కైటవర్ నిర్మాణంచేపడతామన్నారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం సిఎం జగన్మోహనరెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత ఆకర్షణీయమైన ప్రదేశాలు, నగరాలతో ఉందన్నారు.ప్రతి ప్రాంతానికి ఒక విశిష్టతతో పాటుగా పర్యాటకులను ఆకర్షించే సౌందర్యత ఉందన్నారు.

విస్తారమైన సముద్రతీరాలు, నది తీరాలు అద్భుతమైన సుందర దృశ్యాలున్నాయన్నారు.అయితే గత ప్రభుత్వాల నిర్లక్ష్యంవలన పర్యాటకులు ఈ ప్రాంతాలపై అనుకున్నంత స్థాయిలోదృష్టి పెట్టలేద న్నారు. తమ ప్రభుత్వం ఈ విషయంలో పూర్తి శ్రద్ధ పెట్టిందన్నారు. పర్యాటకాభివృద్ధి ఆర్థికంగా వన రుల వృద్ధిపై ప్రభావితం చేస్తోందన్నారు. పర్యా టక ప్రాంతాలన్నింటికి అవసరమైన రవాణా వ్యవస్థను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షించే దిశలో మన రాష్ట్రంలో టూరిజం స్పాట్లున్నాయన్నారు. వాటినన్నంటిని అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు. ఆయా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేదిశలో ట్రావెలింగ్, హోటల్,టూరిజం రంగాల్లో అనుభవమున్న సంస్థలనుంచి పెట్టుబడులను ప్రభుత్వం తీసుకోవాల్సి వుందన్నారు. పర్యాటక రంగపరంగా విజయవాడ నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతామన్నారు. పర్యాటకులను అత్యధి కంగా ఆకర్షించేందుకు అనేక కీలకావకాశాలు విజయవాడ నగరంలోను,పరిసరాల్లో ఉన్నాయన్నారు. విజయవాడలో హయత్ ప్యాలెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవానీ ద్వీపంలో సఫారీ ఏర్పాటు,నగర పరిసరాల్లోని ఇతర చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాట కులను ఆకర్షించేదిశలో అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం జిల్లా పెనుగొండ జ్ఞానగిరి లక్ష్మీనరసింహాస్వామి ఆలయంవద్ద ఇస్కార్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు సిఎం జగన్ అనుమతినిచ్చారు. హంసలదీవి, సూర్యలంకబీచ్‌ల అభివృద్ధి, కొండపల్లి, వేదాద్రిప్రాంతాల్లో పర్యాటకు లను ఆకర్షించేదిశలో చర్యలను ప్రభుత్వం చేపడుతుంది.



అహ్మదాబాద్‌లో నాలుగు స్మార్ట్ స్కూళ్లను ఆదివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించిన దృశ్యం

# మతవిద్వేషాలు

>> దని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. విద్వేషాలు దేశానికి మేలుచేయవని మరింత నిర్వీర్యంచేస్తాయని,ధరల పెరుగుదల, నిరుద్యోగం కారణంగా దేశంలోప్రజలు ఎన్ని వెతలపాలవుతున్నారో చెప్పలేకుండా ఉందని రాహుల్ పేర్కొన్నారు. పార్లమెంటులో విపక్షం తమ వాణిని వినిపించాలని ప్రయత్నిస్తే మోడీ ప్రభుత్వం అనుమతించడంలేదని ఆరోపించారు. కొంతమంది పారిశ్రామికవేత్తల మేలుకోసమే మూడు నల్లరైతు చట్టాలు తెచ్చారని రైతుల ప్రయోజనం కోసం కాదని ఆయన అన్నారు.

ర్యాలీలో పశ్చిమ ఉత్తరప్రదేశ్‌నుంచి వచ్చిన అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్‌గాంధీ మళ్లీ పగ్గాలుచేపట్టాలని, ఆయన నాయకత్వంపై మాకు విశ్వాసం ఉందంటూ బ్యానర్లు చేతపట్టి ప్రదర్శించారు. మా నిజమైన నాయకుడు రాహుల్ గాంధీయేనని కాంగ్రెస్ వైభవాన్ని పునరుద్ధరించే నాయకుడు ఆయనేనంటూ నినాదాలు చేసారు. నేరుగాప్రజలను కలుసుకు నేందుకే 3500 కిలోమీటర్ల భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహిస్తున్నా మని, ఈనెల ఏడో తేదీ ఈ యాత్ర ప్రారంభం అవుతుందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం నిర్మూలన, మత సామరస్యం వంటి అంశాలపై ఈ యాత్ర జరుగుతుందన్నారు. రాహుల్‌తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు స్వతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీలో రాహుల్‌ప్రసంగిస్తు న్నంతసేపూ ఉత్తరప్రదేశ్ ప్రాంతంనుంచి వచ్చిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాహుల్ మళ్లీ పార్టీ అధ్యక్ష బాధ్యతలుచేపట్టాలని, మాకు మీపై నమ్మకం ఉంది రాహుల్‌జీ భారత్‌జోడో యాత్రతోపే మీరు మళ్లీ అధ్యక్షుడుగా రావాలి అంటూ నినాదాలుచేసారు.

# రైతుల ఆత్మహత్య

>> పారు. ఇదే జిల్లాలో కొత్తపల్లి మండలం భువలకుంట్ల గ్రామానికి చెందిన మంద వెంకటేశ్వరరెడ్డి (69) తనకు ఉన్న ఎకరంతో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవాడు, రెండేళ్లుగా పంటదిగుబడి లేకపోవడంతో 5 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయి. వాటిని తీర్చేందుకు కుటుంబం కర్నూలుకు వెళ్లింది. అక్కడ కూడా ఉపాధి లభించకపోవడంతో వెంకటేశ్వరరెడ్డి మనసిక ఆందోళనకు గురయ్యాడు. కాగా వినాయకచవితి సందర్భంగా కుటుంబంతో కలిసి స్వగ్రామానికి వచ్చాడు. ఇంటి సమీపంలోని కల్లెంలోకి వెళ్లి మద్యంలో పురుగుల మందు కలుపుకుని తాగాడు. కుటుంబీకులు చూసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఉప్పిచర్లలో రైతు నేలపాటి వెంకటేశ్వర్లు (51) తనకు ఉన్న మూడు ఎకరాలతో పాటు మరో 9.70 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశాడు, ఇందుకు పది లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు. సరైన దిగుబడి రాక చేసిన అప్పులు తీరక మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు, ఆయనకు భార్య. కుమారుడు, కుమార్తె ఉన్నారు,

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 272994
2nd Prize Rs.7000/- 22610
3rd Prize Rs.3500/-
20142 31698 34975 48127 54823
70601 74771 86685 89651 90771
4th Prize Rs.200/-
0120 0370 2345 6144 6264 7655 7667
7859 8766 9023
5th Prize Rs.100/-
2596 2632 2802 3071 3721 4024 5186
6281 6343 7806
6th Prize Rs.50/-
0020 1729 3109 4403 6064 7428 8283
0193 1789 3278 4478 6127 7466 8346
0308 1923 3356 4510 6267 7468 8443
0355 1976 3649 4844 6287 7514 8971
0374 2248 3650 4908 6304 7549 9305
0415 2391 3702 4991 6333 7688 9451
0662 2582 3703 5103 6454 7696 9669
0968 2583 3753 5162 6514 7723 9805
1049 2603 3970 5167 6777 7727 9856
1126 2626 3973 5173 6917 7952 9877
1303 2700 4215 5584 6923 7981
1361 2737 4255 5610 7066 8011
1572 2815 4260 5661 7183 8044
1628 2924 4283 5764 7258 8087
1714 2991 4319 5816 7358 8161

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 485586
2nd Prize Rs.7000/- 19474
3rd Prize Rs.3500/-
07214 19918 26540 30719 33880
34803 52915 71733 97318 97381
4th Prize Rs.200/-
1296 1565 2639 2814 2868 4457 5824
6885 8123 9078
5th Prize Rs.100/-
1316 1417 2984 3507 4298 4677 6666
6757 6960 9240
6th Prize Rs.50/-
0152 1984 3469 5522 6790 7999 9124
0211 2015 3497 5649 7185 8003 9236
0803 2251 3799 5677 7227 8054 9406
0807 2255 4006 5708 7255 8320 9418
0837 2287 4277 5753 7473 8326 9471
0838 2562 4314 5773 7489 8350 9540
0947 2864 4369 5857 7500 8401 9675
1046 2867 4396 5957 7503 8460 9838
1287 2879 4427 5997 7550 8542 9877
1497 2977 4475 6110 7720 8570 9947
1609 3041 4616 6187 7721 8615
1731 3109 4643 6310 7764 8674
1835 3160 5023 6493 7838 8957
1888 3211 5229 6538 7849 9004
1891 3222 5408 6567 7910 9069

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:04/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 875249
2nd Prize Rs.7000/- 78571
3rd Prize Rs.3500/-
06608 10050 23405 58178 65565
75646 75876 84078 89757 91563
4th Prize Rs.200/-
0708 0943 0968 1417 1673 2778 3845
4176 6830 7264
5th Prize Rs.100/-
0168 0777 0950 5112 5480 6616 8701
9455 9510 9977
6th Prize Rs.50/-
0042 1322 2900 4564 7024 8024 9104
0044 1395 2968 5223 7087 8097 9209
0198 1449 2971 5315 7095 8194 9237
0234 1450 2979 5324 7098 8208 9414
0236 1605 3121 5410 7112 8248 9635
0384 1707 3132 5730 7215 8379 9644
0484 1809 3469 5784 7225 8400 9699
0572 1826 3601 6026 7279 8596 9844
0590 1933 3702 6061 7563 8647 9848
0630 2004 3843 6121 7620 8691 9970
0688 2013 3907 6146 7711 8693
0892 2602 3968 6601 7779 8853
0960 2700 4005 6621 7962 8993
1090 2853 4111 6661 7976 9032
1150 2862 4261 6667 8017 9083

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 819735
2nd Prize Rs.7000/- 76311
3rd Prize Rs.3500/-
04727 09694 25181 30511 50078
58320 65226 76532 89313 93424
4th Prize Rs.200/-
2614 5306 6103 6733 6749 6750 8870
8932 8994 9969
5th Prize Rs.100/-
1456 1574 1779 2401 3893 3956 4163
5475 5967 9261
6th Prize Rs.50/-
0007 0875 1882 4052 6152 7935 9310
0017 0885 1894 4140 6212 7988 9332
0087 0937 1949 4194 6248 8034 9337
0237 1022 2310 4240 6367 8076 9353
0275 1151 2335 4257 6373 8083 9469
0358 1245 2397 4372 6474 8101 9490
0371 1465 2415 4980 6592 8125 9508
0389 1470 2724 5089 6899 8194 9521
0472 1474 2929 5540 7194 8303 9706
0496 1494 2974 5618 7224 8413 9847
0518 1501 3159 5621 7360 8837
0555 1529 3233 5696 7594 8917
0601 1627 3252 5754 7649 8967
0833 1790 3425 5909 7741 9099
0872 1876 4045 5999 7929 9278

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 625497
2nd Prize Rs.7000/- 66876
3rd Prize Rs.3500/-
00524 18787 27276 35849 36716
41100 43690 57041 57205 60799
4th Prize Rs.200/-
1073 1121 2089 5080 5565 5909 6498
7393 8054 8189
5th Prize Rs.100/-
2541 3281 6459 6976 7256 8140 8539
8910 9625 9706
6th Prize Rs.50/-
0103 1596 3259 4843 5739 7356 8921
0181 1715 3355 4870 5779 7523 9115
0268 1721 3461 5001 5823 7527 9303
0334 1897 3632 5009 6060 7714 9623
0513 2084 3935 5057 6116 7720 9846
0692 2142 3981 5064 6395 7722 9872
0905 2322 4233 5206 6396 7786 9886
0993 2356 4240 5327 6399 7987 9907
1092 2444 4274 5333 6664 8182 9959
1180 2510 4394 5470 6789 8206 9974
1229 2595 4405 5569 7015 8325
1380 2762 4452 5582 7232 8545
1449 2806 4454 5610 7255 8620
1550 3212 4512 5674 7291 8639
1594 3249 4720 5714 7328 8662

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 546872
2nd Prize Rs.7000/- 14603
3rd Prize Rs.3500/-
00499 04176 10503 12507 12562
14723 14751 37292 78789 92301
4th Prize Rs.200/-
1043 1569 1765 2132 4016 4973 6696
7369 8123 8990
5th Prize Rs.100/-
0973 1542 2222 3355 5667 6187 7979
8712 9025 9062
6th Prize Rs.50/-
0085 2111 3682 4635 5837 8103 9098
0191 2241 3688 4818 5850 8115 9123
0491 2315 3736 4856 6123 8140 9136
0633 2360 3750 4877 6580 8188 9204
0670 2509 3946 4942 6681 8224 9348
0729 2671 3954 5094 6783 8446 9423
0824 2733 4012 5353 7018 8555 9453
0854 2816 4041 5406 7303 8586 9519
1333 2856 4087 5415 7588 8620 9746
1472 2999 4293 5451 7632 8710 9908
1499 3059 4377 5485 7716 8799
1642 3119 4400 5558 7821 8964
1696 3328 4434 5575 7851 8970
1881 3427 4512 5602 7906 9011
1911 3597 4628 5679 7928 9031

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 566636
2nd Prize Rs.7000/- 29985
3rd Prize Rs.3500/-
15670 19296 19736 21863 61619
65919 68452 72215 81389 89580
4th Prize Rs.200/-
0265 0369 0800 1850 4529 4762 6581
7814 8645 8965
5th Prize Rs.100/-
1315 1986 3631 5561 6532 8170 9037
9222 9900 9972
6th Prize Rs.50/-
0198 1555 2907 4752 6011 7435 8802
0313 1593 3023 4877 6070 7444 8837
0364 2026 3094 5047 6248 7481 8846
0404 2216 3113 5182 6472 7551 9087
0628 2374 3324 5219 6524 7635 9450
0630 2375 3404 5261 6610 7721 9660
0635 2505 3468 5309 6628 7836 9714
0774 2534 3481 5380 6710 7983 9751
0936 2544 3497 5418 6735 8004 9756
0944 2578 3718 5599 6893 8165 9807
1007 2587 3744 5727 7117 8213
1090 2640 4209 5761 7192 8216
1304 2775 4364 5778 7220 8349
1370 2868 4422 5782 7245 8377
1418 2902 4488 5874 7290 8636

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 867952
2nd Prize Rs.7000/- 13844
3rd Prize Rs.3500/-
11911 19452 31646 64155 69240
72733 80523 90853 91145 96381
4th Prize Rs.200/-
0906 1776 1828 2644 6022 6351 8166
8830 9583 9890
5th Prize Rs.100/-
1781 2093 2493 3175 4389 4768 5298
7357 7917 8752
6th Prize Rs.50/-
0110 1804 3604 5066 6463 7823 9097
0171 1937 3726 5312 6537 7887 9161
0310 1940 3765 5338 6547 7996 9303
0360 2021 3809 5452 6581 8004 9379
0562 2368 3874 5504 6620 8010 9381
0568 2424 3958 5613 6728 8124 9450
0604 3075 4107 5656 6750 8405 9517
0621 3199 4232 5670 6796 8456 9751
0831 3204 4306 5695 6896 8464 9810
0915 3254 4397 5987 6974 8544 9824
0936 3437 4417 5995 7049 8575
1196 3475 4640 6000 7172 8580
1573 3479 4892 6146 7285 8707
1746 3511 4931 6159 7443 8809
1755 3566 4970 6430 7703 8864

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 723573
2nd Prize Rs.7000/- 37458
3rd Prize Rs.3500/-
03188 04213 05173 29851 36702
38466 56456 68738 81813 97539
4th Prize Rs.200/-
0960 1159 1853 2446 3810 4908 5147
7901 8166 8644
5th Prize Rs.100/-
0923 2349 2528 3899 3989 4085 4345
4913 7105 8969
6th Prize Rs.50/-
0129 1753 3307 4401 6654 7988 9466
0262 2163 3437 4513 6775 8082 9494
0320 2181 3478 4560 6799 8156 9536
0337 2202 3513 4707 6907 8229 9552
0365 2208 3583 4910 7006 8248 9723
0524 2264 3717 5016 7081 8257 9729
0730 2281 3900 5282 7098 8278 9853
0754 2284 3964 5293 7134 8793 9897
0758 2378 4038 5335 7346 8867 9973
0761 2477 4082 5551 7457 8988 9980
1028 2480 4106 5848 7555 9001
1048 2555 4185 5963 7601 9062
1374 2922 4219 5983 7640 9158
1375 2946 4266 6244 7688 9178
1731 3207 4367 6613 7763 9302

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 432861
2nd Prize Rs.7000/- 54597
3rd Prize Rs.3500/-
06526 45086 52978 63449 73107
75571 79763 84783 86260 92080
4th Prize Rs.200/-
0666 1063 2168 5530 5832 6204 6549
8110 9324 9661
5th Prize Rs.100/-
0781 2026 2533 4556 4604 5147 5362
5673 9028 9516
6th Prize Rs.50/-
0034 2448 4456 5706 6879 8107 9208
0143 2645 4493 5720 7164 8250 9394
0218 2896 4598 5850 7194 8309 9509
0367 3075 4662 5923 7266 8507 9598
0718 3138 4716 6083 7291 8556 9693
1021 3733 4732 6117 7328 8579 9720
1180 3801 4771 6132 7329 8600 9733
1354 3838 4907 6419 7376 8678 9787
1358 4087 5100 6529 7470 8823 9800
1437 4198 5137 6597 7499 8925 9951
1537 4218 5209 6615 7591 8959
1936 4286 5320 6661 7667 9002
1953 4352 5333 6739 7841 9043
2046 4382 5516 6766 7852 9101
2446 4416 5558 6847 8017 9120

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 984985
2nd Prize Rs.7000/- 73255
3rd Prize Rs.3500/-
16386 16871 27279 38431 49515
51802 62941 73500 84405 95624
4th Prize Rs.200/-
0554 0692 5048 5094 5242 5577 6374
7535 8524 8771
5th Prize Rs.100/-
0031 1010 1325 2653 4897 4962 5806
6660 7904 9280
6th Prize Rs.50/-
0206 1816 2984 4090 5945 7683 9410
0322 1860 3141 4113 6364 7838 9486
0389 1902 3228 4267 6366 8028 9595
0625 1966 3234 4281 6459 8049 9618
0643 2095 3401 4381 6478 8247 9626
0897 2229 3507 4704 6551 8268 9716
0899 2468 3576 4738 6684 8437 9783
1007 2572 3695 4946 6766 8439 9790
1142 2596 3821 4963 6830 8710 9948
1180 2637 3858 5011 6834 8807 9975
1200 2694 3897 5133 6948 8847
1368 2759 3962 5294 7351 8869
1446 2762 3996 5526 7381 9259
1498 2928 4036 5646 7451 9310
1537 2974 4045 5694 7555 9350

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 126564
2nd Prize Rs.7000/- 94679
3rd Prize Rs.3500/-
15609 26842 37578 48795 59245
61260 72473 83222 83916 94341
4th Prize Rs.200/-
0600 0676 0827 0863 2563 4987 5564
5753 9116 9580
5th Prize Rs.100/-
0439 1084 1150 2002 2191 4172 4803
5275 6653 7137
6th Prize Rs.50/-
0169 1539 3238 4993 6716 7712 9144
0315 1689 3475 5035 6723 7769 9237
0501 1734 3566 5064 6758 7877 9294
0598 1752 3573 5239 6844 8094 9305
0693 1797 3621 5262 6935 8105 9328
0882 1934 3704 5408 6969 8163 9715
0910 1999 3904 5492 7044 8188 9716
0982 2228 4055 5505 7156 8422 9810
1117 2366 4181 5548 7326 8502 9818
1120 2412 4191 5618 7359 8586 9985
1124 2659 4398 5829 7402 8618
1131 2797 4531 6034 7630 8758
1186 2891 4606 6301 7638 8887
1320 2970 4842 6328 7661 8950
1501 3225 4856 6447 7663 9024

# ఇకపై ఇంటర్వ్యూలు లేకుండానే అమెరికా వీసాలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారతీయులకు ఇకపై ఇంటర్వ్యూలు లేకుండానే వీసాలు మంజూరుచేయాలని అమెరికా నిర్ణయించింది. ఈమేరకు కాన్సులేట్ అధికారులకు తాజా ఆదేశాలు జారీచేసింది. బి1, బి2 వంటి సాధారణ వీసాల జారీప్రక్రియ తిరిగిప్రారంభం అయిన నేపథ్యంలో ఈ కీలకనిర్ణయం తీసుకుంది. అయితే కొన్ని నిర్దిష్ట కేటగిరీల దరఖాస్తుదారులకు మాత్రమే. అదికూడా ఈ ఏడాది డిసెంబరు 31కల్లా దరఖాస్తుచేసుకున్నవారికే వర్తిస్తుందని తెలిపింది. ప్రస్తుతం భారతీయులకు జారీచేస్తున్న వీసాల్లో ఎఫ్, హెచ్‌వన్, హెచ్3, హెచ్4, నాన్‌బ్లాంకెట్ ఎల్, ఎం, ఒ, పి,క్యూ, అకడమిక్ జె వీసాలను ఇంటర్వ్యూ అవసరం లేకుండానే జారీచేయనున్నట్లు అమెరికా తెలిపింది. ఇక ఇప్పటికే వీసా గడువు ముగిసిపోయిన వారు గడువు ముగిసిన తర్వాత 48 నెలల్లోపు రెన్యువల్‌చేయించుకుంటే ఇంటర్వ్యూ లేకుండానే ప్రక్రియ ముగించనున్నట్లు ప్రకటించింది. అయితే గతంలో వీసాలు తిరస్కరణకు గురైనవారికి మాత్రం వర్తించదని వెల్లడించింది. ఇంటర్వ్యూలనుంచి మినహాయింపు ఇచ్చినా నాన్ ఇమిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లకోసం వేచి ఉండాల్సిన సమయం కూడా ఇంకా ఎక్కువే ఉంది. కరోనా నాటి ఇబ్బందులే దీనికి కారణమని వెల్లడించింది. ఇప్పటికే వీసా దరఖాస్తురుసుము చెల్లించి ఉన్నవారు ఆందోళన పడవద్దని, కరోనా వీసా దరఖాస్తురుసుము చెల్లించినవారికి వీసాప్రక్రియ గడువును 2023 సెప్టెంబరు 23వ తేదీవరకూ పెంచుతున్నట్లుప్రకటించింది.

# డెంగ్యు జ్వరాలు

>> వస్తున్నాయి. అల్లూరి సీతరామరాజు జిల్లా పోలవరం ప్రాంతాల్లోని ముంపుకు గురైన గ్రామాల పరిధిలో జ్వరపీడితులు అధికంగా ఉన్నట్టు తెలియవస్తుంది. కొన్ని వైద్యశాలల్లో వైద్యులు లేక బాధలు పడుతుండగా కొన్ని ప్రాంతాల్లో మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించకపోవడం దురదృష్టకరం. వైద్య సేవల్లో పడకలు లేక ఆరు బయటే వైద్యసేవలు పొందుతున్న దుస్థితిని కూడా ఉందన్న విమర్శలు ఉన్నాయి. విశాక్ష ఏజెన్సీతో పాటు పాడేరు, శ్రీకాకుళం జిల్లాల్లోని కొన్ని మారుమూల గ్రామాల్లో కనీస రవాణా సౌకర్యాలు లేక జ్వరపీడితులు మృత్యువాతకు గురవుతున్నారు.

# జగన్ సర్కార్

>> ప్రభుత్వ పాఠశాలల్లో యాప్‌లు పెట్టిన విధంగానే ప్రైవేటు స్కూళ్ళలోను యాప్‌లు పెట్టాలన్నారు. నారాయణ,విద్యా సంస్థల విషయంలో ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతనలేదన్నారు. చిత్తూరు జిల్లాలో అధికారులు, అధికార పార్టీ నేతల వైఖరి కారణంగా తహసీల్దార్ కార్యాలయంలో రైతు మరణించడం దారుణమన్నారు.మరణించిన రైతు కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఆయన హత్యకు బాధ్యులైన వారిపై హత్యాయత్నం కేసు చేయాలన్నారు.ఈ కేసు విషయమై విచారణకు ఏక సభ్య కమీషన్‌ను నియమించాలన్నారు.ఈ ఘటనను జాతీయ మానవహక్కుల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. జనసేనతో బిజెపి మైత్రి కొనసాగుతుందన్నారు. ప్రజా సమస్యల విషయంలో రెండు పార్టీలు విడివిడిగా ఉద్యమాలు నిర్వహిస్తాయన్నారు. ఇది తమపార్టీల మధ్య ఒప్పందమన్నారు. దీని వలన రెండు పార్టీలు ఎక్కువగా జనానికి దగ్గరయ్యే అవకాశం ఉందన్నారు.

# గ్రాంటు మంజూరు

>> ఈ విధంగా నిర్దేశించిన సమయం మించి స్థానిక సంస్థలకు గ్రాంట్లను బదిలీ చేయడంలో జాప్యం జరిగితే సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డీతో సహా గ్రాంట్లను విడుదల చేయాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్రాలు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు అర్హత పొందాలంటే గ్రామీణ స్థానిక సంస్థలు కొన్ని షరతులను నెరవేర్చాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. స్థానిక సంస్థల న్నికలను సక్రంగా నిర్వహించేందుకు, స్థానిక సంస్థల వార్షిక అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయడానికి ఈ షరతులను నిర్దేశించడ జరిగింది. స్థానిక సంస్థలు తప్పనిసరిగా నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలను 15వ ఆర్థిక సంఘం వెబ్ సైట్‌లో విధిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో స్థానిక సంస్థలకు ఇప్పటి వరకూ కేంద్రం విడుదల చేసిన నిధుల వివరాలు రాష్ట్రాల వారీగా ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణకు 273 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌కు 948.35 కోట్ల రూపాయలు, బీహార్‌కు 1,921 కోట్ల రూపాయలు, చత్తీస్‌ఘడ్‌కు 557 కోట్ల రూపాయలు, గుజరాత్‌కు 1,181 కోట్ల రూపాయలు, హిమాచల్‌ప్రదేశ్‌కు 224.30 కోట్ల రూపాయలు, ఝూర్ఖండ్‌కు 249.80 కోట్ల రూపాయలు, కర్నాటకకు 1,046.78 కోట్ల రూపాయలు, కేరళకు 623 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్‌కు 1,472 కోట్ల రూపాయలు, మహారాష్ట్రకు 1,092.92 కోట్ల రూపాయలు, మేఘాలయకు 40.50 కోట్ల రూపాయలు, నాగాలాండ్‌కు 18.40 కోట్ల రూపాయలు, ఒరిస్సాకు 864 కోట్ల రూపాయలు, సిక్కింకు 6.60 కోట్ల రూపాయలు, తమిళనాడుకు 1,380.50 కోట్ల రూపాయలు, త్రిపురకు 73.50 కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్‌కు 3,733 కోట్ల రూపాయల చొప్పున స్థానిక సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.

## వారం - వర్జ్యం

**5-9-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
దశమి తె.2-45; మూల సా.6-05
వర్జ్యం సా.4-35 ల 6-05
తి.వర్జ్యం తె.3-01 ల 4-30
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**మిథునం:** మొండి బకాయిలు వసూలవుతాయి. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** ప్రముఖులతో పరిచయం. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. సమయస్ఫూర్తితో వ్యవహరించండి.

**తుల:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయిగా ఉంటుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. తీర్థ యాత్రలు చేస్తారు.సామాన్య ధన లాభం.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సేలం కోర్టు తీర్పుపై అప్పీలుకు టిటిడి!

## సేవా టిక్కెట్ భక్తులకు ఆప్షన్ ఇచ్చినా దర్శనానికి రాని భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 4ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం వైఖానస ఆగమోక్తంగా ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే ఆర్జితసేవలకు గృహస్థభక్తులను అనుమతించి దర్శనం చేయించడం పరిపాటి. అయితే గత రెండేళ్లలో కరోనా వైరస్ కారణంగా ఆర్జితసేవలన్నిటినీ ఏకాంతంగా ఆలయంలోపల నిర్వహించిన విషయం విదితమే. ఆ రెండేళ్లలో ఆర్జితసేవల టిక్కెట్లు కలిగిన గృహస్థభక్తులకు ఆప్షన్ ఇచ్చి సేవలు రద్దుకారణంగా నగదు తిరిగి తీసుకునే అవకాశం లేక సేవ టిక్కెట్లపై ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు చేయిస్తామని టిటిడి వెల్లడించింది. ఆ రెండేళ్లలో ఆర్జితసేవల టిక్కెట్లు కలిగిన భక్తులు 95శాతం మంది టిటిడి ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నారు. మరికొంత మంది నగదునువాపసు తీసుకున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో ఆర్జితసేవ టిక్కెట్లు కలిగి దర్శనాలకు రాని భక్తులు, నగదు వాపసు తీసుకోని భక్తుల్లోకొందరు టిటిడిపై హైకోర్టుకు వెళ్లి పిల్‌దాఖలు చేసినట్లు తెలుస్తోంది.



ఇదే విషయంలో తమిళనాడు సేలంకు చెందిన హరిభాస్కర్ కుటుంబం 2006లో ఆన్‌లైన్‌లో లక్కీ డిప్‌లో 12,500 రూపాయలు చెల్లించి శుక్రవారం స్వామివారికి జరిగే మేల్‌ఛాట్ వస్త్రం ఆర్జితసేవ టిక్కెట్‌ను పొందారు. ఈ టిక్కెట్ కలిగిన భక్తులకు ప్రతి శుక్రవారం క్రమపద్ధతిలో సేవకు అనుమతించేలా సమాచారం తెలియజేస్తారు. అప్పట్లో సేవ టిక్కెట్ బుక్‌చేసుకున్న హరిభాస్కర్‌కు 2020లో దర్శనం కోసం అవకాశం లభించింది. అయితే సేవలు ఏకాంతం కావడంతో ఈ సేవా టిక్కెట్ కలిగిన గృహస్థభక్తులు విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శనం చేసుకునే అవకాశం టిటిడి కల్పించింది. కానీ ఈ నేపథ్యంలో ఎంతో విలువైన, పవిత్రమైన మేల్‌ఛాట్‌వస్త్రం సేవ టిక్కెట్ కలిగిన హరిభాస్కర్ మాత్రం తనకు సేవ కావాలని పట్టు బట్టాడు. అయితే టిటిడి అందుకు అవకాశం లేదని తేల్చిచెప్పింది. దీంతో భక్తుడు తమిళనాడు సేలం వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయడం, ఈ కేసును విచారణ చేసిన న్యాయమూర్తి టిటిడికి అక్షింతలు వేస్తూ సేవకు అనుమతించాలని, లేకుంటే 50లక్షలు రూపాయలు చెల్లించాలని తీర్పునివ్వడంతో టిటిడి స్పందించింది. ఆదివారం టిటిడి వర్గాలు కూడా ఈ విషయంపై అప్పీలుకు వెళ్లాలని భావిస్తోంది. 2020 మార్చి నుంచి 2022 మార్చి వరకు తిరుమల ఆలయంలో ఆర్జితసేవలను టిటిడి రద్దుచేసిన విషయం విదితమే. ఆ సమయంలో ముందస్తుగా పలురకాల సేవా టిక్కెట్లను 17,946 మంది భక్తులు పొందారు. సేవలు రద్దుతో అప్పట్లో నగదు వాపసు చేయడం, లేదా విఐపి బ్రేక్‌దర్శనం చేసుకునే అవకాశం కల్పించింది. ఇప్పటికే ఈ విషయంగా కొందరు భక్తులు హైకోర్టును ఆశ్రయించారు. తీర్పు కూడా టిటిడికి అనుకూలంగా వెలువరించిందని సమాచారం. ఈ సమయంలో సేలం వినియోగదారుల కోర్టు తీర్పుపై కూడా టిటిడి హైకోర్టుకు అప్పీలుకు వెళ్లాలని భావిస్తోంది.

మొత్తంమీద ఆర్జితసేవల టిక్కెట్‌లు కరోనా సమయంలో టిటిడికి తలనొప్పి వ్యవహారంగా తయారైంది. ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం, కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించే అవకాశం కల్పించే ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు 90రోజుల ముందు గానే ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

## సచివాలయ ఉద్యోగుల పనిఒత్తిడిని తగ్గించాలి : ఎపిజెఎసి అమరావతి

### ఏలూరు, పశ్చిమ జిల్లాల నూతన కార్యవర్గం ఎన్నిక




ఏలూరు, పశ్చిమగోదావరి సచివాలయ నూతన కమిటీలను అభినందిస్తున్న ఎపిజెఎసి అమరావతి, ఎపిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ రాష్ట్ర నాయకులు

**ప్రభాతవార్త-ఏలూరు:** గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులను వారి జాబ్‌ఛార్ట్ ప్రకారం విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారి పని ఒత్తిడిని తగ్గించాలని ఏపిజెఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వైవి.రావు అన్నారు. ఆదివారం ఏలూరులోని ఏపిఆర్ఎస్ఏ భవనంలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల సర్వ సభ్య సమావేశం ఏపిజిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ రాష్ట్ర అడ్‌హక్ కో-ప్రెసిడెంట్ ఎస్‌కె.షామీర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏపిజెఏసి అమరావతి నాయకులు, ఏపిజిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ అడ్‌హక్ కమిటీ సభ్యులు కలిపి రెండు జిల్లాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వైవి.రావు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఈ ఏడాది ఆగస్టు 26వ తేదీన జరిగిన ఈహెచ్‌ఎస్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ఏపిజెఏసి అమరావతి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ప్రొబిషన్ పూర్తికాక ముందు మృతి చెందిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో చెల్లించి ఆ కుటుంబంలో అర్హులైన వారికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించాలని కోరారు. గ్రామ, వార్డ్ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులుకి నచ్చిన శాఖలో పనిచేసే వెసులుబాటు కల్పించాలని కోరారు. అదే విధంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు తక్షణమే చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, ఏపిజెఏసి అమరావతి చైర్మన్ రమేష్, ఏపిజిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.అర్లయ్య, కృష్ణా జిల్లా అధ్య క్షులు బి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లాకు అధ్యక్షులుగా రాజ్ కమల్, ఉపాధ్యక్షులుగా జ్యోతి, కార్యదర్శిగా సాయి రామ్, సహాయ కార్యదర్శిగా వి.ఆనంద్, కోశాధికారిగా ప్రేమచైతన్య, నలుగురు ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా జిలాని, ఉపాధ్యక్షులుగా షర్లి, కార్యదర్శిగా కె.మధు శ్రీరామ్, సహాయ కార్యదర్శిగా కె.సూర్యనారాయణ, కోశాధికారిగా సూర్యనారాయణ, నలుగురు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా వీరందరినీ రాష్ట్ర నాయకత్వం అభినందించింది.

## వారాంతాన తిరుమలలో మోస్తరుగా భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో వారాంతం ఆదివారం ఉదయం మోస్తరుగా భక్తులు ఉన్నారు. ఉదయానికి వైకుంఠంలో 10 కంపార్టుమెంట్లులో భక్తులు వేచివున్నారు. సర్వదర్శనానికి 10గంటలు సమయం పడుతుంది. వారాంతం కావడంతో భక్తులు తక్కువగానే ఉండటంతో వచ్చిన భక్తులను వచ్చినట్లు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోనికి అనుమతిస్తున్నారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## హామీల అమలులో వైఎస్సార్సీ విఫలం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**నెల్లూరు,సెప్టెంబరు 4 ప్రభాతవార్త-విద్య:** ఎన్నికల హామీల అమలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిదని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆయన ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు. ప్రజలను దోచుకుని కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టమే ధ్యేయంగా వారి పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలు మద్యపాన నిషేదం, సిపిఎస్ రద్దు, అమలు కాలేదన్నారు. మధ్యాన్ని ఏరులై పారిస్తు వేలకోట్లను సంపాదిస్తున్నారని ఆరోపించారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఎన్నో అంచనాల నడుమ ముఖ్యమంత్రిగా ప్రమాణ




స్వీకారం చేసిన జగన్ పాలన విధ్వంసంగా సాగుతుందని, గతంలో లేని ప్రజా వ్యతిరేకతను ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం సంవత్సర కాలంలో మూటగట్టుకున్నా రన్నారు. అవసరంలేని అనవసరపు సంక్షేమాన్ని చేస్తు ప్రజలపై మోయలేని అప్పులను చేస్తున్నారని, రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్ర మిగలటానికి ముఖ్యమంత్రి నిర్ణయాలే కారణమన్నారు. అధానికి రాష్ట్రంలోని వనరులను కారుచౌకగా కట్టబెట్టే యత్నం చేస్తున్నారని దానిని సాగనివ్వబోమనిహెచ్చరించారు. ప్రభుత్వ పవర్ ప్లాంట్‌లను ప్రయివేటీకరించాలనుకోవటం దారుణమన్నారు. అలాగే ప్రజల పక్షాన ఉండాల్సిన పోలీసు వ్యవస్థ కళ్లముందే అన్యాయాలు జరుగతున్నా పట్టించుకోవటం లేదని పూర్తిగా ఏకపక్షంగా పోలీసులు ప్రభుత్వ కనుసన్నల్లో సంఘవిద్రోహశక్తులకు రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాలడే వారిపై దాడులు జరుగతున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికలు రాష్ట్రాభివృద్ధికి ఏంతో కీలకమని ప్రజలు విజ్ఞతతో ఎన్నికల్లో పాల్గొనాలన్నారు. ఆలాగే 14నుండి 27 వరకు జరగనున్న దేశరక్షణ బేరీల అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది : ఎస్పీ

**ప్రభాతవార్త-ఏలూరు:** సాటి మనిషికి సహాయం చేయడంలోనే దైవత్వం వుందని, అందువల్ల ప్రతీ ఒక్కరూ తమకు అవసరం వున్న వారికి తమ చేతనైన సహాయాన్ని చేసే లక్షణం అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. ఆదివారం ఏలూరులోని అమీనాపేట వద్ద గల వినాయక దేవాలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఏఎస్పీ కె.చక్రవర్తితో కలిసి ఎస్పీ శర్మ పాల్గొని అందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా ఉత్తమమైన దానం అన్నదానం మాత్రమేనన్నారు. అందువల్ల ఆకలితో వున్న వారికి పిడికెడు అన్నం పెట్టడంలో వున్న సంతోషం మరెందులో వుండదన్నారు. ప్రతీమనిషి తన జీవితంలో ఎదుట వారికి సహాయ పడగలిగినప్పుడే వారి జీవితం పరిపూర్ణమవుతుందన్నారు. ఏ గ్రంథంలోనైనా భగవంతుడు ఇదే చెబుతున్నాడని అన్నారు. అందువల్ల ప్రజలు ఆపదలో వున్న వారికి, అవసరం వున్న వారికి తమ శక్తిమేర సహాయ సహకారాలు అందించి మానవత్వం చాటుకోవాలని కోరారు.

## గొడుగుల ఊరేగింపులో కానుకలివ్వొద్దు: టిటిడి



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఏడాది కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వెంకన్నకు తొమ్మిదిరోజులు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గరుడసేవకు అలంకరించేందుకు తొమ్మిదిగొడుగులను చెన్నై నుంచి హిందూ ధర్మపరిరక్షణ సమితి సమర్పిస్తుంది. ఈ గొడుగులు ఎంతో భక్తిశ్రద్ధలతో చెన్నైనుంచి కాలినడకన ఊరేగింపుగా తిరుమలకు తీసుకురావడం పరిపాటి. ఈ ఊరేగింపు సమయంలో తమిళనాడు నుంచి తిరుపతి వరకు దారిపొడవునా భక్తులు పూజలు చేసి తమవంతు విరాళాలిస్తారు. అంతేగాక వెంటతీసుకువచ్చే హుండీల్లో కానుకలు వేస్తారు. ఈ కానుకలను స్వామివారికి సమర్పించే మాట దేవుడెరుగు అయినా బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలకు గొడుగులు తీసుకువచ్చే సమయంలో ఎక్కడా ఎవ్వరూ కూడా ఎలాంటి కానుకలు ఇవ్వరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు అందించే కానుకలు టిటిడికి చేరవని, కానుకలతో టిటిడికి సంబంధం లేదని తెలిపింది. బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీ.

## రైలు మార్గం పనులతో పలు రైళ్ల దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని రాయనపాడు- కొండపల్లిల మధ్య కొత్తగాన ఇర్మిస్తున్న మూడు రైలు మార్గంపనులను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక నాన్ ఇంటర్లాకింగ్ పనులు కారణంగా ఈ మార్గంలోతిరిగే పలు రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాల మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 10, 17 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02764, ఈ నెల 04,11,18 తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 02763 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైళ్లను డోన్, గుత్తిమార్గం మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో కాచిగూడ, ఉందానగర్, జడ్చర్ల మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప రాజంపేట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 04,11,18 తేదీల్లో ఆదివారాల్లో మచిలీపట్నం-సికింద్రాబాద్-మచిలీపట్నం నుంచి బయల్దేరి నెంబర్ 07185/86 ఎక్స్‌ప్రెస్ రైళ్లను విజయవాడ, గుంటూరు, పగిడిపల్లిల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 05, 12, 19 తేదీల్లో పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07607 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 06, 13, 20 తేదీల్లో తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 ఎక్స్‌ప్రెస్ రైళ్లను సికింద్రాబాద్, సూలేహళ్లి, గుత్తిలమీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, సేడం, యాద్గీర్, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 06, 07, 10, 13, 14, 17 తేదీల్లో విశాఖపట్నం నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 20811 ఎక్స్‌ప్రెస్‌తోపాటు ఈ నెల 04, 07, 08, 11, 14, 15, 18 తేదీల్లో నాందేడ్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20812 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఏలూరు, విజయవాడ, గుంటూరు, పగిడిపల్లిల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో గుంటూరు,నల్గొండ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 12739/40 గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 19 వరకు పగిడిపల్లి, గుంటూరు, విజయవాడల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైల్లు మార్గ మధ్యంలో నల్గొండ, గుంటూరులలో నిలుస్తాయి. గుంటూరు-సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 12705/06 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 20 వరకు సికింద్రాబాద్, పగిడిపల్లిల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం- ఎల్‌టిటిముంబై-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 18519/20 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 19 వరకు పగిడిపల్లి, గుంటూరు, కృష్ణ కెనాల్, విజయవాడల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరులలో నిలుస్తాయి. నర్సాపూర్ నుంచి నాగర్‌సోల్ వెళ్లే నెంబర్ 12787 ఎక్స్‌ప్రెస్ రైలు 05, 06, 07, 08, 10, 12, 13, 14, 15, 17, 19, 20 తేదీల్లోను, తిరుగు ప్రయాణంలో నాగర్ సోల్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 12788 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 04, 06, 07, 08, 09, 11, 13, 14, 15, 16, 18 తేదీల్లో పగిడిపల్లి, గుంటూరు విజయవాడల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరులలో నిలుస్తాయి. సాంభల్పూర్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 20809 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 04, 05, 09, 11, 12, 16, 18, 19 తేదీలతోపాటు, తిరుగు ప్రయాణంలో నాందేడ్ నుంచి సాంభల్పూర్ వెళ్లే నెంబర్ 20810 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05, 06, 10, 12, 13, 17, 19 తేదీల్లో పగిడిపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరుల మీదుగా మళ్లించారు. దీంతో రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, గుంటూరు రైల్వే స్టేషన్లలో హోల్టింగ్ సదుపాయాన్ని కల్పించారు.

## ఆయుష్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను బహూకరించిన ఎస్‌బిఐ

### లాభాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్న సిజిఎం నవీన్‌చంద్రజా

### ఎస్‌బిఐ లాభాల్లో ఒక శాతం సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తుందన్న డిజిఎం రంగరాజన్




ఆయుష్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను బహూకరిస్తున్న ఎస్‌బిఐ అధికారులు

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** ఆయుష్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను ఆదివారం ఎస్‌బిఐ అధికారులు బహూకరించారు. ఈ సందర్భంగా పుష్ప హోటల్ సమీపంలోని బ్యాంక్ జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్‌చంద్రజా,డిజిఎం రంగరాజన్‌లు తమ చేతుల మీదుగా ఆస్పత్రి ప్రతినిధులకు అంబులెన్స్ తాళాలను బహూకరించారు. ఈ సందర్భంగా అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్ చంద్రజా మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా బ్యాంక్ తన లాభాల్లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. డిజిఎం రంగరాజన్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిసంవత్సరం తన లాభాల్లో ఒక శాతం సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తోందని, దానిలో భాగంగా ఈ సంవత్సరం ఆయుష్ ఆస్పత్రికి అన్ని వసతులతో కూడిన అంబులెన్స్‌ను అందచేస్తున్నట్లు తెలిపారు. గతంలో కరోనాసమయంలో పీపీఈ కిట్లు,మాస్క్‌లు పేదలకు, అనాథాశ్రమాలకు నిత్యావసర సరుకులు, ద్వారకా తిరుమలకు భక్తుల సౌకర్యార్థం రెండు బ్యాటరీ వాహనాలను అందచేశామన్నారు. సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేసిందని వారిని సాలరీ ప్యాకేజి క్రింద తీసుకొని బ్యాంకు రూ.40 లక్షలు ప్రమాద భీమా చేయడం జరిగిందని పేర్కొన్నారు.అంబులెన్స్‌ను అందచేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు, ఆయుష్ ఆస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

## ధర్మకర్తల మండలి, అధికారులు కాణిపాకానికి



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. వారం రోజులుగా భక్తుల్లేక వెల వెలబోయిన ఆలయం ఆదివారం రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిటకిట లాడారు. ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడుతుందని తెలిసినా ధర్మకర్తల మండలి, అధికారులు కాణిపాకంకు సారె అందించేందుకు తరలి వెళ్లారు. దాంతో ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు మారింది. దళారుల దందాకు మంచి ఊపు వచ్చింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. తిరుమలేశుని దర్శనానికి ఆలస్యం కావటంతో కొందరు భక్తులు ఇక్కడకు తరలి వచ్చారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సిబ్బంది ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరిచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఆదివారం భక్త జనులు తండోపతండాలుగా శ్రీకాళహస్తికి తరలివచ్చారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.

ఈ నేపథ్యంలో దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిట లాడింది. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.

**భక్తుల ఇక్కట్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణ దారులు విచ్చలవిడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు. దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికిగురౌతూ దేవస్థానం అభాసుపాలయ్యే ప్రమాదంఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు.దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

## ఆధ్యాత్మిక నగరంలో ప్రశాంతంగా నిమజ్జనాలు

### అత్యంత భద్రత నడుమ ట్రాఫిక్ నియంత్రణ



**తిరుపతి,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం స్మార్ట్‌సిటీ తిరుపతిలో పలుప్రాంతాల్లో కూడళ్లలో ఐదురోజుల క్రిందట ఏర్పాటుచేసి, ఘనంగా పూజలుజరిపించిన వినాయక విగ్రహాలను ఆదివారం ఉదయం నుంచి నిమజ్జనానికి తరలించారు. వినాయకవిగ్రహాలు ఏర్పాటు, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తితో ప్రజలు పూజలు చేసుకునేలా తొలినుంచి వినాయక నిమజ్జన కమిటీ ప్రతినిధులు సామంచిశ్రీనివాస్, ఆర్‌సిమునికృష్ణ, నవీన్ కుమార్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, చిన్నబాబు తదితరులు, తిరుపతిఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, నగర పాలక మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి సహకారంతో తిరుపతి మంగళం మార్గంలోని వినాయకసాగర్‌వద్ద పటిష్ట ఏర్పాట్లుచేశారు. ఈ ఏర్పాట్లతో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలోని పలు కూడళ్లలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహాలను వరుసక్రమంలో తరలించారు. అత్యంత కోలాహలంగా సాగింది. సాగర్ వద్ద మూడు భారీక్రేన్లను ఏర్పాటుచేసి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశాంతంగా ఈ కార్యక్రమం పోలీసు భద్రత నడుమసాగింది. రెస్క్యూటీమ్, గజ ఈతగాళ్లు సిద్ధంచేశారు. సాయంత్రం 6గంటల తరువాత నిమజ్జనాలు జరిగేలా విద్యుత్‌ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయడంతో అంతా ప్రశాంతంగా జరిగింది.

వార్త

కొంతమంది గొప్పవారుగా పుడతారు, కొంత మంది గొప్పతనాన్ని సాధిస్తారు.

-షేక్ స్పియర్

# ప్రవాసజీవితంతో విసిగిపోయిన రాజపక్ష!


పాలనలో లోపాలు, తప్పులు దొర్లితే ఎంతటి నాయకుడికైనా తిప్పలు తప్పవనడానికి శ్రీలంక మాజీ అధ్యక్షుడు గోట బయ రాజపక్షను ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పుకో వచ్చు. సుదీర్ఘకాలం పాటు కొనసాగిన నిరసనలు, నిరవధిక ఆందోళనలతో ప్రభుత్వం పతనం కావడం, తాత్కాలిక అధ్యక్షుడు పగ్గాలు చేపట్టి ప్రభుత్వాన్ని గాడిన పెట్టేందుకు చేపట్టిన చర్యలు ఇప్పటికీ ఎంతమాత్రం కొలిక్కిరాలేదు. సుమారు రెండునెలలపాటు ప్రవాసంలో గడిపిన శ్రీలంక మాజీ అధ్యక్షుడు తన ప్రవాసజీవితం అనుభవాలతో విసిగిపోయారో ఏమో కానీ స్వదేశానికి వచ్చేందుకు చేసిన అభ్యర్థనలు ఆచరణలోకి వచ్చాయి. అధ్యక్షభవనంలోకిసైతం చొచ్చుకువచ్చి ఒకవిధంగా తిరుగుబాటు ఉద్యమం నడిపిన శ్రీలంక పౌరుల ఆగ్రహా వేశాలకు ప్రాణహాని భయంతోనే మిలిటరీ అధికారికూడా అయిన రాజపక్ష దేశం నుంచి పరారీ కావాల్సి వచ్చింది. ముందుగా మాల్దీవులకు వెళ్లినా అక్కడినుంచి మళ్లీ సింగపూర్‌కు బయలుదేరి రెండువారాలుమాత్రమే కొన సాగిన రాజపక్ష తన వీసా పరిమితులు పొడిగించుకో వడం కోసం దౌత్యపరమైన వీసా అనుమతులకోసం థాయిలాండ్‌లో తలదాచుకోవాల్సి వచ్చింది. థాయిలాండ్ ప్రభుత్వం కూడా తాత్కాలిక వీసా అంటే రెండువారాలు మాత్రమే అనుమతించింది. ఎలాంటి రాజకీయ సమావే శాలు నిర్వహించకూడదని ఆంక్షలు పెట్టింది. ఆయన భద్రత రీత్యా బసచేసిన హోటల్ గదినుంచి వెలుపలికి రాకుండా షరతులు విధించింది. నిత్యం పాలనతో అత్యంత బిజీగాగడిపిన ఒక దేశాధ్యక్షుడు ఈ ఆంక్షలకు విసిగిపోయారనే అనుకోవాలి. తన భార్యతోకలిసి విదేశా లకు తరలిపోయిన రాజపక్ష ఎట్టకేలకు ఇపుడు ప్రభుత్వ అనుమతితోనే శ్రీలంకలో అడుగుపెట్టారు. స్వదేశంలో ఉన్న శాంతియుత జీవనం ఇతర దేశాల్లో కనిపించదన్న నగ్నసత్యాన్ని రాజపక్ష తెలుసుకున్నట్లున్నారు. అందుకే ఆయన ఎక్కడ ఉన్నా స్వదేశానికి తిరిగి వచ్చేందుకు తన రాజకీయ పార్టీ సారధ్యంలో ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేతో నిరంతర సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. అయితే తొలినాళ్లలో భద్రతరీత్యా అంగీకరించని తాత్కాలికప్రభుత్వం చివరకు అతిపెద్ద పార్టీగా ఉన్న ఎస్ఎల్‌పిపి ఒకవిధంగా ఒత్తిడి పెంచడంతోనే ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ ఆయనకు భద్రతతోకూడిన ఆవాసాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ ప్రత్యేక విమానంలో రాజపక్ష మాతృభూమిపై అడుగు పెట్టగలిగారు. అత్యంత భద్రతా వలయం మధ్య ఆయ నకు కేటాయించిననివాసానికి తరలివెళ్లాల్సి వచ్చింది. మాజీ అధ్యక్షుడిగా ఆయనకు ప్రభుత్వపరంగా లభించే అన్ని వసతులను కల్పించేందుకు ప్రస్తుత ప్రభుత్వం అంగీకరించినా ప్రజల్లో మాత్రం ఆయనపట్ల ఆగ్రహావేశాలు చల్లారలేదు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత ఎన్నడూలేనంత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న శ్రీలంకలో ప్రజలు నిత్యావసరాలకోసం సైతం బారులు తీరిన రోజులు ఎన్నోఉన్నాయి. పెట్రోలు డీజిల్, చివరకు ప్రాణాధార మందులు కూడా కరువైపోయిన పరిస్థితులు. మరోపక్క కరోనామహమ్మారి విజృంభణ. ఈ సమస్యల న్నింటితోను శ్రీలంక ప్రజలు అత్యంత దారుణమైన పరిస్థితులు ఎదుర్కొన్నారు. మరోవైపు ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ ఆర్థికసంస్థలనుంచి అందేసాయంపై స్పష్టత లేకపోవడంతో ఈ పరిస్థితులన్నింటికీ పదవీ కాంక్షతో రగిలిపోయిన రాజపక్ష కుటుంబీకులే కారణమని ప్రజలు ఆగ్రహోదగ్రులయిపోయారు. అందువల్లనే రాజపక్ష దేశం వీడి పరారుకావాల్సి వచ్చింది. మొత్తం మూడుదేశాల్లో తలదాచుకున్న గోటబయ చివరకు స్వదేశంలోనే స్థిరనివా సానికి శతవిధాలా ప్రయత్నించి పార్టీపరమైన సంప్రదిం పులతో సఫలీకృతులయ్యారు. అయితే దేశ ప్రజలుమాత్రం ఆయన్ను ఇప్పటికీ అంగీ కరించేపరిస్థితులు లేవు. ఇప్పటికీ అంతర్జాతీయ రుణాల కింద సుమారు 25 బిలియన్ డాలర్లవరకూ చెల్లించాల్సిన అవసరం ఉంది. శ్రీలంక దేశ పౌరులు సాధారణ జనజీవనస్రవంతిలోకి వచ్చేందుకు ప్రస్తుత పాలక ప్రభుత్వం ఏస్థాయిలో కృషిచేసినా కనీసం మరో ఐదేళ్లపడుతుంది. అదికూడా పూర్తిస్థాయిలో ఆర్థిక వ్యవస్థ స్థిరపడే అవకాశం లేదు. గతప్రభుత్వం అనుసరిం చిన అవినీతి, అవకతవకలు, లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే శ్రీలంకలో దారుణపరిస్థితులు నెలకొన్నా యని, దీనికితోడు బంధుప్రీతి పెచ్చరిల్లిందన్నది ఇప్పటికీ శ్రీలంక ప్రజల్లో బలంగా నాటుకునిపోయింది. అందుకు తగ్గట్లే శ్రీలంక ప్రభుత్వంలో రాజపక్ష కుటుంబీకులే అత్యధిక శాతం పదవులు అనుభవించిన ఆనవాళ్లున్నా యి. ప్రధాన పార్టీగాఉన్న శ్రీలంక పోడుజనపెరు మన(ఎస్ఎల్‌పిపి)కి ఇప్పటికీ మంచిపట్టు ఉంది. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీగాఅవతరించింది. అందువల్లనే ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘే ప్రభుత్వం ఆచితూచి అడు గులువేస్తూ ఆర్థికవ్యవస్థను గాడినపెట్టేందుకు కృషిచేస్తోం ది. అందులో భాగమే దేశానికి సాయం అందించేందుకు ఐఎంఎఫ్ అంగీకారం. ఈనేపథ్యంలో దేశానికి తిరిగి వచ్చిన గోట బయ రాజపక్ష ప్రస్తుత ప్రభుత్వానికి విధిగా సహకరిస్తే కొంతమేర గాడినపడుతుంది. లేనిపక్షంలో యధావిధిగా రాజకీయాలు తలెత్తితేమళ్లీ ఉద్రిక్తతలు, హింస ప్రజ్వరిల్లే ప్రమాదం లేకపోలేదు. మాజీ అధ్యక్షు డిగా ఆయనకు లభించే అన్నిహక్కులను పొందగలిగే రాజపక్ష ఇప్పటిక యినా తన ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలు, అవకతవకలను సరిచేసి గాడినపెట్టేం దుకు ప్రయత్నించే ప్రస్తుత ప్రభుత్వానికి సహకరించక పోతే ముమ్ముందు శ్రీలంక పరిస్థితులు మరింత అధ్వా నంగా మారతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

అగ్ని పరీక్షకు ఆగేదే బంగారం, గడ్డుకాలంలో అండగా ఉన్నవారే మిత్రులు.



రామకృష్ణ పరమహంస

ఒక సమాజం దాని నైతిక విలువలను కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్లే.



అబ్రహాంలింకన్

## ప్రజావాక్కు

### క్షీణిస్తున్న శాంతి భద్రతలు

రాష్ట్రంలో రోజురోజుకు శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. నెల్లూరులో దంపతుల హత్యవార్త ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నది. హత్యలుచేసి శవాలను డోర్ డెలివరీ చేస్తున్నారంటే నిందితులకు చట్టాలన్నా, పోలీసులంటే భయం లేకుండాపోయింది. నిందితులకు జైళ్లలోనే రాచమర్యాదలు చేస్తున్నారంటే వ్యవస్థలు పూర్తిగా భ్రష్టు పట్టిపోయాయని చెప్పాలి. మరోవైపు సీసీ కెమెరాలు పనిచేయవు. తగినంత మంది పోలీసు సిబ్బంది లేరు. మరి నేరాల కట్టడి, నేరస్తులను పట్టుకోవడం ఎలా సాధ్యం? ఇంకా నిశితంగా పరిశీలిస్తే నేరగాళ్లే రాజకీయ నాయకుల అవతారం ఎత్తినట్లు అనుమానించాల్సి వస్తుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పౌరుల విజయమిది

నోయిడా జంట సౌధాల కూల్చివేత అక్రమ నిర్మాణదారులకు గుణపాఠం కావాలి. స్థానిక పౌరులు పట్టు వదలని న్యాయ పోరాటం ఫలితంగా సర్వోన్నతన్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ బహుళఅంతస్తుల భవనాలు నేలమట్టమయ్యాయి. గ్రామాల నుంచి నగరాల వరకు అక్రమార్కులు చెరువులను, పంట కాలువలను, రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నావాటిపై కంటితుడుపు చర్యలు మాత్రమే తీసుకుంటున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రాథమిక దశలోనే కట్టడి చేయాలి. భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను నేరంగా పరిగణించాలి. నోయిడా స్ఫూర్తిని అందిపుచ్చుకుంటే జనావళికి మేలు జరుగుతుంది. మరోసారి ఇలాంటి అక్రమకట్టడాల నిర్మాణం జరగదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పిడుగుపాట్లకు ముందస్తు హెచ్చరికలేవి?

శాస్త్ర సాంకేతికపరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో రాష్ట్రంలో గతంలో పిడుగుపాట్లకు సంబంధించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రభుత్వం తెలియ పరచడం, తద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడటం జరిగింది. ప్రస్తుతం అలాంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రభుత్వం అలా మరణించిన వారి కుటుంబాలకుఎటువంటి సహాయం అందించడం లేదు. పాలకులు ఈ విషయంలో తగు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలి. ఇప్పటికే మరణించిన వారి కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల సాయం అందించాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### సమన్యాయం పాటించాలి

అనంతపురం జిల్లాలో తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని రోడ్డెక్కిన పోలీసు కానిస్టేబుల్‌ను ఆరు క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయన్న సాకుతో ఉద్యోగం నుంచి తొలగించారు. ఇప్పుడా కానిస్టేబుల్ క్రిమినల్ కేసులు నమోదు అయిన పోలీసు అధికారుల చిట్టా విప్పి వారి మీద చర్య తీసుకోకుండా దళితుడైన తనమీద తీసుకోవడాన్ని ప్రశ్నిస్తున్నాడు. నిజానికి క్రిమినల్ కేసులు నమోదు అయిన తర్వాత ఏ పోలీసు ఉద్యోగి అయినా విధి నిర్వహణకు అనర్హుడే! రాష్ట్రహోంమంత్రి అలా క్రిమినల్ కేసులు నమోదు అయిన అధికారులందరినీ వెంటనే విధుల నుంచి తొలగించి వారిపై విచారణ ప్రక్రియను వేగవంతం చేసి కేసుల నిగ్గు తేల్చాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పది, ఇరవై నాణేలు ముద్రించండి!

ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం మూలాన మార్కెట్‌లో ఒకటి,రెండు, ఐదు రూపాయల కరెన్సీ నాణేల చెలామణి తగ్గిపోయింది. దానిస్థానంలో ప్రస్తుత ధరలకనుగుణంగా పది, ఇరవై కరెన్సీ నోట్లు చెలామణి విరివిగా ఉంది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులచే కూరగాయల మార్కెట్‌లో, చిన్న చిన్న దుకాణాలలో పది, ఇరవై రూపాయల లావాదేవీలు బాగా జరుగుతున్నాయి. దీంతో ముఖ్యంగా వర్షాకాలంలో పది, ఇరవై రూపాయలనోట్లు తొందరగా పాడైపోతున్నాయి. అందువలన రిజర్వుబ్యాంకు అధికారులు కరెన్సీ నోట్ల స్థానంలో పది, ఇరవై, పాతిక రూపాయల కరెన్సీ నాణేలు కొత్తగా ముద్రించి చెలామణిలోకి తీసుకురావాలి. దాంతో చిన్న చిన్న లావాదేవీలు జరిపే పిల్లల ఇబ్బందులు తొలుగుతాయి. కాగితపు నోట్లు తొందరగా మురికిగా మారి చినిగిపోతాయి. లోహపు నాణేలు ఎక్కువ కాలం మనుగడ సాగిస్తాయి. కనుక రిజర్వుబ్యాంకు అధికారులు నాణేలుముద్రించి చెలామణిలోకి తీసుకురావాలి.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

### అవగాహన అవసరం

సమాజం శరవేగంగా మారుతోంది. లైంగిక విషయానికి వస్తే అక్రమ సంబంధాలు, వాటిని అనుసరించి హత్యలు, కూడా పెరిగిపోతున్నాయి. కొత్త కొత్తఎత్తులు, పైఎత్తులు వేసి ప్రేమికులు, భార్య,భర్తలు ఒకరికొకరు తెలియకుండా హత్యలు చేస్తున్నారు. చట్టంవారిని సరిగ్గా శిక్షించకపోవడం, సరైన సాక్ష్యాధారాలు లేకపోవడం వల్ల ఇవి సాధారణమైనాయి. వివాహాలు తూతూ మంత్రంగా వివాహాలు చేసి స్త్రీలుకానీ, పురుషులు గాని ఒకరి జీవితాలతో మరొకరు ఆడుకోకూడదు.

-వి.శశిధర్, దొండపర్తి, విశాఖజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశానికి దిగ్దర్శనం చేసేది గురువులే

**ఉపాధ్యాయుడు అనే పదానికి ఆంగ్లంలో టీచర్ అనే పదం ఉంది. అధ్యాపకుడికి లెక్చరర్ అనే పదం, ఆచార్యుడికి ప్రొఫెసర్ అనే పదం ఉన్నాయి. మరి గురువుకి? గురువు అనే పదానికి సరిపోయే ఖచ్చితమైన సరైనపదం, ఎంత చూచినా ఆంగ్లంలో మనకు కనపడదు. ఎంత వెతికినా దొరకదు. అంటే సనాతన ధర్మానికి, ఆర్షసంస్కృతికి, సంప్రదాయానికి మాత్రమే గురువు అందుతాడు. చిక్కుతాడు. దొరుకుతాడు అని చెప్పొచ్చు. అలాగే పాశ్చాత్య భాషకు, పాశ్చాత్య పద్ధతులకు పాశ్చాత్య సంస్కృతికి, గురువు అందడు, దొరకడు. గురుతత్వం చిక్కదు, దొరకదు అని అన్వయించవచ్చు. ఇది చమక్కు చమత్కారాలతో కూడుకున్నదే అయినా గురువుకి ఉన్న ప్రత్యేకతను ప్రాముఖ్యతను తెలియచేస్తుంది.**



రమాప్రసాద్ ఆదిభట్ల

ఆర్షసంస్కృతి, సనాతన ధర్మం, భారతీయత గురువుకు విశిష్టస్థానం ఇచ్చేయి. అవతార పురుషులు కూడా గురువుల వద్ద జీవిత పాఠాలు, అస్త్రశస్త్ర కౌశల నైపుణ్యాలతోపాటు, అవసరమైన అన్ని విద్యలను నేర్చుకున్న వారే. తమ గురువులకు శుశ్రూష చేసిన వారే. గోవిందుడూ గురువూ యిద్దరూ నీ ముందుకు వస్తే, ముందుగా ఎవరికి నువ్వు నమస్కరిస్తావు? అని అడిగిన ప్రశ్నకు, గురువుకే ముందుగా నేను నమస్కరిస్తాను. ఎందుకంటే ఆ గోవిందుడు గురించి చెప్పినది గురువే కాబట్టి అనంటారు భక్త కబీర్ దాస్. జ్ఞానాన్ని అందించే వాడు గురువు. ఏ ప్రత్యేక గుణమూ లేనట్టివాడు, అన్ని గుణాలూ తానైన వాడు గురువు. ఏ రూపమూ లేనివాడు, అన్ని రూపాలూ తానైన వాడు గురువు. తల్లితండ్రిని చూపెడితే, వేలు పట్టుకుని గురువు దగ్గరకు తీసుకువెళ్తాడు తండ్రి. జ్ఞానాన్ని నేర్పి, జీవిత సత్యాన్ని ఎరుకపరుస్తాడు గురువు. భగవంతుని ఆగ్రహం వలన వచ్చే అనర్థాన్ని, గురువు అనుగ్రహంతో తప్పించుకోవచ్చు. కానీ గురువు ఆగ్రహం తెచ్చిన అనర్థాన్ని ఆ భగవంతుడు కూడా తప్పించడు. అంతటి మహోన్నతుడు, మహితాత్ముడు గురువు. బ్రహ్మవిష్ణు మహేశ్వరులకు మూలమైన పరబ్రహ్మ రూప స్వరూపం గురువు. భగవంతుడికి భక్తుడికీ అనుసంధాన కర్త గురువు. జీవ తత్వాన్ని జీవన తత్వాన్ని జీవిత తత్వాన్ని నేర్పుతాడు గురువు. జీవిత అర్థాన్ని పరమార్థాన్ని నేర్పిస్తాడు గురువు. పూర్వం కౌత్సుడు అనే శిష్యుడు ఉండేవాడు. కౌత్సుడి గురుభక్తిని త్రిమూర్తులు వేర్వేరుగా పరీక్షలు పెట్టి పరీక్షిస్తారు. చివరకు ముగ్గురూ కలిసి ప్రత్యక్షమవుతారు. మేం పెట్టిన క్లిష్టమైన కష్టమైన పరీక్షలలో కౌత్సా! నువ్వు నెగ్గేవు. అనన్య సామాన్యమైన నీ గురుభక్తిని మేంమెచ్చేం. నీకు మోక్షాన్ని ప్రసాదిస్తాం అని అన్నారు త్రిమూర్తులు. దానికి ఆనందించిన కౌత్సుడు ఇలా అంటాడు. మీ దర్శన భాగ్యం కలగడం నిజంగా నా అదృష్టం. నిజానికి మీ ముగ్గురితత్వాల గురించి నాకు తెలియచేసి, మిమ్మల్ని ప్రసన్నం చేసుకునే జ్ఞానాన్ని నాకు అందించినది మా గురుదేవులు. గురువే బ్రహ్మ. గురువే విష్ణువు. గురువే మహేశ్వరుడు. మీ ముగ్గురి స్వరూపాలకు మూలమైన ఆ పరబ్రహ్మ స్వరూపమూ నా గురువే. నాకు మోక్షానికి అర్హత వచ్చిందంటే, కావలసినది అంతా నాకు నేర్పించి, ఇంత ఉన్నతంగా నన్ను తీర్చిదిద్దిన, మా గురుదేవులకు కూడా అర్హత ఉన్నట్టే కదా! కనుక నాతోపాటు మా గురుదేవులకు కూడా మోక్షాన్ని ప్రసాదించండి అని అడిగేడు కౌత్సుడు. త్రిమూర్తులు మహదానంద భరితులు అయ్యేరు. గురువు శిష్యుడినీ ఇద్దరినీ మెచ్చుకున్నారు. అంతటి విశిష్టమైన ఉన్నతమైన గురుభక్తి ఉన్నందుకు శిష్యుణ్ణి, అటువంటి శిష్యుణ్ణి తీర్చిదిద్దిన స్థాయిగల గురువునీ మెచ్చుకుని, గురుశిష్యులు యిద్దరికీ మోక్షాన్ని ప్రసాదించేరు త్రిమూర్తులు. ఇదీ 'గురుఃబ్రహ్మ గురుఃవిష్ణు గురుదేవో మహేశ్వరః అనే శ్లోకం వెనుక ఉన్న ఆసక్తికరమైన కథ. ఇక భాషాపరంగా కూడా గురువు ప్రత్యేకతను విశిష్టతను, కొంచెం విభిన్న ధోరణిలో చూద్దాం. ఉపాధ్యాయుడు అనే పదానికి ఆంగ్లంలో టీచర్ అనే పదం ఉంది. అధ్యాపకుడికి లెక్చరర్ అనే పదం, ఆచార్యుడికి ప్రొఫెసర్ అనే పదం ఉన్నాయి. మరి గురువుకి? గురువు అనే పదానికి సరిపోయే ఖచ్చితమైన సరైనపదం, ఎంత చూచినా ఆంగ్లంలో మనకు కనపడదు. ఎంత వెతికినా దొరకదు. అంటే సనాతన ధర్మానికి, ఆర్ష సంస్కృతికి, సంప్రదాయానికిమాత్రమే గురువు అందుతాడు. చిక్కుతాడు. దొరుకుతాడు అని చెప్పొచ్చు. అలాగే పాశ్చాత్య భాషకు, పాశ్చాత్య పద్ధతులకు పాశ్చాత్య సంస్కృతికి, గురువు అందడు, దొరకడు. గురుతత్వం చిక్కదు, దొరకదు అని అన్వయించవచ్చు. ఇది చమక్కు చమత్కారాలతో కూడుకున్నదే అయినా గురువుకి ఉన్న ప్రత్యేకతను ప్రాముఖ్యతను తెలియచేస్తుంది. వ్యవహారికంలో లోకగురువులు, శోకగురువులు, బోధగురువులు, బాధ గురువులు, డబ్బు గురువులు, జబ్బుగురువులు ఇలా ఎన్నో రకాలైన గురువులు, ఎందరో మనకి తారసపడుతుంటారు. వీరు గురువులు కాదు. బరువులు. ఇలాంటి గురువులు కాదు మనక్కావలసినది. ఇలాంటి గురువుల గురించి కాదు మనం మాట్లాడుకుంటున్నది. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి మనల్ని తీసుకుపోయే గురువే ఉత్తమ గురువు. ఉత్తమోత్తమ గురువు. అలాంటి గురువు దొరకడం భాగ్యం. మహద్భాగ్యం. పూర్వజన్మల పుణ్యఫలం. ఇక భౌతికపరంగా ఆలోచిస్తే ఇప్పటి రోజులకు అనుగుణంగా అవలోకనం చేస్తే, ప్రస్తుత కాలమాన విషయాలను పరిశీలిస్తే, పరిస్థితులను పరిశీలన చేస్తే జాతి యావత్తు మీద చెరగని ముద్ర వేసిన, ఎందరెందరో మహనీయ గురువులు మనకెందరో ఈ నేలమీద కనిపిస్తారు. వారు వాళ్ల జీవించిన విధంలోను, వారందించిన పథంలోనూ, జాతిని తీర్చిదిద్దిన తీరులోనూ ఓ గొప్పసందేశం భావితరాలకు కనబడుతుంది. చెరిగిపోని కరిగిపోని ఓ పదిలమైన స్థానాన్ని సంపాదించుకుంటారు. కలకాలం ధృవతారలుగా చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి కోవకు చెందిన మహనీయుడు, మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. భారత మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా అత్యున్నత స్థానాలను అధిరోహించి, ఎనలేని సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మహాశయుడు. రాధాకృష్ణన్ మహాజ్ఞాని, తత్వవేత్త. భరతమాత గర్వించే ముద్దుబిడ్డ. తన వద్ద చదువుకున్న ఎందరెందరో విద్యార్థులను, తన మేధా సంపత్తితో, భరతజాతి ఆణిముత్యాలుగా తీర్చిదిద్దిన ఆచార్యుడు డా. సర్వేపల్లి. ఓ సందర్భంలో రాధాకృష్ణన్ గారి శిష్యులు వచ్చి రాధాకృష్ణన్ మహాశయుని పుట్టిన రోజు జరుపుతామని అనుమతి కోరితే, తన పుట్టినరోజును తన జన్మదినంగా జరిపేకన్నా, ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే తానెక్కువ సంతోషపడతానని చెప్పేరు. ఇది ఉపాధ్యాయ వృత్తి మీద ఆయనకున్న మక్కువను, అభిమానాన్ని, గౌరవాన్ని తెలియచేస్తుంది. రాధాకృష్ణన్ మహాశయుని పుట్టిన రోజు సెప్టెంబర్ ఐదవ తేదీని మనం 'ఉపాధ్యాయ దినోత్సవం'గా 'గురు పూజోత్సవం'గా జరుపుకుంటున్నాం. అయితే ఏదో మొక్కుబడిగా, ఆనవాయితీగా గురువులకు పూజలు చేయడం, గురువులకు కానుకలు ఇచ్చి గురుపూజోత్సవాలు, విద్యార్థులు చేయడం కాదు ఇప్పుడు కావలసింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ మహాశయుడు అందించిన మార్గాన్ని స్ఫూర్తిగా ఉపాధ్యాయులంతా తీసుకోవాలి. విద్యార్థులలో జ్ఞానజ్యోతులను వెలిగించేందుకు కృషిచేయాలి. విద్యార్థిలోకమంతా భావి భారత కాంతిదీపాలుగా మారేందుకు గురువులందరూ పాటుపడాలి. అదేవిధంగా శిష్యులంతా అచంచలమైన గౌరవంతో, గురువులు చెప్పే విషయాలను క్షుణ్ణంగా అనుసరిస్తూ, ఆచరిస్తూ గురువు చెప్పే మార్గంలో నడవాలి. నడిచేందుకు అవసరమయ్యే ఓర్పును, నేర్పును, శక్తియుక్తులను సముపార్జించేందుకు శిష్యులు పాటుపడాలి. అప్పుడే 'గురుపూజోత్సవానికి' ఉపాధ్యాయ దినోత్సవానికి నిజమైన అర్థం, సార్థకత చేకూరుతుంది. తస్మై శ్రీ గురవే నమః! వెరసి గురువు శిష్యులను పూర్ణులుగా, పరిపూర్ణులుగా, మహోన్నతులుగా తీర్చిదిద్దుతాడు. ఫలితంగా శిష్యులకు ఇహాన్ని పరాన్ని ప్రసాదిస్తాడు. అటువంటి నవ్యమైన, భవ్యమైన, రమ్యమైన స్థితీ, పరిస్థితీ తీసుకువచ్చే సందేశానికి గురుపూజోత్సవం ప్రేరకం కావాలి. ప్రతీక కావాలి. గురువును సేవిద్దాం. గురువును పూజిద్దాం. ఆ 'గురుత్వా'కర్షణ శక్తిలో మన జీవితాలను పండించుకుందాం. సంపన్నం చేసుకుందాం. సుసంపన్నం చేసుకుందాం. తస్మై శ్రీ గురవే నమః, గురు దేవోభవ! ఆచార్య దేవోభవ!! ●



సర్వేపల్లి రాధాకృష్ణన్

# భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఎప్పుడు?


ఐ.ప్రసాదరావు

గత దశాబ్దాలుగా మనదేశానికి భద్రతా సమితిలో (ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్) శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతూ ఉన్నారు. ప్రపంచంలో జనాభాపరంగా రెండవస్థానంలో, సైనిక శక్తిలో నాల్గవస్థానంలో, దాదాపు 8.5 శాతం జిడిపివృద్ధితో సుమారు 3.17 ట్రిలియన్ డాలర్లుతో ప్రపంచంలో 6వ ఆర్థికవ్యవస్థగా, అనేక అంతర్జాతీయ సంస్థలకు, సదస్సులకు, సమావేశాలకు అధ్యక్షతవహిస్తూ ప్రస్తుతం ముందుకు సాగుతోంది. అనేక దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉంది. కష్టకాలంలో అనేక దేశాలకు 'నేను ఉన్నాను'అంటూ ఆపన్న హస్తం అందిస్తూ ప్రయాణం చేస్తుంది. సుమారు ఏడు దశాబ్దాల క్రితం ఏర్పడిన ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థలు అనేక రకాలసేవలు అందిస్తూ నేటికీ కొనసాగుతున్నాయి. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వివిధ అంతర్జాతీయ సంస్థలు నిర్మాణం జరిగింది. అయితే నేడు అనేక మార్పులు చేర్పులువచ్చాయి. అయినప్పటికీ, ఈ అంతర్జాతీయ సంస్థలు అన్నియు పూర్వపు తీర్మానాలు అనుసరిస్తూ కొనసాగుతున్నాయి. వాస్తవం చెప్పాలంటే, భద్రతా సమితిలో శాశ్వత సభ్యత్వం కలిగిన అమెరికా, చైనా, రష్యా ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాల కనుసన్నల్లో పనిచేస్తున్నాయి అనేది జగమెరిగిన సత్యం. ఈ పంథా మార్చుకుని నూతన నిర్మాణాన్ని, నూతన విధివిధానాలు రూపొందించుకుని ముందుకు సాగటం ద్వారా ప్రపంచ దేశాలమధ్య ఆర్థిక ద్వైపాక్షిక సామాజిక, రాజకీయ అంశాల్లో సహకారం అందించుకోవడం ద్వారా ప్రపంచంలో మరింత శాంతి, సహకారం భద్రత సమకూర్చుకుంటూ ముందుకు సాగటానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా భద్రతా సమితిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి వీటోఅధికారం కలిగిన ఐదు దేశాలతోపాటు ప్రపంచ దేశాలు బాసటగా నిలవాలి. అయితే భారతదేశానికి శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి ముఖ్యంగా భారత ఆర్థిక వ్యవస్థను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగా చూడటం జరుగుతుంది. ఐక్యరాజ్యసమితికి మనదేశం కేవలం 23మిలియన్ల అమెరికన్ డాలర్లు సహాయం/ నిధులు సమకూర్చుతుంది. ఇదిచాలా స్వల్పంగా ఉంటుంది అని అంచనా. మనదేశం కంటే ఐదు రెట్లు ఎక్కువగా బ్రిటన్, ఫ్రాన్స్, ఏడు రెట్లు ఎక్కువగా జర్మనీ, 10 రెట్లు ఎక్కువగా జపాన్, 15 రెట్లు ఎక్కువగా చైనానిధులు ఐక్యరాజ్యసమితికిఅందిస్తున్నాయి. ఇక 2018లో అయితే ఒక్క అమెరికా దేశమే10 బిలియన్ల అమెరికన్ డాలర్లు అనగా మనదేశం ఇచ్చిన నిధులకు సుమారు 400 రెట్లు నిధులు ఐక్యరాజ్యసమితికి ఇచ్చుట గమనార్హం. ఈ విధంగా అంతర్జాతీయ స్థాయిలో మన ఆర్థిక సహకారం తక్కువగా ఉండుట ఒక కారణంగా చూపెడుతూ, శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నారు. మనదేశంలో తలసరి ఆదాయం తక్కువగా ఉంటుంది. ఇక మరో కారణం. కాశ్మీర్ వ్యవహారం. తగినపద్ధతులు పబ్లిసైట్ ( ప్రజాభిప్రాయ సేకరణ) చేయకుండా కాశ్మీర్‌ను అంతర్భాగంగా చేర్చుకున్నారు అనే సాకుతో శాశ్వత సభ్యత్వం దూరం పెడుతున్నట్లు భోగట్టా. అందుచేతనే నేటికీ కాశ్మీర్ వ్యవహారాలపై ప్రత్యేకదృష్టి పెట్టడానికి యునైటెడ్ నేషన్స్ మిలటరీ అడ్వయిజరీ గ్రూప్ నేటికీ మనదేశ రాజధానిలో ఉండుట గమనార్హం. ఇక అనేకదేశాలు కూడా శాశ్వత సభ్యత్వం కోరుతున్నాయి. శాశ్వత సభ్యత్వం బ్రెజిల్ కోరుతుండగా అర్జెంటీనా అడ్డుతగలడం, జర్మనీకి శాశ్వత సభ్యత్వం ఇవ్వవద్దని ఇటలీ, స్పెయిన్, జపాన్‌కు ఇవ్వవద్దని ఆస్ట్రేలియా, మరీ ముఖ్యంగా చైనా, అమెరికా కూడా భారత్‌కు, జపాన్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి సముఖంగా లేవు. కొన్ని దేశాలు పైకి ఒకరమైన వైఖరి, అంతర్గతంగా వేరే వైఖరి ప్రదర్శిస్తూముఖ్యంగా భారతదేశానికి భద్రతాసమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి సుముఖంగా లేవు. మరో కోణంలో పరిశీలన చేస్తే ఏదో ఒక రకమైన వివక్షతలు కొనసాగుతున్నాయి. తాజాగా బ్రిటన్ ప్రధాని ఎన్నికల సందర్భంగా జాతి వివక్షత కనపడింది అని కొందరు భావన. అదే సందర్భంలో మనదేశంలో కూడా మత విద్వేషాలు, రెచ్చగొట్టే చేష్టలు కూడా మనకు అంతర్జాతీయస్థాయిలో మచ్చలు తెచ్చిపెడుతున్నాయి. ఇకనైనా మనదేశంలో ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య భావనలతో రాజ్యాంగస్ఫూర్తితో పారదర్శకంగా పాలన అందించాలి. ప్రశ్నిస్తే రాజద్రోహం కేసులు కూడా ఒక ప్రమాద సూచికగా ఉంటున్నది. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రూపాయి విలువ పతనం, బడుగు బలహీనవర్గాలపై, మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, మానవాభివృద్ధి సూచికల్లో వెనుకబడి ఉండుట, అనేక అంతర్జాతీయసూచికల్లో విద్య, వైద్యం, హేపినెస్, ఆకలి, పోషకాహారలోపం వంటి అంశాల్లో వెనుకబడి ఉండుట కూడా అంతర్జాతీయసంస్థల్లో కీలకపదవులు, బాధ్యతలు అందిపుచ్చుకోవడానికి అవకాశం రావడం లేదు అని గ్రహించాలి. ముందుగా మనదేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. దేశంలో అసమానతలు, అంతరాలను తగ్గించే విధంగా ప్రభుత్వాలు చూడాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా ఉన్న భారతదేశానికి భద్రతా సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడం సమంజసమని తద్వారా ప్రపంచదేశాల మధ్యశాంతి, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు మరింత సేవలు అందించుటకు వీలుకలుగుతుంది. ●

# యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలి

అల్లురాజు

డెబ్బైఐదేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకున్న వేళ వెలుగునీడలు సినిమాలో స్వాతంత్ర్యం వచ్చినని సభలే చేసి, సంబరపడగానే సరిపోదోయ్ అని శ్రీశ్రీ గేయం గుర్తుకొచ్చింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వేడుకలు నిరుద్యోగ యువతను అపహాస్యం చేసినట్లయింది. అవమానపర్చినట్లయింది. మనసు గాయపర్చినట్లు చేసింది. ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న యువత ఉపాధి కోసం వెతుకులాడుకోవాల్సిన దుస్థితి రావడం సిగ్గుచేటు. నిరుద్యోగం ప్రబలడానికి కారణమైన పాలకులు మాట్లాడడం మరింత బాధాకరం. నిరుద్యోగం పెరిగి, పెరిగి మోడీ ప్రభుత్వ పాలనలో ఇది మరింత తారాస్థాయికి చేరుకుంది. సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియా ఎకానమి (సిఎంఐఈ) లెక్కల ప్రకారం దేశంలో 2022 జులై 25 నాటికి 6.56శాతం ఉన్న నిరుద్యోగ రేటు ఆగస్టు 10 నాటికి 7.7 శాతానికి పెరిగింది. కేంద్ర సర్కారు కార్పొరేట్ అనుకూల విధానాలు దేశంలోని చిన్న పరిశ్రమలు మూతకుదారి తీశాయి. ఇందులో పనిచేసిన కార్మికులు ఉపాధి కోల్పోయారు. దేశంలోని ఉద్యోగ, ఉపాధి, కార్మికులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను జాతీయ అంతర్జాతీయ నివేదికలు ఇప్పటికే హెచ్చరించాయి. నిరుద్యోగం, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో మోడీ సర్కారు తగిన శ్రద్ధచూపడం లేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తీరుతో దేశంలో లక్షలాదిమంది కార్మికుల పరిస్థితులు అగమ్యగోచరంగా మారాయి. ధనిక, పేదల మధ్య అసమానతలు పెరిగాయి. రోజువారి కూలిపై ఆధారపడి జీవించే కార్మిక కుటుంబాలు దేశంలో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇది ఇండియన్ ఎకానమి నివేదిక ప్రకారం ఇటీవల నెలల్లో నిరుద్యోగ రేటు ఏడు నుండి ఎనిమిది శాతానికి చేరింది. భారతదేశంలో 20 శాతం మాత్రమే సాధారణ వేతనాలతో కూడిన ఉద్యోగాలున్నాయి. దాదాపు 40 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశంలో నిరుద్యోగరేటు పెరిగిందని సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియా ఎకానమి తెలిపింది. దేశంలో 2022 జులై 25 నాటికి 6.56 శాతమున్న నిరుద్యోగ రేటు ఆగస్టు 10 నాటికి 7.7 శాతానికి పెరిగింది. ఇది పట్టణాల్లో జులైనాటికి 8.03 నుంచి ఆగస్టునాటికి 9.4 శాతానికి, గ్రామీణ ప్రాంతంలో 5.9నుండి ఏడు శాతానికి పెరిగింది. హర్యానాలో అత్యధికంగా నిరుద్యోగ రేటు 26.9 శాతం నమోదైంది. 2016 నుండి నేటివరకు వివిధ రాష్ట్రాల్లోని సిఎంఐఈ లెక్కలను పరిశీలిస్తే హర్యానాలో నిరుద్యోగ రేటు 2016 జనవరిలో 14.8



శాతం వుంటే 2022 జులై నాటికి 26.9 శాతానికి పెరిగింది. బీహార్‌లో 4.4 శాతం నుండి 18.8 శాతానికి, జమ్ముకాశ్మీర్‌లో 12.3శాతం నుండి 20.2 శాతానికి, త్రిపురలో 8.5శాతం నుండి 13 శాతానికి పెరిగింది. ఈ నిరుద్యోగం బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అత్యధికం ఉంది. ఈ ఏడాది జులై, ఆగస్టు మధ్య నిరుద్యోగ శాతం ఆందోళనకరంగా పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. పట్టణాలు, నగరాల్లో నిరుద్యోగ శాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు తెలియచేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ శాతాన్నితగ్గించే ప్రయత్నం చేయడం లేదు. ధరల పెరుగుదల కూడా నిరుద్యోగం పెరగడానికి కారణమని నివేదికల్లో హెచ్చరిస్తున్నారు. ధరల పెరుగుదల నేపథ్యంలో మార్కెట్‌లో రొటేషన్‌పద్ధతి, కొనుగోళ్లు భారీగా తగ్గుతున్నాయి. నిరుద్యోగులకు కొత్తగా ఉద్యోగాలను సృష్టించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఉపాధి అవకాశాలు దిగజారడానికి కేంద్రం అనుసరిస్తున్న ఉపాధిరహిత అభివృద్ధి. రాష్ట్రంలో నిరుద్యోగ తీవ్ర తక్కువేమీ లేదు. ప్రతియేటా మొదటినెల జనవరిలో ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన మాట నిలబెట్టుకోలేదు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వశాఖల్లోని దాదాపు 2.34 లక్షల ఖాళీలు భర్తీ చేయడం లేదు. నిరుద్యోగుల ఆందోళనతో లక్ష80వేల పోస్టులకు నోటిఫికేషను జారీ చేస్తామన్నారు. కొద్ది రోజులకు 65వేల ...ర్తీ చేయగలమన్నారు. వాటి భర్తీకి నోటిఫి...ండా యువతను మోసగిస్తున్నారు. స్థానిక ...లకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలని జిఓ ...ఈజిఓ ఏ పరిశ్రమలో అమలు కావడం లేదు. ...గాలు ఇవ్వడంలేదు. యేటా ఉపాధ్యాయ పోస్టులు ...మీ ఇచ్చి, నూతన విద్యావిధానం అమలు చేసి ...తో మిగులు ఉపాధ్యాయులను తేల్చుతుంది. భవిష్యతులో ఉపాధ్యాయ నియామకాలుండవని ప్రభుత్వ చర్యలు కనబడుతున్నాయి. మెగా డిఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఊరిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం 'పండగకి కొత్త అల్లుడు' అన్న చందంగా సచివాలయాల ఉద్యోగాలు తీసి మిగిలిన ప్రభుత్వ శాఖలు, ఉపాధ్యాయ, అధ్యాపక ఖాళీల భర్తీపై మౌనందాల్చుతున్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ మాట్లాడడం లేదు. యువత అసంతృప్తులను అర్థం చేసుకొని ప్రభుత్వశాఖల్లోని ఖాళీ లను భర్తీ చేయాలి. యువత అసంతృప్తి రాజకీయ పీఠాలు కూల్చేస్థాయికి చేరకముందే మేలుకొని ఖాళీ పోస్టుల భర్తీపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. లేదంటే నిరుద్యోగ ఉసురు తగిలి రాజకీయాధికారం కోల్పోయి ఉసూరుమనే రోజులు రాకమానవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించి వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా అడుగులు వేయాలి. ●

# చెన్నైలో సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్ నెలకొల్పాలి

### రాష్ట్ర ప్రభుత్వ వినతిని పునరుద్ఘాటించిన సిఎం ఎంకె స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 4:** సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌ను చెన్నైలో ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞాపనను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆదివారం మళ్లీ పునరుద్ఘాటించారు. అలాగే మద్రాస్ హైకోర్టులో అధికార భాషగా తమిళభాషను అనుమతించాలన్నారు. న్యాయమూర్తుల నియామకంలో అన్నివర్గాల వారికి ప్రాతినిథ్యం కల్పించాలని ఆయన పట్టుబట్టారు. చెన్నైలో సబార్డినేట్ కోర్టుల కోసం నిర్మించనున్న బహుళ అంతస్తుల భవన సముదాయ శిలాఫలకాన్ని మద్రాసు హైకోర్టు ఆవరణలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవిష్కరించిన తర్వాత ప్రసంగించారు. తన ప్రసంగంలో రాష్ట్రప్రభుత్వం మూడు వినతులను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు జడ్జిలు సంజయ్ కిషన్‌కౌల్, ఇందిరా బెనర్జీ, వి.రామసుబ్ర మణి యన్, ఎంఎంఎ సుందరేశ్, మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ మునీశ్వర్‌నాథ్ భండారి పాల్గొన్నారు. వీరితోపాటుగా మద్రాస్ హైకోర్టు జడ్జి టి.రాజా, మంత్రులు ఇవి వేలు, ఎస్.రఘుపతి, చీఫ్ సెక్రటరీ వి.ఇరాయ్ అంబు, అడ్వొకేట్ జనరల్ ఆర్.షణ్ముగసుం దరం కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు కోసం పునర్‌నిర్మించిన పురాతన లా కాలేజీ వారసత్వ భవనాన్ని జస్టిస్ కౌల్ ప్రారంభించారు. ఇదిలా ఉండగా నిర్మాణం చేపట్టనున్న బహుళ అంతస్థుల కోర్టు సముదాయం అందు బాటులోకి వచ్చాక ఇటు అడ్వొకేట్లతోపాటు ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ముఖ్య మంత్రి ఎంకె స్టాలిన్ అన్నారు. ఇదిలా ఉండగా జస్టిస్ కౌల్ ప్రసంగిస్తూ తాను మద్రాస్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించిన కాలాన్ని గుర్తు చేసుకున్నారు. న్యాయవ్యవస్థలో న్యాయమూర్తులు, అడ్వొకేట్లు సాఫ్ట్‌వేర్ వంటి వారైతే కోర్టుల్లోని మౌలిక సదుపాయాలు హార్డ్‌వేర్ వంటివని ఆయన అన్నారు. కానీ, కోర్టుల్లో పోగుపడిన కేసులను తగ్గించడానికి నామమాత్రంగా ఉన్న జడ్జిల వల్ల పెద్దగా ఉపయోగం ఉండదని, అయితే కేసుల పరిష్కారంలో నాణ్యమైన తీర్పులు రావాల్సిన అవసరం ఉందని జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ బెనర్జీ, జస్టిస్ రామసుబ్రమణియన్ మాట్లాడుతూ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మరో న్యాయమూర్తి మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో వేగంపెంచాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రప్రభుత్వ సహకారానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ భండారీ ధన్యవాదాలు తెలిపారు. చెన్నైలో సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌ను నెలకొల్పినట్టయితే పునర్‌నిర్మితమైన మద్రాస్ లా కాలేజీ పురాతన భవన సముదాయం మరింతగా ఉపయోగపడుతుందన్నారు.

# పారిశ్రామిక ప్రపంచానికి తీరనిలోటు

### మిస్త్రీ అకాలమృతిపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** టాటాసన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ అకాలమరణంపై పలువురు రాజకీయ, పారిశ్రామికరంగాల ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. రోడ్డుప్రమాదంలో ఆయన మృతిచెందడంపట్ల తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ మిస్త్రీ కుటుం బసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసారు. మిస్త్రీమరణంపట్ల టాటాసన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. పిన్నవయసులోనే ఆయన దుర్మరణం అత్యంత విషాదకరమన్నారు. ప్రధానిమోడీ తన సంతాప సందేశంలో సైరస్ మిస్త్రీ అకాలమరణం షాక్‌కి గురిచేసిందని, భారతదేశ ఆర్థిక పరాక్రమాన్ని విశ్వసించే మంచి బిజినెస్ లీడర్‌అని ఆయన మరణం వాణిజ్య,పారిశ్రామిక ప్రపంచానికి తీరనిలోటు అన్నారు. మిస్త్రీ కుటుంబం స్నేహితులకు ప్రగాఢ సానుభూతి అని ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తన సందేశంలో వెల్లడించారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన సంతాపసందేశంలో దేశ అభివృద్ధికి గణనీయమైన సహకారం అందించిన వ్యాపారవేత్తల్లో సైరస్‌మిస్త్రీ ఒకరని ఆయన కుటుంబసభ్యులు స్నేహితులు అభిమానులకు హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. మిస్త్రీ రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందారన్న వార్త తెలుసి ఎంతో బాధపడ్డానని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ తన ప్రగాఢ సంతాపంసానుభూతిని తెలిపారు. ఆర్పీజి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ హర్ష్ గోయంకామాట్లాడుతూ మంచిమిత్రుడిని కోల్పోయామని పేర్కొన్నారు మిస్త్రీ దుర్మ రణం పాలవడంఎంతో బాధాకరమని కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## ఇద్దరు మహిళల ప్రకృతి విరుద్ధమైన వివాహం

### బంగ్లా, చెన్నై యువతులకు పెద్దల సమక్షంలో పెళ్లి



**చెన్నై, సెప్టెంబరు 4:** ప్రకృతి విరుద్ధంగా లింగప్రమేయం లేకుండా జరిగే లెస్బి యన్‌ల వివాహాల జోరు ఇటీవలి కాలంలో ఎక్కువయింది. ప్రేమించిన వారిని పెళ్లాడేందుకు తల్లితండ్రులతో పోరాడి వారిని ఒప్పించి ఒక్కటైన ఇలాంటి స్త్రీపురుష జంటలు చాలానే ఉన్నాయి. తాజాగా తమిళనాడుకు చెందిన ఓ యువతి బంగ్లాదేశ్‌లోని హిందూ కుటుంబానికి చెందిన యువతిని వివాహమాడింది. తమిళనాడు సాంప్రదాయ బ్రాహ్మణ వివాహపద్ధతిలో గతనెల 31న జరిగిన ఈ పెళ్లి విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. తమిళనాడులోని మధురైకి చెందిన సుబ్రమణి కుటుంబం కెనడాలోని కల్గరీలో స్థిరపడింది. ఆయన కుమార్తె సుభిక్ష సుబ్రహానికి బంగ్లాదేశ్ హిందూ కుటుంబానికి చెందిన టీనాడదాస్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. టీనా కుటుంబంకూడా కల్గరీలోనే ఉంటున్నది. 19 యేళ్లవయసు నుంచే సుభిక్ష ఈ విషయం తల్లితండ్రులకు చెప్పింది. టీనాను పెళ్లాడతానని స్పష్టం చేసినా వారు అంగీకరించలేదు. చివరకు ఆరేళ్ల పోరాటం తర్వాత ఇరు కుటుంబాల అంగీకారంతో చెన్నైలో గతనెల 31న వీరి వివాహంజరిగింది. తమిళ బ్రాహ్మణ పద్ధతిలో సుభిక్ష, టీనా దాస్ ఇద్దరు తమ తండ్రుల ఒడిలో కూర్చున్నారు. తర్వాత దండలు మార్చుకున్నారు. పెళ్లిచేసుకోవాలన్నది తమ కల అని నెరవేరుతున్నదని తాము అనుకోలేదని సుభిక్ష టీనాలు చెప్పుకొచ్చారు. 29ఏళ్ల సుభిక్ష డెలాయిట్‌లో చార్టర్డ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. సుభిక్ష తల్లి పూర్ణ పుష్పకళ కల్గరీలో ప్లేస్కూలు నిర్వహిస్తున్నారు. 35 యేళ్ల టీనా లెస్బియన్. ఓ వ్యక్తిని పెళ్లిచేసుకున్న నాలుగేళ్ల తర్వాత ఆ బంధంనుంచి బయటకు వచ్చేసింది. టీనా కల్గరీలోని ఫుట్‌హిల్స్ మెడికల్ సెంటర్ పేషేంట్ కేర్ విభాగంలో పనిచేస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6,804, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు4,44,53,957

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6804 కేసులు నమోదయ్యాయి.25 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,53,957కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,73,430మంది కోలుకోగా52,536మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,991కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.69 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,03,649కి చేరగా,79,46,694మందివరకు కోలుకున్నారు. 1,48,261 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,60,118కి చేరింది.అందులో 66,79,373మంది కోలుకున్నారు. 70,850 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,54,146కి చేరింది.అందులో 40,08,698మంది కోలుకున్నారు.40,245మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,70,097కి చేరింది.అందులో 35,27,027మంది కోలుకున్నారు.38,036మంది మరణించారు.

# జమ్ముకాశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్రహోదా ఇవ్వండి



### లెఫ్టినెంట్ గవర్నర్‌కాదు గవర్నర్ చాలు

### పార్టీ పేరును ప్రజలే నిర్ణయిస్తారు

### జమ్ములో మొట్టమొదటి ర్యాలీలో గులాంనబీ ఆజాద్

**జమ్ము, సెప్టెంబరు 4:** కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసిన అసమ్మతిగ్రూప్‌నాయకుడు గులాంనబీ ఆజాద్ జమ్ములో భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీతో కొత్తపార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించారు. తన పార్టీపేరును జమ్ముకాశ్మీర్ రాష్ట్రప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్రహోదాతోపాటు భూమి,ఉపాధి జమ్ముకాశ్మీరీలకు మాత్రమే కేటాయించేందుకు పోరాటం జరుపుతామని ఆయన చెపుతున్నారు. ఇక్కడ జన్మించిన వారికే భూమి, ఉపాధి ఉండాలని ఆయన చెప్పారు. 2019 ఆగస్టు ఐదోతేదీనాటికి ముందున్న స్థాయికి తీసుకువచ్చేంతవరకూ పోరాటం చేస్తామని పాత జమ్ముకాశ్మీర్‌ను పునరుద్ధరిస్తామని చెపుతున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్‌తో కూడిన అసెంబ్లీ మాకు అవసరం లేదని, కేవలం గవర్నర్ మాత్రమే ఉండాలన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లో ఉపాధి కొలువులకు బయటి వ్యక్తులను తాము కోరుకోవడంలేదని, బయటి వ్యక్తులు దరఖాస్తు చేస్తే స్థానికులకు ఉద్యోగాలు కొరవడతాయని ఆజాద్ జమ్ములో ప్రకటించారు. తన మొట్టమొదటి రాజకీయ ర్యాలీని జమ్ములో నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీలోని అన్ని పదవులు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసిన అనంతరం ఆజాద్ ప్రాంతీయ పార్టీ స్థాపనకోసం జమ్ములో ప్రణాళికలు సిద్ధంచేసారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాపై ఆజాద్ మాట్లాడుతూ డోగ్రారాజు మహారాజ హరిసింగ్ జమ్ముకాశ్మీర్ రాజ్యాంగాన్ని 1947లో రూపొందించిన భారత రాజ్యాంగం పరిధిలోనే రచించేందుకు తోడ్పాటు నిచ్చారన్నారు. అందరు భారత ప్రధానమంత్రులు కాంగ్రెస్సేతర ప్రధానులు జమ్ముకాశ్మీర్ రాజ్యాంగాన్ని ఆమోదించారని పార్లమెంటు ఉభయసభల ఆమోదం పొందిన తర్వాతనే అమలుకు వచ్చిందని, ఇపుడు ఆ రాజ్యాంగాన్ని విమర్శించేందుకు తానెవరినని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రజల గౌరవం, హోదా, సమైక్యతకోసమే పోరాటంచేస్తానని ఆయన అన్నారు. ఇందుకోసం ప్రజల్లో ముందు విశ్వాసం పెంపొందింపచేయాలని, అంతేకాకుండా హిందూ ముస్లిం, క్రిస్టియన్‌లమధ్య పెచ్చుమీరిన విద్వేషాలను రూపుమాపి సోదరసమానత్వం నెలకొల్పేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తాన్నారు. అన్ని మతాలకు చెందినప్రజలే తన గుండె చప్పుళ్లు అని అన్నారు. గంగాజముని సంస్కృతిని ప్రతిబింబించేవిధంగా తన పార్టీ పేరును ప్రజలే నిర్ణయిస్తారని, మౌల్వి ఉర్దు లేదా పండిట్ల సంస్కృతి లేదా హిందూస్థానీ భాషలన్నింటితోనూ సర్వమత సమానత్వాన్ని ప్రతిబింబించేదిగా ఉంటుందన్నారు. ముందు చదువరులైన నిరుద్యోగులు, తక్కువ చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధికోసం కృషిచేస్తామని చెప్పారు. జమ్ముకాశ్మీర్ పర్వతశ్రేణులను అత్యంత దగ్గరగా చూసిన నాయకుడిని అని బంగాస్, తోసైమాదన్ ప్రాంతాల్లో కనీసం ఒక కోటి మంది పర్యాటకుల రాకపోకలకు వీలుకల్పిస్తుందని, అయితే ముందుచూపుతో పర్యాటక రంగాన్ని వృద్ధిచేస్తే ఉపాదిపెరుగుతుందన్నారు. దశాబ్దాల తరబడి ఇక్కడి స్థానికులు కాంట్రాక్టు వేతనాలు అంటే నెలకు మూడువేల రూపాయలతోపనులుచేస్తున్నారని, ఈ వేతనంతో వారేమి తింటారు ఏం కట్టుకుంటారని ఆయన విస్తుపోయారు. ఇసుక తవ్వకాలు, మద్యంషాపుల లైసెన్సులు కూడా బయటి వ్యక్తులకే వెళ్లాయని, దీనివల్ల స్థానికుల కుటుంబాలు దెబ్బతిన్నాయన్నారు. 250 వైన్‌షాపులు జమ్ములో ఉంటే అవన్నీ కూడా బయటివ్యక్తులే నిర్వహిస్తున్నారన్నారు. గ్రామీణప్రాంతాల్లో ఆసుపత్రుల నిర్మాణం జరగాలని, పట్టణప్రాంతాల్లో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులుండాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమాన ప్రాతిపదికన వైద్యఆరోగ్య వసతులు మెరుగుపడాలన్నారు. మానవహక్కుల అణిచివేతపరంగా అటు హిందువులు ఇటు ముస్లింలు రెండువర్గాలు ఎంతో సతమతం అయ్యాయని ఎవరైతే తిరిగి రావాలని భావిస్తున్నారో ఆ కాశ్మీరీ పండిట్లు మొత్తం రావచ్చని ఆయన అన్నారు. ఇటీవలి కాలంలో వారిపై జరుగుతున్న దాడులు హత్యలే వారిని భయాలకు గురిచేసాయన్నారు. తాను సిఎంగా ఉన్న కాలంలో పండిట్ల కోసం అనేక జిల్లాల్లో వసతులు కూడా ఏర్పాటుచేసామని, కాశ్మీరీ పండిట్లు పునరాగమనం కావాలని వారికి పూర్తి పునరావాసం కల్పించాలనే తాను కోరుతున్నట్లు తెలిపారు. 2019లో ప్రతిపక్ష నేతగాతాను లేకపోయి ఉంటే తనను కూడా అందరిలాగే అరెస్టుచేసి ఉండేవారన్నారు. అధికరణం రద్దు తర్వాత ప్రత్యేకహోదాకోసం అవిరళ కృషిచేసానని, తనను జమ్ము,శ్రీనగర్ ఎయిర్‌పోర్టుల్లోనే అడ్డుకుని రాష్ట్రానికి రానీయకుండా చేసారన్నారు. చివరకు తాను సుప్రీంకోర్టును ఆశ్రయించానని, అప్పుడే అనుమతి లభించిందన్నారు. ఎలాంటి రాజకీయాలుచేయవద్దని షరతులు విదించారన్నారు. తాను రాష్ట్రంలో పర్యటించి తన నివేదికను సుప్రీంకోర్టుకు అందచేసానన్నారు. తన సిద్ధాంతాలతో ఎప్పుడూ రాజీపడలేదని, ఇంది రాగాంధీతో కలిసి గతంలో జైలుకుకూడా వెళ్లినవాడినని ఆజాద్ చెప్పారు. ఈరోజుల్లో అరెస్టయిన కాంగ్రెస్‌నాయకులు గంటల్లోనే విడుదల యిపోతున్నారన్నారు. పార్టీకోసం గ్రామీణ భారత్‌లో ఎన్నో రాత్రిళ్లు గడిపానన్నారు. రాహుల్ గాంధీగురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కంప్యూటర్లు, ట్వీట్లు, ఎస్సెమ్మెస్‌లతో పుట్టింది కాదని, వాట్సాప్‌పై తన పట్ల చెడుసమాచారం వ్యాప్తిలోకి వచ్చిందని, కాంగ్రెస్‌పార్టీని ట్వీట్లతోనే జీవించమనండి, నేను మాత్రం సామాన్య నిరుపేద ప్రజలమధ్య క్షేత్ర స్థాయిలో ఉంటానని ఆజాద్ చలోక్తులు విసిరారు. రెండున్నరేళ్లపాటు జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన తాను అభివృద్ధిని వేగవంతంచేసానన్నారు. బ్రిటన్‌లో కూడా జరగని విధంగా ప్రాజెక్టులు పూర్తిచేసానన్నారు. తన ముఖ్యమంత్రికాలం కేవలం గెస్ట్ అపియరెన్స్‌గా ఉందని అయినా కూడా తాను అభివృద్ధిని వేగవంతంచేసానన్నారు. అతిపెద్ద తులిప్ గార్డెన్ నిర్మాణం, ఎనిమిదినెలల్లోనే హాజ్ హౌస్, యాత్రినివాస్ మూడునెలలు, జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ కాంప్లెక్స్‌ను 11నెలల్లోనే పూర్తిచేసానన్నారు. జమ్ములో మొట్టమొదటి గోల్ఫ్ కోర్సును ఏర్పాటు చేసానని, జమ్ములో ఒక సరస్సును నిర్మించాలనుకున్నానని, అది ఒక్కటే సాధ్యం కాలేదన్నారు. గడచిన రెండువారాలుగా తన వెంట నడిచిన స్థానిక నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెనువెంటనే రాజీనామాలు చేసి నావెంట వస్తున్నట్లు చెప్పారని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని ఆజాద్ చెప్పారు. జమ్ములో నాలుగురోజుల పర్యటనలో ఆజాద్ చెనాబ్ లోయ, కాశ్మీర్‌లోయల్లో కూడా పర్యటించనున్నట్లు ప్రకటించారు.

# ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతిసుస్థిరత భారత్ లక్ష్యం

### మంగోలియా, జపాన్‌లో ఐదురోజుల రక్షణమంత్రి పర్యటన



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4:** రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఐదురోజులపర్యటనకుగాను మంగోలియా, జపాన్ దేశాల్లోపర్యటించనున్నారు. సోమవారంనుంచి ఆయన ఈ రెండుదేశాల్లో వ్యూహాత్మక రక్షణ సంబంధాల బలోపేతం అంశాలకు సంబంధించి ఇరుదేశాల అధినేతలతో చర్చోలుజరుపుతారు. ప్రాంతీయ రక్షణ వలయాన్ని మరింత కట్టుదిట్టంచేసుకునేందుకువీలుగా ఇటీవలికాలంలో ఎదురయిన భౌగోళిక ఉద్రిక్తతలను శక్తివంతంగా కట్టడిచేసుకునేందుకు ఈదేశాలతో రక్షణరంగ భాగస్వామ్యం కూడా పెంపొందిం చేందుకు ఈ పర్యటన దోహదంచేస్తుంతా. ఐదునుంచి ఏడోతేదీవరకూ మంగోలియాలో పర్యటిస్తారు. తూర్పు ఆసియా దేశంలో మొట్టమొదటిసారి భారత రక్షణమంత్రి పర్యటన జరుపుతున్నారు. జపాన్‌లో అయితే రాజ్‌నాథ్‌తోపాటు విదేశాంగమంత్రి జైశంకర్ కూడా పాల్గొంటారు. వారి జపాన్ రక్షణ, విదేశాంగ మంత్రులతో భేటీ అవుతారు. ఉభయులమధ్య విదేశీ, రక్షణ మంత్రిత్వశాఖలపరంగా చర్చలుంటాయని ఆదివారం సంబంధిత శాఖల ప్రతినిధులు వెల్లడించారు. మంగోలియా నుంచి జపాన్‌కు రెండు రోజులపర్యటననిమిత్తం ఈనెల8, తొమ్మిది తేదీల్లో అక్కడకు వెళతారు. జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా భారత్ పర్యటించిన ఐదునెలల తర్వాత ఈ చర్చలు జరుగుతున్నాయి. న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో కిషిడా 3.20 లక్షలకోట్ల పెట్టుబడులను భారత్‌లో వచ్చే ఐదేళ్లలో వృద్ధిచేస్తామని ప్రకటించారు. రక్షణ,భద్రతపరంగారెండువైపులా పరస్పర సహకారం అందించుకోవడం, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లోనే ఈ రెండు అంశాలపై కీలక చర్చలుంటాయి. జపాన్ ప్రతినిధిబృందానికి యోషిమాసా హాయాషి, రక్షణమంత్రి యాసుకాజు హామాడాలు నేతృత్వం వహిస్తారు. టుప్లస్‌టు చర్చలు జపాన్‌తో 2019లోనే ప్రారంభించారు. వాస్తవానికి ఈ టుప్లస్‌టు చర్చల విధానం కొన్ని ఎంపికచేసిన దేశాలతో భారత్ నిర్వహిస్తోంది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, రష్యాలతో ఇప్పటికే నిర్వహించింది. మంగోలియాతో భారత్ రక్షణరంగ భద్రత సంబంధాలు మరింతగా మెరుగుపడుతున్నాయి. ఇండోపసిఫిక్‌ప్రాంతంలో చైనా దూకుడును కట్టడిచేసేందుకు ఈ తూర్పు ఆసియా దేశాలతో భారత్ సంప్రదింపులను వేగవంతంచేసింది. ఇండో పసిఫిక్‌ప్రాంతంలో ఈరెండు దేశాలు శాంతి సామరస్య వాతావరణం కోరుకుంటున్నాయని రక్షణశాఖ వెల్లడించింది. 2015 మేనెలలోనే ప్రధాన మోడీ మంగోలియాలో పర్యటించారు. రెండుదేశాల మధ్య సంబంధాలు మరింతబలపడేందుకు ఈపర్యటన దోహదంచేసింది. మౌలికవనరుల వృద్ధికి మంగోలియాకు వందకోట్ల డాలర్ల ఎల్ఓసిని మంజూరు చేసారు. మంగోలియాభారత్ సంయుక్త మిలిటరీ కవాతులు కూడా జరిగాయి. నొమడిక్ ఎలిఫెంట్ పేరిట సాలీనా నిర్వహించేందుకు నిర్ణయించారు. రెండు పర్యాయాలు ఈ కవాతులు ఉలాన్‌బాటర్‌లోను, 2019 అక్టోబరులో హిమాచల్‌ప్రదేశ్‌లోను జరిగాయి.

# మేఘాలయ ఎండిఎ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహారిస్తాం

### కోన్రాడ్ సంగ్మా సర్కారుకు బిజెపి హెచ్చరిక

**షిల్లాంగ్, సెప్టెంబరు 4:** మేఘాలయలో ప్రస్తుతం అధికారంలో ఉన్న మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్‌నుంచి బైటకు వచ్చేస్తామని బిజెపి హెచ్చరించింది. రాష్ట్రంలో అవినీతిపెచ్చుమీరిందని, అక్రమ కార్యకలాపాలు మరింతగాపెరిగాయని కోన్రాడ్‌సంగ్మా ఆధ్వర్యంలోని ఎండిఎ నుంచి వైదొలగక తప్పదని బిజెపినేతలు ప్రకటించారు. బిజెపిలో ఉన్న ఇద్దరితో ఎండిఎకు ప్రస్తుతం 46 మంది ఎమ్మెల్యేలున్నారు. 60 మంది ఎమ్మెల్యేలున్న మేఘాలయ అసెంబ్లీలో సగానికిపైగా ఎమ్మెల్యేలు సంగ్మాకు చెందిన ఎన్‌పిపికి చెందినవారే ఉన్నారు. ఒకనెలరోజుల్లోపే మేం మద్దతును ఉపసంహారించుకుంటామని, మా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాతో ఇప్పటికే చర్చలుజరిపామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు, మేఘాలయ ఇన్‌ఛార్జి ఎం చూబా ఆవ్ వెల్లడించారు. ఇప్పటికే ఎండిఎ ప్రభుత్వం అవినీతి, అక్రమ కార్యకలాపాలవివరాలను సేకరించామని, ఎన్నో ఫిర్యాదులు అందాయని, అయితే ఆధారాలు సాక్ష్యం అవసరమని ఉపేక్షించినట్లు తెలిపారు. పత్రసహిత ఆధారాలు రాగానే ఇడి, సిబిఐలకు అప్పగిస్తామని చెప్పారు. ఎన్‌పిపి ప్రభుత్వం బిజెపి దయతోనే ప్రభుత్వాన్ని కొనసాగిస్తోందన్నారు. మేఘాలయలో ఎండిఎ ప్రభుత్వానికి బిజెపి హెచ్చరికలు కొత్తేమీకాదు. 2020 సెప్టెంబరులో కూడా రాష్ట్రపార్టీ అధ్యక్షుడు ఎర్నెస్ట్ మావ్రీ ఇదేవిధంగా హెచ్చరించారు. ఎన్‌పిపి భారీ ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని, బొగ్గుగనుల పరంగా అవినీతిపెరిగిందన్నారు.అయితే బిజెపిపార్టీనాయకుల్లోనే కొందరు ఈసారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, ఆరునెలలోపే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు బెర్నార్డ్ ఎన్ మారక్ ఒకవ్యభిచార గృహం నడుపుతున్నారన్న ఆరోపణలపై తురా పట్టణంలోని ఫామ్ హౌస్‌లో అరెస్టుచేసారు. గారో హిల్స్‌కు కీలక కేంద్రం అయిన తురా ప్రాంతం సంగ్మాకు అత్యంత ప్రాధాన్యతకలిగింది. ఈప్రాంతంపై మారక్ కన్నేయడంతో ఆయనపై దాడులుజరిగినట్లు చెపుతారు. కోర్టు తీర్పురాగానే మారక్‌పై నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సీనియర్‌ఎన్‌పిపి నాయకుడు మేఘాలయ డిప్యూటిసిఎం ప్రస్టోన్ టిన్సాంగ్ బిజెపి హెచ్చరికలను కొట్టివేసారు. ఏంజరుగుతుందో మేమూ చూస్తాం అని అన్నారు. ఎలాంటి ఎన్నికల ముందస్తు పొత్తులకు వెళ్లకూడదన్న పార్టీ సాంప్రదాయాన్నే కొనసాగించనున్నట్లు డిప్యూటిసిఎం ప్రకటించారు.





### చేపలవ్యాపారి ఇంట్లో 1.40 కోట్లనగదు: స్వాధీనంచేసుకున్న సిఐడి అధికారులు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 4:** దేశవ్యాప్తంగా కేంద్ర దర్యాప్తుసంస్థలు ఓవైపు, రాష్ట్రాల్లోని అవినీతినిరోధక శాఖల దాడులు ముమ్మరం అయ్యాయి. ఆదివారం పశ్చిమబెంగాల్‌లోని మాల్డాజిల్లాలోని ఒక చేపల వ్యాపారి నివాసంలో సోదాలు నిర్వహిస్తే సుమారు 1.40కోట్ల నగదు గుర్తించి మొత్తం స్వాధీనంచేసుకున్నారు. మాల్డా జిల్లా గజోల్‌లోని ఫుక్సోల్‌లోని జైప్రకాష్ ఇంట్లో రహస్యంగా భారీ మొత్తంలో అక్రమ నగదు దాచినట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో ఒక కోటి 39 లక్షల మూడువేల నగదు బయట పడింది. మొత్తం సొమ్ము, నిందితుడిని విచారణకోసం గజోల్‌పోలీస్‌స్టేషన్‌కు తర లించారు. నిందితులను సోమవారం కోర్టుకు హాజరుపరుస్తామని సిఐడి అధికారులు తెలిపారు.

# ఎనిమిదేళ్లలో ప్రపంచంలోనే మూడో ఆర్థికవ్యవస్థగా భారత్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఆర్థికవృద్ధిపరంగా భారత్ బ్రిటన్‌ను వెనక్కినెట్టి ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా ఎదిగింది. ఈక్రమంలోనే భారత్ 2030 నాటికి ప్రపంచంలోమూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించడం ఖాయమని నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ ఆర్థికశక్తుల సూచీలో భారత్ వేగంగా కదులుతోందని మాజీ ముఖ్య ఆర్థిక సలహా దారు అరవింద్ విర్మానీ వెల్లడించారు. ప్రస్తుతం నెలకొంటున్న ఒరవడి అత్యంత కీలకమైనదని వివిధరరంగాలను ప్రభా వితంచేస్తుందని, విదేశీ విధానాలు వివిధ దేశాలతో మన దౌత్యవిధానం ప్రభావితంచేస్తుందన్నారు. గడచిన 20నుంచి 30 ఏళ్లగా మనం చైనాకంటే ఎంతో వెనుకబడి ఉన్నామో ప్రజలు గమనించారని, ఇప్పటి వరకూ ఉన్న ఆలోచనా విధానాన్ని ఈ అంవం తప్పకుండా మారు స్తుందని విర్మానీ అన్నారు. అభివృద్ధిచెందుతున్న దేశాల పరిశోధన సమాచారవ్యవస్థ కేంద్రం (ఆర్ఐస్) డైరెక్టర్ సచిన్ చతుర్వేది మాట్లా డుతూ ఆర్థికాభివృద్ధి అంశంలో మనం బ్రిటన్‌ను అధిగమించడం కొత్తేమీ కాదని, 2019లోనే బ్రిటన్‌ను భారత్ వెనక్కి నెట్టిందన్నారు. మనం మూలధన వ్యయంపైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నామని రెవెన్యూ వ్యయాలను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ద్రవ్యోల్బణం అదుపునకు ఆర్‌బిఐ చేపడుతున్న వ్యూహాత్మక విధానాలు ఆర్థిక వ్యవస్థ ఎంతో సమతుల్య వాతావరణంలో కొనసాగేం దుకు దోహదపడుతున్నాయని, అందుకు తగ్గట్లే మెరుగైన ఫలితాలుకూడా వస్తున్నాయని సచిన్ చతుర్వేది వివరించారు. ప్రముఖ ఆర్థికవేత్త చరణ్‌సింగ్ స్పందిస్తూ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధిచెందున్న ఆర్థిక వ్యవ స్థ భారత్ అని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) కూడా ఎప్పటినుంచో చెపుతోందన్నారు. ద్రవ్యోల్బణం దాదాపుగా నియంత్రణలో ఉందని అన్నారు. మిగిలిన ప్రపంచంఆర్థికంగా కుదేలైన పరిస్థితుల్లోనూ భారత్ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని చరణ్‌సింగ్ వివరించారు. దశాబ్దకాలం కిందటప్రపంచం బలమైన ఆర్థిక వ్యవస్థలజాబితాలో భారత్ 11వ స్థానంలో ఉంటే బ్రిటన్ ఐదోస్థానంలో ఉండేదని, వేగంగా వృద్ధిచెందిన భారత్ 854 బిలియన్ డాలర్ల సంపదతో ఇపుడు ఐదోస్థానానికి చేరిందని ఐఎంఎఫ్ వెల్లడించిన కొత్తజాబితాలో అమెరికా, చైనా, జపాన్ జర్మనీ తొలి నాలుగుస్థానాల్లో ఉన్నట్లు తేలిం దన్నారు.

# నేడు అసెంబ్లీలో జార్ఖండ్ సిఎం విశ్వాసపరీక్ష

**రాంచి, సెప్టెంబరు 4:** జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ అసెంబ్లీలో విశ్వాసపరీక్షకు సిద్ధం అవుతున్నారు. ఆదివారం ఇందుకు సంబంధించిన జెఎంఎం శాసనసభా పక్ష సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి మిత్రపక్షాల ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. జార్ఖండ్ సిఎంగా కొనసాగేందుకు అనువుగా ఎమ్మెల్యేగా అనర్హత వేటునుంచి తప్పించుకునేందుకువీలుగా అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించి బలనిరూపణ చేసుకునేందుకు సోరెన్ నిర్ణయించారు. అసెంబ్లీ సచివాలయంనుంచి ఎమ్మెల్యేందరికీ వెళ్లిన లేఖలను పరిగణనలోనికి తీసుకుంటే తన మెజార్టీ నిరూపణ కోసం సోరెన్ బలపరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. విపక్ష బిజెపి కూడా తన శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి తన వ్యూహానికి పదునుపెడుతోంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఆలంగిర్ ఆలమ్ మాట్లాడుతూ జార్ఖండ్‌లో ఒకవిధమైన అనిశ్చితి నెలకొన్నదని, మా ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి మీ కార్యాలయం నుంచే లీకులు వెళుతున్నాయని చెప్పామన్నారు. అంతేకాకుండా ఒకటి రెండురోజుల్లోనే ఈ వ్యవహారంపై స్పష్టత ఇస్తామని చెప్పారు. అయినా ఇప్పటివరకూ ఏమీ వెల్లడి కాలేదన్నారు.

# 61 కోట్లు దాటేసిన ప్రపంచ కరోనా కేసులు

### 65.03 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, సెప్టెంబరు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు నమోదవుతుండటం గమనార్హం. ప్రతి పదిలక్షల జనాభాలో 78,271 మందికి వైరస్‌సోకుతుంటే 834 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 61.01 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.03 లక్షలమంది చనిపోయారు. మరో 42,421 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.66 కోట్లకుపైగా నమోదుకాగా 1.69 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.22 కోట్లమందికి కరోనాసోకి 19.04 లక్షలమంది చనిపోయారు. మరో 9105 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.46 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. మరో 9193 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.22లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.47కోట్లమందికి కరోనాసోకి 14.69 లక్షలమంది చనిపోయారు. మరో 12,457మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 67.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో 6.37 కోట్లమందికి కరోనాసోకి 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,503 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్ తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లమందికి కరోనాసోకి 19,627 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూఉంటే మరో1,94,543మందిఇప్పటికీఐసియుల్లో కొనసాగుతున్నారు.



ఆదివారం ఉదయం సర్వాలంకృతుడై చిన్నశేషవాహనంపై ఊరేగుతున్న విఘ్ననాధుడు

## శేషవాహనంపై శివపుత్రుని చిద్విలాసం

**కాణిపాకం, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉదయం చిన్న శేషవాహనంపై, రాత్రి బంగారు పెద్ద శేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అభయహస్తమిచ్చారు. ఈకార్యమ్రానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, మిట్ట ఇండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు.

ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా ఆలయ ఛైర్మన్ ఎ.మో హన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబుల ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపధీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి శత కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాముల ప్రత్యేకపూజలందుకున్న అనంతరం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు మిరమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలంరించాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యా సాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమా ధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండ పాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

**చిన్నశేషవాహనంపై శివపుత్రుని చిద్విలాసం:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి చిన్నశేషవాహనంపై అధిరోహించి భక్తులను అభయహస్తమిచ్చారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపధీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాల నడుమ గ్రామపురవీ ధుల గుండా ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహ న్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యా సాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమా ధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదం డపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## 8 నుంచి పద్మావతీ అమ్మవారి పవిత్రోత్సవాలు



**తిరుచానూరు,సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయంలో ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరగ నున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా 7వ తేదీ సాయంత్రం విష్వక్సే నారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరగనున్నాయి. ఆలయంలో భక్తుల వల్ల కానీ, సిబ్బంది వల్ల కానీ తెలయక దోషాలు జరిగితే..వాటి వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. 8వ తేదీ పవిత్ర ప్రతిష్ట, 9వ తేదీన పవిత్ర సమర్పణ, 10వ తేదీన పూర్ణాహుతి కార్యక్రమాలు జరగనున్నాయి. ఇందులో పాల్గొనే గృహస్తులు 750 రూ॥లు చెల్లించి మూడు రోజుల పాటు సేవలలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందచేస్తారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకుని 6వ తేదీ మంగళవారం కోయిల్ ఆల్వార్ తిరుమంజనం కారణంగా కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవలను, అలాగే 7వ తేదీ అంకురార్పణ సందర్భంగా అష్టోత్తర శతకళశాభిషేకం, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవలను రద్దు చేశారు. 8వ తేదీ పవిత్రోత్సవాల్లో మొదటి రోజు తిరుప్పావడ, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, 9వ తేదీ అభిషేకానంతర దర్శనం, బ్రేక్ దర్శనం, లక్ష్మీపూజ, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, 10వ తేదీ ఉదయం సామవేద పుష్పాంజలి, బ్రేక్ దర్శనం, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవలను టిటిడి రద్దు చేసింది.



జనవిజ్ఞాన వేదిక ప్లీనంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

## జెవివి నూతన అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కమిటీ ఎన్నిక

**అనంతపురం, సెప్టెంబరు 4 ప్రభాతవార్త బ్యూరో:** స్థానిక రాజేంద్ర నగర్ పాలక ఉన్నత పాఠశాల, అనంతపురంలో జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి అనంతపురం జిల్లా ప్లీనం జరిగింది. ముందుగా జాతీయ జెండా, జనవిజ్ఞాన వేదిక జెండాలను ఆవిష్కరించుకుని, అనంతరం 10:30 గంటలకు ప్లీనం ప్రారంభించారు. ఈ ప్లీనంకు జిల్లా అధ్యక్షులు ఎస్. భాస్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు ప్రొ.ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ అనంతపురం ఉమ్మడి జిల్లా కమిటీ నిర్వహిస్తోన్న ప్లీనం సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సమావేశం సక్రమంగా ముందుకెళ్లాలంటే ప్రజల్లో సైన్స్ భావాలు, శాస్త్రీయ దృక్పథం పట్ల చైతన్య వంతుల్ని చేయాలని, అందుకు రెండు జిల్లా కమిటీలు (నూతనంగా ఎన్నుకోబోయే ) ఎంతో కృషి చేయాలని ప్రతినిధులందరినీ కోరారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా పాల్గొన్న డా.గేయానంద్ (మాజీ ఎమ్మెల్సీ) మాట్లాడుతూ.. జేవివి ఒక సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలను నెమరు వేసుకుని, రాబోయే సంవ్సతరాల కాలమంతా స్తానిక సమస్యల మీద భవిష్యత్‌లో దృష్టి సారించాలని అందుకు తగిన కార్యక్రమాలను రూపొందించుకుని జయప్రదం చేయాలని, ముఖ్యంగా నూతన విద్యావిధానం, జిల్లా అభివృద్ధి, ఆరోగ్య, మూఢన మ్మకాలు, రాజ్యాంగ స్పూర్తిని కాపాడుకునే అంశాల మీద దృష్టి సారించాలని కోరారు. సభలో ఇంకా జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా.రంగన్న, రాష్ట్ర కార్యదర్శి మహేంద్రరెడ్డి, రాష్ట్ర కమిటీ నుంచి సందేశ మిచ్చారు. ఆ తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదికను డా.ఆదిశేషు, ఆర్థిక నివేదిక ఎం.రామిరెడ్డి ప్రవేశ పెట్టిన తర్వాత ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

**నూతన కమిటీలో..** అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్.భాస్కర్, డా.కె.లక్ష్మినారాయణ, కోశాధికారి ఎం.రామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలుగా డా.ఇటి.రామ్మూర్తి, డా.ఆదిశేషు, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డా.పి.ప్రసూన, జెవివి నగర అధ్యక్ష, కార్యదర్శిలు జి.ముత్యాలన్న, గంగనేనాయక్, నాయకులు రామకృష్ణ, డా.భాస్కర్, సమత నాయకులు, లక్ష్మి, శశికళ, రాధ, లలిత కార్యకర్తలు, ఉమ్మడి జిల్లాల నుంచి వంద మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఛానల్స్ వేదికగా వైఎస్సార్సీ దుష్ప్రచారాలు



- చంద్రబాబు, లోకేష్‌లను చూస్తుంటే అధికార పార్టీకి గుండెల్లో రైళ్లు
- ఓటమి భయంతో అసత్య ప్రచారాలు
- చెన్నుపాటి గాంధీపై దాడి అరాచక పాలనకు నిదర్శనం
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** యూట్యూబ్ చానల్స్ వేదికగా ప్రజాచైతన్య ఛానల్ తనపై దుష్ప్రచారం చేయటాన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. వారికి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీచేశారు. ఆదివారం తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నానంటూ వైసిపి సోషల్‌మీడియాను చూసే ఐపాక్‌టీం ద్వారా 100 సోషల్‌మీడియా యూట్యూబ్ ఛానల్స్‌ను కొని డబ్బులిచ్చి ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రెండు రోజుల క్రితం స్థానిక మంత్రి కార్యాలయం ముందు పట్టణంలో కల్లుగీత కార్మికుడు తనకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి పనులు కావటంలేదని ఆత్మ హత్యా ప్రయత్నం చేసుకోవటాన్ని కప్పిపుచ్చుతూ తనపై దుష్ప్రచారానికి తెరతీసి ఆ సంఘటనను ప్రక్కదారి పట్టిస్తున్నారన్నారు. అధికార పార్టీవారికి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లను చూసినా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, వారికి ఓటమి భయం వెంటాడుతున్నదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. యూ ట్యూబ్ ఛానల్స్ ద్వారా తప్పుడు ప్రచారం చేసేవారు దానిమీద ప్రజలు ఇస్తున్న కామెంట్స్‌ను కూడా దమ్ము, ధైర్యం ఉంటే స్వీకరించాలని ఆయన డిమాండ్ చేసారు. కామెంట్స్ చేసేవారిని వారి ఖాతాలను సీజ్‌చేసారని ఈ సందర్భంగా వివరించారు. వెబ్‌ఛానల్స్ చేసే అసత్యప్రచారాలు ప్రజలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని, సంచలనాల కోసం ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేసే వెబ్‌ఛానల్స్‌ను నమ్మవద్దని ప్రజలకు తెలియ చేశారు.

**చిలకలూరిపేట నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగానే పోటీచేస్తా : ప్రత్తిపాటి:** చిలకలూరిపేట నియోజకవర్గం నుండి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాను పోటీచేస్తానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తనపై తప్పుడు ప్రచారాలు ఓటమి భయంతో చేస్తున్నారని ఆయన అన్నారు. యంపిగా వెళతానని అనికూడా అధికారపార్టీ నాయకులు సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయటాన్ని ఆయన ఖండిస్తూ చిలకలూరిపేటనుంచి టిడిపి యంయల్ఏ అభ్యర్ధిగా తాను పోటీచేస్తానని మరోసారి విలేకరుల సమావేశంలో తెలిపారు.

**చెన్నుపాటి గాంధీపై దాడికి ఖండన :** తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు, విజయవాడలో టిడిపి ఏ కార్యక్రమం చేపట్టినా ముందుండే వ్యక్తి, ఎప్పుడూ ప్రజల పక్షాన ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం పరితపించే చెన్నుపాటి గాంధీపై అధికార పార్టీ నాయకులు, వారి గూండాలు దాడిచేసి కన్నుపోయే విధంగా కొట్టారని ఈ సంఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రత్తిపాటి తెలిపారు. ఒంటరిగా పోతున్న గాంధీపై పధకం ప్రకారం దాడిచేసి కన్నుపోగొట్టారని ఆయన అన్నారు. ఈ చర్యలన్నీ వైసిపి దుర్మార్గపు ఆలోచనలకు అద్దం పడుతున్నాయన్నారు. కన్ను పోయేటట్లు దాడిచేసిన సంఘటనపై ముఖ్యమంత్రి ఆలోచించుకోవాలన్నారు. 175 నియోజకవర్గాలలో ఇదేవిధంగా టిడిపి నాయకులను భయభ్రాంతులను చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని విమర్శించారు. వీటికి భయపడే స్థితిలో టిడిపి నాయకులుగానీ, కార్యకర్తలుగానీ లేరని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు. కుప్పం, తెనాలి, విజయవాడ, సత్తెనపల్లి పట్టణాలలో పేద ప్రజలకోసం, పట్టెడన్నం పెట్టడం కోసం టిడిపి వారు అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేస్తే వాటిని పోలీసులు అండదండలతో అధికారపార్టీ ధ్వంసం చేయటాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. కొద్దిరోజుల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి పేద ప్రజలకు పట్టెడన్నం పెడతామని తెలియ చేశారు. తప్పుడు ప్రచారాలు ఇప్పటికైనా అధికార పార్టీ వెబ్‌ఛానల్స్ మానుకోవాలని హితవుపలికారు. ఇప్పటివరకూ తనలో మంచితనాన్ని, ఒక కోణాన్ని మాత్రమే చూశారని గాడి తప్పితే మరో కోణాన్నికూడా చూడవలసివస్తుందని హెచ్చరించారు. నేను కూడా 20 వెబ్‌ఛానల్స్ పెట్టి అధికారపార్టీపై దుష్ప్రచారం చేయడం పెద్ద సమస్య కాదని, అటువంటి పనులు తాము చేయనందునే అధికారపార్టీ వెబ్‌ఛానల్స్ పెచ్చరిల్లిపోతున్నాయని అన్నారు. ఇది ఇలాగే జరిగితే తానుకూడా అదేరకమైన చర్యలకు దిగవలసి వస్తుందని ప్రత్తిపాటి హెచ్చరించారు.

# విముక్తి జాతులకు చేయూత అవశ్యం

### ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరావు



ఆదివారం గుంటూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

**గుంటూరు అర్బన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** సంచార, అర్ధసంచార, విముక్తి జాతులవారు సమాజంలో అణిచివేతకు గురైయ్యారని ఈ క్రమంలో ప్రభుత్వం వారిని అన్నివిధాలుగా ఆదుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఏపి బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చుట్టుగుంటలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరులో సంచార జాతులవారు ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించారన్నారు. వీరిని నాటి బ్రిటిష్ ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి గ్రామాల్లో తిరగనియ్యకుండా చేశారన్నారు. నేటి సమాజంలో అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనయానం సాగిస్తున్న సంచార అర్ధసం చార విముక్తి జాతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సీడ్ పథకాన్ని ప్రవేశపెట్టిడం హర్షించదగిన విషయమన్నారు. అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ 2002 ఫిబ్రవరి 16న సామాజిక న్యాయశాఖ కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు వీరేంద్రకుమార్ చే ప్రకటించిన సీట్ పథకానికి 200కోట్లు కేటాయించారు. దేశ జనాభాలో 15శాతం జనాభా ఉన్నప్పటికీ కేవలం 200కోట్ల కేటాయించినప్పటికీ భవిష్యత్తులో వినియోగాన్ని బట్టి విధులను మరింతగా పెంచి కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జాతులవారికి వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు ఉపాధి కల్పన, ఆరోగ్య బీమా, గృహనిర్మాణానికి ప్రభుత్వాల ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్రయువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు, బిసి గౌరవాధ్యక్షులు కన్న మాస్టారు, బిసి ఉపాధ్యక్షులు మల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, గుంటూరు జిల్లా బిసి నాయకులు ముసలయ్య, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అంగిరేకుల గోపికృష్ణ, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌తో పొత్తు మునుగోడు వరకే

- వ్యక్తిగత కారణాల వల్లే తమ్మినేని కృష్ణయ్య హత్య
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**కూసుమంచి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** టీఆర్ఎస్‌తో పొత్తు మునుగోడు ఉప ఎన్నికల మాత్రమేనని, ప్రజా సమస్యలపై తమ పోరాటాలు నిరంతరం కొనసాగుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తెల్దారుపల్లిలో కృష్ణయ్య హత్య వ్యక్తిగత కారణాల వల్లనే జరిగిందని తెలిపారు. ఆదివారం కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కట్టా పుల్లయ్య సంవత్సరీకం సందర్భంగా గ్రామ కేంద్రంలో కట్టా పుల్లయ్య విగ్రహాన్ని తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. విగ్రహ ప్రాంగణ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన రిబ్బన్‌ను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శిలాఫలకానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌లు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజేపీ పార్టీ బలపడకుండా అధికారంలోకి రాకుండా ఉండటానికి మునుగోడులో బలంగా ఉన్న తెరాస పార్టీతో పొత్తు పెట్టుకున్నామని, మాతో పాటు సిపిఐ పార్టీ కూడా టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిందని అన్నారు. ఈ పొత్తు మునుగోడు ఉప ఎన్నిక వరకు మాత్రమే అన్నారు. తన సోదరుడు తమ్మినేని కృష్ణయ్య హత్య వ్యక్తిగత కారణాల వల్ల జరిగిందని, హత్యా రాజకీయాలకు తమ పార్టీ పూర్తి వ్యతిరేకమని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికకు హత్య కేసు గురించే తెరాసకు మద్ధతు తెలుపుతున్నారన్న విషయం అవాస్తవమని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ కట్టా పుల్లయ్య ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు.



ఎంతో మంది పేద ప్రజలకు సహాయం అందించారని అన్నారు. అనంతరం విఆర్ఏలు తమ సమ్మెకు మద్దతు తెలపాలని వినతిపత్రం అందించారు. కాగా ఆయన మాట్లాడుతూ విఆర్ఏలు పోడు భూములు తదితర అంశాల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించానని, మరో మారు మీ సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని, ఒక వేళ సమస్య పరిష్కారం కాకపోతే మున్ముందు మీరు చేసే ప్రత్యక్ష పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, నాయకులు తోటకూరి రాజు, తాళ్లూరి రవి, శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, మల్లేల హన్మంతరావు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మిస్త్రీ మృతి పట్ల తెలంగాణ మంత్రి కెటిఆర్ దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 4:** టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ మృతి పట్ల రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



'వినయం, హుందాతనం, మానవత్వం కలబోసిన వ్యక్తుల్లో ఆయన ఒకరు, గత ఎనిమిదేండ్లుగా ఒక స్నేహితుడిగా సైరస్ మిస్త్రీని కలుసుకున్నప్పుడు సంతోషంగా ఉండే వాడిని, సైరస్ మిస్త్రీ ఆత్మకు శాంతి కలుగాలని ట్వీట్ చేశారు. సైరస్ మిస్త్రీ ప్రయాణిస్తున్న కారు సూర్య నది బ్రిడ్జి వద్ద అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మిస్త్రీతో పాటు మరొకరు దుర్మరణం పాలవ్వగా మరోఇద్దరికి గాయాలయ్యాయి. మిస్త్రీ మృతి పట్ల రాజకీయ, పారిశ్రామిక ప్రము ఖులు తీవ్ర సంతాపం తెలిపారు.

# దారితప్పుతున్న రవాణా, కొరియర్ కంపెనీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** సరుకు రవాణాలో కీలక భూమిక వహించే ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీల్లో కొన్ని అడ్డదారులు తొక్కుతున్న వైనం దేశ భద్రతకే ప్రమాదం వాటిల్లేలా కనిపిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు స్మగ్లింగ్ సరు కులకు కేరాఫ్‌గా మారుతుండడం, ఈ వ్యవహారంలో పోలీసు, రవాణా విభాగాలు ప్రేక్షకపాత్ర వహిస్తుండడంతో అసాంఘిక శక్తులు పెచ్చరిల్లేందుకు ఊతం ఇస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం నల్లగొండ, రంగారెడ్డి కేంద్రంగా కొన్ని ట్రాన్స్‌పోర్టు కంపెనీలు మావోయిస్టులకు తుపాకులు, రాకెట్ లాంచర్లను సరఫరా చేయడం సంచ లనం రేపాయి. దీని తరువాత వెలుగు చూసిన సరోగసి స్కాంలో మెడికల్ మాఫియాకు కొన్ని కొరియర్ కంపెనీలు నిషిద్ధ ఔషధాలు, సర్కారు అనుమతి లేకుండా కొన్ని వైద్య పరికరాలను అందించడం కలకలం రేపింది. ఇక ఇటీవల కొరియర్ సంస్థలు ఏకంగా డ్రగ్స్ మాఫియాకు అండగా వుంటూ విదేశాల నుంచి మాదకద్రవ్యాలను హైదరాబాద్ సహా దేశంలోని అనేక నగరాలకు పంపిణీ చేస్తున్న వైనం మరో సంచలనంగా మారింది. ఎలాంటి ఆంక్షలు లేకుండానే ఒక దేశం నుంచి మరో దేశానికి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సరుకుల రవాణా సులభంగా సాగిపోతోంది. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వున్న వేలాది ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు మునుపటికన్నా లాభాలు గడిస్తున్నాయని సర్కారీ గణాం కాలు చెబుతున్నాయి. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. అయితే కొన్ని ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీల మూలంగా అనేకచోట్ల స్మగర్లు, నేరగాళ్లు, మాదకద్రవ్యాల క్రయవిక్రయదారులు నిత్యం పండగ చేసుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. ఈ కంపెనీలపై సర్కారీ నిఘా పూర్తిగా కొరవడడం ఒక కారణంగా చెప్పాలి. ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపె నీలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. నిబంధన లకు లోబడి అనుమతులు పొందుతున్న అనేక ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు ఆ తరువాత స్మగ్లింగ్ బాటపడుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే రెండు వేల వరకు ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు వున్నాయి. ఈ కంపెనీల్లో కొన్ని అయితే కేవలం విదేశాలకు సరుకులను ఎగుమతి, దిగుమతి చేయడం వరకే పరిమితం కాగా ఇంకొన్ని దేశీయ రంగం వరకే సేవలు అందిస్తున్నాయి. ఉమ్మడి ఎపి హయాంలో 2008లో నల్లగొండ, రంగారెడ్డి కేంద్రంగా కొన్ని ట్రాన్స్‌పోర్టు కంపెనీలు ఏకంగా తుపాకులు, రాకెట్ లాంచర్లతో పాటు వీటి విడి భాగాలను మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు సాధారణ

> **కొరవడిన సర్కారీ నిఘా**
>
> **మొన్న నక్సలైట్లకు తుపాకులు, రాకెట్ లాంచర్లు**
>
> **నిన్న మెడికల్ మాఫియాకు సహకారం..**
>
> **నేడు డ్రగ్స్ మాఫియాతోనూ లింకులు**

సరుకుల రూపంలో దిగుమతి చేసుకుని వాటిని కర్నూలులోని నల్లమల అడవుల్లో మావోయిస్టులకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకు న్నారు. పోలీసులు ఈ వ్యవహారాన్ని చేధించేసరికే నక్సలైట్లకు కొన్ని రాకెట్ లాంచర్లు, పెద్ద సంఖ్యలో తుపాకులు చేరిపోయాయి. ఇందులో కొన్ని రాకెట్ లాంచర్లు, తుపాకులను తదనంతరం జరిగిన ఎన్‌కౌంటర్ల సమయాల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన తరువాత ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలకు పోలీసులు కఠినమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన వ్యక్తులపై అవసరమైతే పిడి చట్టాన్ని అమలు చేసి ఎలాంటి విచారణ లేకుండానే జైలుకు తరలించే విధంగా పోలీసులకు అధికారాలు ఇచ్చింది.

ఇదంతా మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. దీని తరువాత కూడా చాలా సందర్భాలలో ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలలో స్మగ్లింగ్ వస్తువులు పట్టుబడ్డాయి. నాలుగేళ్ల క్రితం తెలంగాణలో సంచలనం రేపిన సరోగసి స్కాంలో కూడా ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు కీలక భూమిక వహించాయి. దీనికి సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతుండగానే రాష్ట్రంలో కొన్నేళ్లుగా డ్రగ్స్ మాఫియా వ్యవహారంలో వరుసగా కొరియర్ కంపెనీల పాత్ర తెరపైకి రాసాగింది. తాజాగా గోవా కేంద్రంగా సాగుతున్న డ్రగ్స్ వ్యాపారంలో కొందరు స్మగ్లర్లు హైదరాబాద్‌లోని తమ కస్టమర్లకు డార్క్‌వెబ్ అనే సైట్ ద్వారా మాదకద్రవ్యాలను కొరియర్ కంపెనీల ద్వారా సరఫరా చేయడం సంచలనం రేపింది. హైదరాబాద్‌తో పాటు దేశంలోని అనేక నగరాలలో డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలు నిర్వహి స్తున్న మాదకద్రవ్యాల మాఫియాకు నైజిరియాతో పాటు ఆఫ్రికా దేశాలకు చెందిన అంతర్జాతీయ డ్రగ్స్ డాన్‌ల అండదండలున్నట్లు అనేకమార్లు వెలుగుచూడడం విశేషం. విదేశాల నుంచి ముఖ్యంగా ఆఫ్రికా దేశాల నుంచి కొకైన్, ఎల్ఎస్‌డి వంటి ఘాటైన మత్తు పదార్థాల దిగుమతికి మూడు కొరియర్ కంపెనీలు కెల్విన్‌కు సహకరించినట్లు తేలింది. ఈ కంపెనీలు పేరొందినవి కావడం, వీటి ద్వారా వచ్చే సరుకులను ఎవరూ తనిఖీ చేయక పోవడం, పట్టించుకోక పోవడంతో కెల్విన్ హైదరాబాద్‌కు డ్రగ్స్ మాఫియా సామ్రాజ్యంగా మార్చేశాడు. కెల్విన్ పట్టుబడిన తరువాత కొంతకాలం కొరియర్ కంపెనీల నుంచి డ్రగ్స్ స్మగ్లింగ్ ఆగినా తిరిగి ఇటీవల మళ్లీ పెరిగిపోయిందని తాజాగా వెలుగుచూసిన ఘటన తేటతెల్లం చేసింది. ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలపై సర్కారీ నియంత్రణ పూర్తిగా కొరవడడం వల్లే చాలా వరకు కంపెనీలు అక్రమ మార్గాల వైపు మళ్లుతున్నాయి. డ్రగ్స్ మాఫియా ఇప్పటికే ఆక్టోపస్‌లా సినీ రంగంతో పాటు విద్యా రంగాన్ని కమ్మేసిన నేపథ్యంలో అడ్డదారులు తొక్కుతున్న ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలపై ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నగరంలో ఐదోరోజు గణేశ వేడుకలు, నిమజ్జనం

- అనేకచోట్ల భారీగా ట్రాఫిక్‌జాం
- నాంపల్లి, ఖైరతాబాద్, పంజాగుట్ట మార్గంలో బారులు తీరిన వాహనాలు
- ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి పోటెత్తిన జనం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** జంట నగరాలలో గణేష్ వేడుకలు ఆదివారం నాడు ఐదవ రోజుకు చేరింది. ఆదివారం నాడు సెలవు దినం కావడంతో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు ఖైరతాబాద్ గణేషుడిని చూసేందుకు భారీగా తరలిరావడం, ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ందుకు వచ్చిన వారు, వీటిని చూసేందుకు వచ్చిన వారితో పరిసర ప్రాంతాలు క్రిక్కిరిసిపోయాయి. ఈ నేపథ్యంలోనే నగరంలోని అనేక ప్రాంతాలలో మధ్యాహ్నం నుం చి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ముఖ్యంగా మోజంజాహీ మార్కెట్ నుంచి ఖైరతాబాద్, పంజాగుట్ట, సనత్‌నగర్ మార్గంలో వాహనాలు బారులుతీరి వాహనదారులకు నరకం కనిపించింది. దీని కారణంగా ఇతర మార్గాలలోనూ ట్రాఫిక్ స్తంభించింది.

హైదరాబాద్ నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలు, కీలకమైన రహదారులు మరోసారి ట్రాఫిక్ జాంలో ఇరుక్కున్నాయి. పోలీసుల సాక్షిగా అనేకచోట్ల గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్ జాంలో చిక్కుకుని విలవిలలాడారు. జంట నగరాలలో గణేష్ ఉత్సవాలు ఆదివారం నాడు ఐదవ రోజుకు చేరడంతో అనేకచోట్ల నిమజ్జనం సంద డి ఎక్కువగా వుంది. ఇదే సమయంలో ఆదివారం నాడు సెలవుదినం కావడంతో అనేక ప్రాంతాలకు చెందిన వేలాది మంది ఖైరతాబాద్ గణేషుడిని చూసేందుకు తరలి వచ్చారు. వేల సంఖ్యలో భక్తులు వస్తారని బహుషా నిర్వాహకులు, పోలీసులు కూడా ఊహించక పోవడంతో వాహనాలన్నీ రోడ్లపైనే నిలిపివేయడంతో లక్డికాపూల్ ప్ర ధాన మార్గంతో పాటు అక్కడి నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజి, మింట్ కాంపౌండ్, ఇతర మార్గాలలో వందల సంఖ్యలో కార్లు, ద్విచక్ర వాహనాలు రహదారులపై ఎక్కడవి తే అక్కడ ఆపేశారు. లక్డికాపూల్ నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజి, మింట్ కాంపౌండ్ మార్గాలలో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా వుండడం గమనార్హం. ఇదే సమయంలో ఖై రతాబాద్ గణేషుడి విగ్రహం వుండే పరిసర ప్రాంతాలలోనూ వందల సంఖ్యలో కార్లు, ద్విచక్ర వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో పాదచారులు కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఇక్కడకు వచ్చిన వారంతా ఖైరతాబాద్ గణేశుడిని పూజించేందుకు తరలిరావడంతో అక్కడ క్యూ లైన్లు సైతం క్రిక్కిరిసి పోయాయి. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరాగా ఈ దృశ్యాలను చూసేందుకు అంతకు మించిన సంఖ్యలో భ క్తులు రావడంతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు సైతం జనంతో కిటకిటలాడాయి. దీని కారణంగా మోజంజాహీ మార్కెట్ నుంచి లక్డికాపూల్, ఖైరతాబాద్, పంజా గుట్ట, సనత్‌నగర్ మార్గంలో వేల సంఖ్యలో వాహనాలు బారులు తీరి గంటల తరబడి ముందుకు వెళ్లేందుకు నానా కష్టాలు పడ్డాయి. నగరంలోని ఐదు ప్రధాన మార్గాలలో ఈ మార్గం ఒకటి కాగా ఈ మార్గంలో అదికూడా ఆదివారం నాడు భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడడంతో వాహనదారులు ప్రత్యక్ష నరకం చవిచూశారు. ఈ మార్గం లో ట్రాఫిక్ జాం ఏర్పడడంతో మొహదీపట్నం నుంచి మాసాబ్‌ట్యాంక్ మీదుగా లక్డికాపూల్ వచ్చే మార్గం సైతం గంటల తరబడి ట్రాఫిక్ జాంలో ఇరుక్కుంది. ఈ కారణంగా మొహదీపట్నం నుంచి లక్డికాపూల్‌కు వచ్చేం దుకు గంట సమయం పట్టిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దీంతో పాటు నాంపల్లి నుంచి రవీంద్ర భారతి, ట్యాంక్‌బండ్ మార్గం, మోజంజాహీ మార్గెట్ నుంచి అబిడ్స్ మీదుగా నాంపల్లి వచ్చే మార్గం. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వచ్చే మార్గం, పంజాగు ట్ట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే మార్గంలోనూ ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి.



**రహదారులపైనే వాహనాలు ఆపేయడంతోనే ట్రాఫిక్‌జాంలు**

ఇదిలావుండగా ఆదివారం నగరంలోని పలుమార్గాల్లో ట్రాఫిక్‌జాంలు ఏర్పడ డానికి ఖైరతాబాద్, లక్డికాపూల్‌తోపాటు దీని పరిసర ప్రాంతాల్లో ప్రధాన మార్గాలతోపాటు వాటి పక్కనే సమాంతర మార్గాల్లో కార్లు వరుసగా రోడ్లపైనే నిలిపివేయడం ప్రధాన కారణంగా చెప్పాలి. ముఖ్యంగా లక్డికాపూల్ నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజి మార్గంలో ఇక్కడి నుంచి ఖైరతాబాద్ గణేషుడి మండపానికి దారితీసే సమాంతర మార్గంలో వాహనాలు రెండేసి లైన్లలో నిలిపి ఉంచడంతో వాహనాలు ముందుకు వెళ్లేందుకు దారిలేకుండా పోయాయి. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులతో పాటు ఆయా ప్రాంతాల శాంతి భద్రతల పోలీసులు సైతం ప్రేక్షకపాత్ర వహించడం చెప్పుకోదగ్గ అంశం. వాహనాలను రహదారులపై ఆపకుండా ముందుగానే చర్యలు తీసుకుని వుంటే ట్రాఫిక్ జాంలు తలెత్తేవి కావని వాహనదారులు చెబుతున్నారు. ఈ ట్రాఫిక్ జాంలు ఆదివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కొంతమేర తగ్గినా చాలాచోట్ల అర్థరాత్రి వరకు కొనసాగింది.

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఈ అంశాలను కూడా ప్రస్తావించాలి

ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అప్పులపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా ఘాటుగా స్పందించారు. 2014 ముందు వరకు 67 సంవత్సరాల భారతదేశంలో 14 మంది ప్రధానులు మారినా దేశ అప్పు రూ.56లక్షల కోట్లు ఉండేవన్నారు. మోడి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఎనిమిది సంవత్సరాలలో రూ.100లక్షలకు అప్పులు పెరిగిందన్నారు. ఫలితంగా ప్రతి భారతీయుడిపై రూ.1.25 లక్షల అప్పు ఉందన్నారు. ఆర్థిక విషయాలపై అసత్యంగా మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆయా అంశాలను సైతం ప్రస్తావించాలన్నారు. 2022లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.2.78లక్షలు కాగా జాతీయ తలసరి ఆదాయం కేవలం 1.49లక్షలు అంటూ ట్వీట్ చేశారు. ఇక తెలంగాణ జిఎస్‌డిపి కేవలం 23.5శాతంగా వివరించారు. కేవలం 2.5శాతం జనాభా కలిగిన తెలంగాణలో జిడిపిలో ఐదు శాతం వాటా కలిగి ఉందన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో తెలంగాణ ప్రభుత్వం అంత మెరుగ్గా పనిచేస్తే భారత్ 4.6 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి ఎదిగేదని కెటిఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ అప్పులు జిఎస్‌డిపి నిష్పత్తి 23.5శాతం మాత్రమే అన్నారు. భారతదేశంలో అత్యల్పంగా 23వ స్థానంలో ఉందని వివరించారు. అదే సమయంలో జిఎస్ డిపి 59శాతంగా పేర్కొన్నారు. దేశ జనాభాలో 2.5శాతంగా ఉన్న తెలంగాణ భారతదేశ జిఎస్‌డిపిలో 5.0శాతం సహకరిస్తుందన్నారు. ఈ విషయాన్ని 2021 అక్టోబరులో ఆర్‌బిఐ నివేదించినట్లు పేర్కొన్నారు. దేశానికి కావాల్సింది డబుల్ ఇంపాక్ట్ గవర్నెన్స్ అని పనికిరాని డబుల్ ఇంజన్‌లు కాదన్నారు. బిజెపి రాష్ట్రాలు మాత్రమే తెలంగాణతో సమానంగా పని చేయాలని, 4.6ట్రిలియన్ డాలర్లకు మన ఆర్థిక వ్యవస్థ ఉంటుందన్నారు.

## పేద బిడ్డలు చదువుతుంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ఓర్వలేరా?

**పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాత వార్త:** బాసరలో పేదల బిడ్డల్ని ప్రభుత్వం గోసపెడుతుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చదువులతల్లి నీడలో పేదల బిడ్డలు ఆకలి కేకలు వేస్తున్నారంటూ ట్విట్టర్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఒక వీడియోను సైతం విడుదల చేశారు. అన్నంలో పురుగులు, కిచెన్‌లో స్నానాలు, అడుగడుగునా ఆంక్షలు, సవాలక్ష సమస్యలతో విద్యార్థులు సతమ తమవుతున్నారని పేర్కొన్నారు. సరస్వతి పుత్రులపై ముఖ్యమంత్రి కెసిఆర్ కక్ష కట్టారన్నారు. పేద బిడ్డలు చదువుతుంటే ఓర్వలేవా కెసిఆర్ అంటూ ప్రశ్నించారు. చదువు చెప్పమని పంపితే సర్కార్ చంపుతుందని ట్వీట్ చేశారు.

## ఇక వారంవారం కరెంట్ అమ్మకం సొమ్ము వసూళ్లు

విద్యుత్ జెన్‌కోలకు కేంద్రం సూచన

చెల్లించకుంటే విద్యుత్ సరఫరాలో 15 శాతం కోత

డిస్కంలపై మరింత పెరగనున్న వత్తిడి

బకాయిలుంటే 25 శాతం పవర్ సరఫరా కట్

క్లియర్ చేసేందుకు 1.45 లక్షల కోట్ల రుణాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** విద్యుత్ కొనుగోలుదారుల నుండి వారం వారం పేమెంట్లు తీసుకోవాలని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కోలు) కేంద్రం సూచించినట్లు సమాచారం. అధిక దిగుమతుల కారణంగా బొగ్గు వ్యయం పెరిగిన నేపథ్యంలో అందుకు సరిపడినంత నిధులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. దీన్ని అమలు చేసినట్లయితే ఇప్పటికే భారీ రుణ భారంతో సతమతమవుతున్న రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలపై మరింత వత్తిడి పెరగనుంది. విద్యుత్ ఉత్పత్తిదారులకు డిస్కంలు తమ ప్రొవిజనల్ బిల్లులో 15 శాతం ఒక వారం లోగా చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ ఈ చెల్లింపులు చేయకపోయినట్లయితే అప్పుడు విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలు 15 శాతాన్ని ఎలక్ట్రిసిటీ ఎక్స్ఛేంజీలకు విక్రయించుకోవచ్చని నివేదికలో పేర్కొనట్లు తెలియవచ్చింది. మరోపక్క విద్యుత్ కొనుగోలుకు సంబంధించి పవర్ ఎక్స్ఛేంజీలో నెల వారీ బకాయిలు ఉన్నట్లయితే అటువంటి రాష్ట్రాలకు సరఫరా చేసే కరెంట్‌లో 25 శాతం కోత పడనుంది. అలాగే కరెంట్ కొనుగోలుకు సంబంధించిన బిల్లు మొత్తాన్ని ఇక నుండి వారం వారం వసూళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఉత్పత్తి సంస్థలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సూచించింది. బిల్లు ఉత్పత్తి అయిన రెండున్నర నెలల తర్వాత రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) వాటిని చెల్లించనట్లయితే కరెంట్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కో) పంపిణీ లైసెన్స్‌దారులకు ఒప్పందం కుదుర్చుకున్న మేరకు విద్యుత్ సరఫరాలో 75 శాతం మాత్రమే సరఫరా చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు తమ నెలవారీ బకాయిలు చెల్లించకుండా వాయిదా వేసిన పంపిణీ సంస్థలకు ఇప్పటికే విద్యుత్ సరఫరాను నియంత్రించడం ప్రారంభించినట్లు పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగానే మేఘాలయ, సిక్కిం రాష్ట్రాల డిస్కంలకు సరఫరా చేసే విద్యుత్‌లో 25 శాతం తగ్గించాయి. రాబోయే కొద్ది రోజుల్లో మరిన్ని రాష్ట్రాలకు సరఫరా చేసే విద్యుత్‌లో కోత పడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

నిబంధనల ప్రకారం జెన్‌కోలో తమ నెలవారీ బాకాయిలు చెల్లించని రాష్ట్రాల్లో కాంట్రాక్టుకు సంబంధిం న ఒప్పందం ప్రకారం 25 శాతం డిస్కంలకు తగ్గించే వీలుంటుందని, ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు కోత పెడుతున్నట్లు పేర్కొంటున్నాయి. ఈ విధంగా కోత పెట్టిన 25 శాతాన్ని జెన్‌కోలు పవర్ ఎక్స్ఛేంజీ ద్వారా ఇతర రాష్ట్రాలకు విక్రయించుకునే వెసులు బాటు ఉంది. ఇందుకుగాను డిస్కంల విద్యుత్ బకాయిల చెల్లింపు స్థితి విషయంలో నిరంతర పరిశీలనలో ఉన్నట్ల తెలుస్తోంది. అయితే ఆలస్య చెల్లింపు సర్‌చార్జి (ఎల్‌పిఎస్) నిబంధనల ప్రకారం బకాయిలు మరో 30 రోజులు కొనసాగితే అప్పుడు జన్‌కోలు, డిస్కంలతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం 100 శాతం విద్యుత్‌ను సరఫరా చేయకుండా ఇతరులకు విక్రయించుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నాయి. కాగా జెన్‌కోలు, డిస్కంలతో సహా దేశంలోని విద్యుత్ రంగంలో మొత్తం బకాయిలు 2.5 లక్షల కోట్ల రూపాయలు ఉన్నట్లు అంచనా. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ కింద స్టేట్ రన్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (పిఎఫ్‌సి), దాని అనుబంధ సంస్థలు మొత్తం గా 1.45 లక్షల కోట్ల రూపాయల వరకూ రుణాలు అందచేయాలని భావి స్తున్నట్లు మింట్ నివేదించింది. ఇందులో భాగంగానే ఇటీవల జార్ఖండ్, రాజ స్థాన్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ కశ్మీర్‌లలో డిస్కంల బకాయిలను క్లియర్ చేసేం దుకు దాదాపు 22వేల కోట్ల రూపాయల మేర రుణాలు సమకూర్చాయి.

## స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబరు 15

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఇబిసి వర్గాలకు చెందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం అక్టోబర్ 15వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు ఒక ప్రకటనలో సంక్షేమ శాఖ అధికారులు ఈ విషయాన్ని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరాని సంబంధించి స్కాలర్‌షిప్‌లకై ఈ నెల 15 వ తేదీ నుండి ఈ పాస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. తద్వారా స్కాలర్ షిప్‌లను పారదర్శకంగా మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## 'ముకరా-కె' దేశానికి ఆదర్శంగా నిలవడం సంతోషదాయకం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మన రాష్ట్రం నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవాలు, దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సశక్త్ పంచాయత్ సతత్ వికాస్ పేరుతో లోగోలను గ్రామపంచాయతీ భవన ప్రహరీ గోడలకు ముద్రించారు. అందులో భాగంగానే ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముకరా-కె గ్రామం ముద్రించిన లోగో విషయంలో దేశానికి ఆదర్శంగా నిలిచింది. దేశంలో అత్యుత్తమంగా నిలిచిన రాష్ట్రంలోని ముకరా-కె గ్రామం మరోసారి దేశ దృష్టిని ఆకర్షిం చింది. మరోసారి ఆదర్శంగా నిలిచింది.

కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆ గ్రామాన్ని ట్వీట్ చేస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానీకరణ లోగోని ప్రభుత్వ భవనాల గోడల మీద ఆవిష్కరించడంలో ముకరా-కే గ్రామం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఈ అలంకరణ దేశానికి గొప్ప సంకల్పాన్ని ప్రతిబింబింప చేస్తుందని పేర్కొన్నారు. దీనికి ప్రతిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రీట్వీట్ చేశారు. అవును నిజమే ఆదర్శ గ్రామల అభి వృద్ధికి తెలంగాణలోని ముకరా-కే గ్రామ పంచాయతీ అనేక మైలు రాళ్లను సృష్టిస్తుంది. దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గ్రామపంచాయతీలు ఎలా ఉండాలి? అనే అం శంపై వారి వినూత్న సృజనాత్మకత ఆలోచనలు చేస్తున్న గ్రామ పరిపాలకులు, అధికా రులు, ఉద్యోగులు, సిబ్బందికి, ప్రజలకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా గ్రామ పాలక వర్గానికి, సిబ్బందికి, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పరిపాలకులు సర్పంచ్ మీనాక్షి, ఎంపిటిసి సుభాష్‌గౌడ్ గే, ఇతర వార్డు సభ్యులు, సిబ్బంది, అధికారులు, ప్రజలకు జాతీయ స్థాయిలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## గాంధీభవన్ ముందు ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి దేశాన్ని, సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారని కాంగ్రెస్ మహిళా నేతలు మండి పడ్డారు. ఆదివారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్ట డి సౌజ, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు మెహెంగై పే హల్లా బోల్ కార్యక్రమాన్ని గాంధీభవన్‌లో వినూత్నంగా నిర్వహించారు. ప్రభుత్వాలు పెంచిన వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువులు గ్యాస్ సబ్సిడీ రూ.200 ఇవ్వాలని, జిఎస్‌టిని తగ్గించాలని, చిన్న పిల్లలు తాగే పాలు చదువుకునే విద్యార్థుల పుస్తకాలు నోట్‌బుక్స్, పెన్నులు, చెప్పులు వేయడం చాలా బాధకరం అన్నారు. ధరల మోత 60-70 శాతం పెరిగినట్లు తెలిపారు. సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు తాకట్టు పెడుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.71.41 లీటర్ ఉంటే ప్రస్తుతం రూ.119లకు చేరిందన్నారు. డీజిల్ రూ.55.49 ఉంటే ప్రస్తుతం వందకు చేరువైందన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.410 నుంచి రూ.1150కి చేరిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పేరుతో ఎన్నో రకాల రోగాలకు వైద్యం అందించారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఆపరేషన్ల పేరుతో పేద ప్రజలను చంపేస్తున్నార అన్నారు. ఇబ్రహింపట్నంలో నలుగురు చావులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంత్రి హరీష్‌రావును తప్పించకుండా సిఎం చోద్యం చూపిస్తున్నారన్నారు. ప్రభుత్వం ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కో ఆర్డినేటర్ నీలం పద్మ, హైదరాబాద్ అధ్యక్షురాలు వరలక్ష్మి, రంగారెడ్డి అధ్యక్షులు జయమ్మ, సదాలక్ష్మి, సరితా, రాధా, సరళ, ఇందిరా, ధనలక్ష్మి, మాదవి, పద్మ, సత్యలక్ష్మి, కవిత, పుష్కరెడ్డి, సౌజన్య, షబానా, జిలాని, సంగీత, శ్రీలత, అమృత, సుభాషిని, భాగ్యలక్ష్మి, రామాదేవిలు పాల్గొన్నారు.

## దళితుల ఆర్థిక సాధికారతే సిఎం కెసిఆర్ సంకల్పం

36,392 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** దళితుల ఆర్థిక సాధికారతే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారని, దీన్ని ఈ ఏడాది మరింత విస్తరిచాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర సమాచార శాఖ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందించాలనే సంక్పంతో సామాజిక ఆర్థిక అంతరాలను రూపుమాపాలనే ధ్యేయంతో సీఎం కె చంద్రశేఖర్‌రావు సమర్థవంతమైన నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకంను వజ్ర సంకల్పంతో అమలు చేస్తోంది. దశల వారీగా రాష్ట్రంలోని 100 శాతం దళిత కుంటుంబాలకు 100 శాతం ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఎటువంటి బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా, తిరిగి చెల్లించాలిస్న అవసరం లేకుండా, తమకు నచ్చిన నైపుణ్యం కలిగిన ఆర్థిక యూనియట్లను నెలకొల్పుకుని ఆయా దళిత కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రభుత్వ పరంగా చేయూతనందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 31,088 యూనిట్లు గ్రౌండ్ కాగా, ఇప్పటి వరకూ 36,392 మంది లబ్దిదారుల ఖాతాలో నిధులు జమ చేయడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 118 నియోజకవర్గాల్లోని 1,77,000 మందికి దళిత బంధు అమలు చేస్తోంది. 2021-22లో దళిత బంధు ప్రగతి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్, హన్మకొండ జిల్లాల పరిధిలో ఉన్న హుజూరాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు కింద 18,211 మంది లబ్దిదారుల ఖాతాలకు ప్రభుత్వం 1,822 కోట్ల రూపాయలను విడుదల చేసింది. వాటిలో ఇప్పటి వరకూ 15,402 మంది లబ్దిదారుల యూనిట్లు గ్రౌండ్ అయ్యాయి. భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని వాసాలమర్రి గ్రామంలోని మొత్తం 75 మంది లబ్దిదారుల ఖాతాలకు దళిత బంధు కింద 7 కోట్ల 60 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం జమ చేసింది. 85 దళిత బంధు యూనిట్లు గ్రౌండ్ అయ్యాయి. అంతేకాకుండా పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న నాలుగు మండలలాలు చింతకాని, తిరుమలగిరి, చారకొండ, నిజాంసాగర్‌లో 100 శాతం దళిత కుటుంబాలకు దళిత బంధు యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. ఈ మండలాల్లో 8,518 దళిత కుటుంబాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించగా, అందులో 6,947 కుటుంబాల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం నిధులు జమ చేసింది. ఈ నాలుగు మండలాల్లో ఇప్పటి వరకూ 4,808 దళిత బంధు యూనిట్లు గ్రౌండింగ్ అయినాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 118 నియోజకవర్గాల్లో 100 కుటుంబాలకు దళిత బంధు కింద యూనిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మొత్తం 11,835 దళిత కుటుంబాలను ప్రభుత్వం గుర్తించిఇ. వాటిలో ఇప్పటి వరకూ 11,159 కుటుంబాల ఖాతాలలో నిధులు జమ చేసింది. 10,893 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయి. దళిత బంధు కింద 2021-22 సంవత్సరంనకు సంబంధించి మొత్తం 36,392 మంది లబ్దిదారుల ఖాతాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. వారిలో 31,088 మంది లబ్దిదారులు యూనిట్లను ఏర్పాటు చేసుకున్నారు. 2022-23 బడ్జెట్‌లో కేటాయించిన 17,700 కోట్ల రూపాయల నిధులను పూర్తిగా విడుదల చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 1500 కుటుంబాల చొప్పున 118 నియోజకవర్గాల్లో 1,77,00 మంది లబ్దిదారులకు దళిత బంధు పథకాన్ని వర్తింప చేయనున్నారని రాష్ట్ర సమాచార శాఖ వెల్లడించింది.



## వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే మళ్లీ సీట్లిస్తే టిఆర్‌ఎస్ పార్టీ మునుగడం ఖాయం

టిక్కెట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం పాటించాలి: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే మళ్లి సీట్లు ఇస్తామంటే టీఆర్ఎస్ పార్టీ మునుగడం ఖాయం అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ 2023లో రానున్న అసెంబ్లీ టికెట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం పాటించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. వచ్చే సంవత్సరంలో రాష్ట్రంలో జరిగే సాదారణ ఎన్నికల్లో గతంలో మాదిరిగానే ప్రస్తుతం కొనసాగుతున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకే వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్లు కెటాయిస్తామని టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,సీఎం కేసీఆర్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో ప్రకటించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. సీఎం నిర్ణయాన్ని బిసీలంత వీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. సిట్టింగులకే మళ్లి టికెట్లు అంటే మళ్లి రెండు, మూడు శాతం ఉన్న అగ్రకులాలకే అవకాశం దక్కుతుందని దీంతో బిసీలను తీవ్ర అన్యాయం జరుగనుందన్నారు. 2018లో టీఆర్ఎస్ ప్రకటించిన ఎంమ్మెల్యేల అభ్యర్థుల జాబితాల్లో 60 మంది అగ్రకులాలకు, బిసీలకు 24 మందికి, నలుగురు మైనార్టీలకు పోటి చేసే అవకాశం కల్పించారన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ స్థానాలు పోను 70శాతం సీట్లు రెండు మూడు అగ్రకులాలకు కేటియిం చింద న్నారు. 60 శాతం జనాబా ఉన్న బిసీలకు మాత్రం నామ మాత్రం గానే కేటాయించిందన్నారు. జెండామోసిన వాళ్లను కాదని సామాజికి న్యా యం పాటించకుండా మళ్లి అగ్రకులాలకే టికెట్లు ఇస్తే వచ్చే ఎన్నికల్లో టీఆర్ ఎస్ పార్టీకి మునుగడం ఖాయం అన్నారు. ఓట్లు బిసీలవుతే సీట్లు మాత్రం అగ్రకులాలకు ఇవ్వడం కేసీఆర్‌కు తగదని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

## పకడ్బందీగా సింగరేణి జెఎం పరీక్షలు

కన్వీనర్, జెఎన్టీయు డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** సింగరేణి జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష అత్యంత పగడ్బందీగా, పారదర్శకంగా జరిగినట్లు పరీక్షల కన్వీనర్, జేఎన్టీయూ డైరక్టర్ విజయకుమార్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని జెఎన్టీయూలో ఆదివారం సింగరేణి డైరక్టర్ ఎస్ చంద్రశేఖర్, జీఎం కె బసవయ్యలతో కలిసి వీటి వివరాలను వెల్లడించారు. సింగరేణి పరీక్షను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు చెప్పారు. నోటిఫికేషన్ జారీ చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించగా 98,882 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆదివారం జరిగిన పరీక్షలకు 77,907 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ప్రశ్నాపత్రం తయారీ నుండి నుండి పరీక్షల నిర్వహణ వరకూ ఎక్కడా ఎలాంటి లీకేజ్ లేకుండా అత్యంత గోప్యతను పాటించామని వివరించారు. పరీక్షకు సంబంధించిన నిర్ణీత విధి విధానాల ప్రకారం ప్రశ్నా పత్రం సెట్ ఎంపికను సింగరేణి ఉన్నతాధికారులు జెఎన్టీయూ వైస్ ఛాన్సర్ సమక్షంలో ఉదయం 6 గంటలకు లాటరీ పద్దతిలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే పరీక్షకు హాజరైన అభ్యర్థుల సమాధానాల పత్రాలును పరీక్ష ముగిసిన వెంటనే పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూంకు తరలించడం జరిగిందని చెప్పారు. ఇన్విజిలేటర్ల ఎంపికను కూడా లాటరీ పద్దతిలో గదులకు కేటాయించామన్నా రు. కాగా జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష సజావుగా జరిగిందన్నారు. మోసగాళ్ళు, మాయమాటలు చెప్పి మోసం చేయాలని చేసినా సర్వే వారి సమాచారాన్ని కచ్చితమైన ఆధారాలతో విజిలెన్స్ విభాగానికి 9491145075 నెంబరుకు తెలియచేయాలని సూచించారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

## నేటి సమాజంలో కనుమరుగవుతోన్న ప్రాచీన సంస్కృతి

**టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం**

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రాచీన నాగరికతకు అద్దం పట్టే సంస్కృతి నేటి సమాజంలో సమాజంలో కనుమరుగవుతుందని తెలంగాణ జనసమితి అధినేత ప్రొ. కోదండరాం పేర్కొన్నారు. తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి హాల్లో నిర్వహించిన మూలం ఫెస్ట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించాక మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మూలం ఫెస్ట్ నిర్వాహకులు కొత్తపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలిని కల్గి ఉండటానికి సంప్రదాయమైన పద్దతులను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సేంద్రీయ ఆహారం, సంప్రదాయ ఆటలు, వ్యర్థాల నిర్వాహణ, పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన ఉత్పత్తులపై ఆయన ఈసందర్భంగా అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా విధ్యార్థులు చేసిన నృత్యాలు, చిన్నారుల వేషాధరణ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కర్తిక, పారిజాతంతోపాటు పలువురు పాల్గొన్నారు.



# స్టన్నింగ్ లుక్...

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ తాజాగా ఆర్ఆర్ఆర్‌లో సిక్స్‌ప్యాక్‌తో ఆకట్టుకున్నారు. ఆ సినిమా నుంచి ఎక్కువ గ్యాప్ రావటంతో తను మారిన లుక్థఓ అభిమానులకు ఒకింత టెన్షన్ పెట్టారు. కానీ తాజాగా బయటకు వచ్చిన తన లుక్‌తో మాత్రం అందరికీ షాకిచ్చారని అంటున్నారు. అప్పటికీ, ఇప్పటికీ చాలా స్లిమ్‌గా ట్రిమ్‌గా లుక్‌తో కన్పించి ఆశ్చర్యపరిచారు.. తక్కువ సమయంలో ఎలా మారగలిగారు అని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తారక్ లేటెస్ట్ స్టన్నింగ్ లుక్ మంచి టాపిక్‌గా మారింది.




# మెగా హీరోల పిక్ వైరల్!

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌తాజాగా తన 51వ పుట్టిన రోజును జరుపుకున్న సందర్భంగా సినీ,రాజకీయ ప్రముఖులు నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.. కాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా తన బాబాయ్ పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు



శుభాకాంక్షలు కూడ తెలిపారు.. 'నా మార్గదర్శక శక్తి, మా పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ బాబాయికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ తెలిపారు అలాగే చరణ్, పవన్ కళ్యాణ్, వైష్ణవ్‌తేజ్ కలిసి ఉన్న అందమైన ఫొటోను ఆయన షేర్‌చేశారు. ఈ ముగ్గురూ కలిసి ఉన్న ఫొటో తాజాగా వైరల్ అయి కూర్చుంది.. అభిమానులకు

# సూపర్‌స్టార్ ట్వీట్‌కు సూపర్ స్పందన

సూపర్‌స్టార్ మహేష్‌బాబు త్వరలో తన తదుపరి ప్రాజెక్టును త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నారు.. ఇదిలా ఉండగా నిత్యం తన సోషల్‌మీడియా అకౌంట్స్ ద్వారా ఎంతో యాక్టివ్‌గా ఉండే సూపర్‌స్టార్ తన సినిమాలు, ఫ్యామిలీ విషయాలను కూడ



అభిమానులతో పంచుకునేసంగతి తెలిసిందే. తాజాగా టాలీవుడ్ హీరో పవర్‌స్టార్ బర్త్‌డే సందర్భంగా ఆయనకు మహేష్ ప్రత్యేకంగా సోషల్‌మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. విశేషం ఏంటంటే.. పవన్‌నువిష్ చేస్తూ మహేష్ తన ట్విట్టర్‌లో పెట్టిన పోస్టకు 100కె లైక్స్ వచ్చిపడ్డాయి.. ట్విట్టర్‌తోపాటు పలు సోషల్‌మీడియా మాధ్యమాల్లో సూపర్‌స్టార్‌గా సూపర్‌క్రేజ్ ఉంది..

# రాజ్‌పుత్ యువరాణిగా

స్టార్ హీరోయిన్ సమంత ఇపుడు బాలీవుడ్‌లో బిజీగా ఉన్నారామె.. వరుసగా వెబ్‌సిరీస్‌లు చేస్తూనే మరోవైపు సినిమాలు చేస్తున్నారు.. వరుణ్‌ధావన్‌తో వెబ్‌సిరీస్ కోసం రెడీ అవుతున్నారు. రస్సో బ్రదర్స్ సెటాడెల్‌కు ఇది భారతీయ రీమేక్.. ఈసినిమా కోసం ఆమె మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతున్నారుకూడ.. అదేవిధంగా ఆమె తొలి హిందీ మూవీ షూటింగ్‌ను ప్రారంభించినట్టు తెలిసింది. అమర్ కౌశిక్ దర్శకత్వం వహిస్తున్న హారర్ మూవీ కోసం నటుడు ఆయుష్మాన్ ఖురానాతో కలిసి వర్క్‌షాప్‌లో పాల్గొంటున్నారు.. రాజస్తాన్ నేపథ్యంలో మరో జానపద కథ ఆధారంగా ఈచిత్రం రూపొందుతుందని, సామ్ ఇందులో ఆమె రాజ్‌పుత్ యువరాణిగా అలాగే ప్రేతాత్మగా నటిస్తుందని టాక్ విన్పిస్తోంది. పూర్తి వివరాలకోసం మరికొద్ది వెయిట్ చేయాల్సిందే మరి..

# 'మానవతా పరిమళం'కు అభినందన వెల్లువ



సీనియర్ జర్నలిస్టు, రాష్ట్రపతి జాతీయ అవార్డు గ్రహీత వాశిరాజు ప్రకాశం నిర్మించిన తొలిభారతీయ చిత్రం 'మానవతా పరిమళం'... ఇటీవలే తెలంగాణ రాష్ట్ర మంతా విడుదలై ఆబాలగోపాలాన్ని తన్మయులను చేసింది.. మనుషులందరూ ఒకటే, అందరిది ఒకటే కులం.. అనే పవిత్ర ఆశయంతో నిర్మాత వాశిరాజు సందేశాత్మకంతో, వ్యాపార అవసరాలకు అతీతంగా నిర్మించిన ఈచిత్రానికి సిఎం కెసిఆర్‌కు ఆయనకు కృతజ్ఞతలు చెబుతూ, అడుగడుగునా ప్రోత్సహించిన రాష్ట్రమ మంత్రి కొప్పుల ఈశ్వర్, మహమూద్ ఆలీ ఆత్మీయ ప్రోత్సాహం మరువలేనిదని, అలాగే ఈచిత్రాన్ని ఆదరిస్తున్న తెలుగు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఒక దళిత కుటుంబంలో అనాధగా జన్మించిన ఒక పసిపాపకు, అగ్రశ్రేణి కులస్తులు చేరదీసి తమ సొంత కొడుకుగా పెంచి ఉన్నత విద్యలు చదివించి ఈసమాజం గర్వించేలా జిల్లా కలెక్టర్‌స్థాయికి తీసుకెళ్లటమే ఈ సంక్షిప్త చిత్రం కథాంశం.. కులమత బేధాలకు అతీతంగా నిర్మాత వాశిరాజు ఏభై సంవత్సతరాలు క్రితం కళావాచస్పతి కె.విశ్వనాద్ దర్శకత్వంలో తెలుగు నాట విజయం సాధించిన 'కాలం మారింది' ఇప్పటికీ మానవతా పరిమళాలను తెలుగింట వెదజల్లటం విశ్వనాధ్ ప్రతిభకు పుష్పాభిషేకం అన్నారు.. ఇలాంటి చిత్రాల నిర్మాత వాశిరాజుకు ఆర్థికంగా ప్రయోజనకరం కాకపోయినా అసంఖ్యాకమైన అవార్డులు తెచ్చిపెట్టాయి.. అదే నాకు ఆనందం,నా కృషికి ఫలిం అంటూ వాశిరాజు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జరిగిన అభినందన సభలో తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, వాశిరాజును అభినందించారు..

# విజయ్ దేవరకొండ 'ఖుషి'




యువ సంచలన నటుడు విజయ్ దేవరకొండ తన తదుపరి చిత్రం 'ఖుషి' తిరిగి ప్రారంభించారు. ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ చిత్రంలో స్టార్ హీరోయిన్ సమంత హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈచిత్రం కొత్త షెడ్యూల్ ప్రారంభమైంది.. ఈ షెడ్యూల్‌లో లీడ్ పెయిర్‌పై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. జయరామ్, సచిన్‌ఖడేకర్, ఆలీ, వెన్నెల కిశోర్, రాహుల్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు.. మైత్రీ మూవీమేకర్స్ పతాకంతో 'హృదయం' ఫేం హిషామ్ అబ్దుల్ వాహబ్ ఈచిత్రానికి సౌండ్ ట్రాక్‌లను అందిస్తున్నారు.. ఈచిత్రం ఈఏడాది డిసెంబర్ 23న వివిధా భాషల్లో విడుదల కాబోతోంది.

# కెరీర్‌లో కలెక్షన్ల హోరు



యువహీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన చిత్రం కార్తికేయ 2.. కార్తికేయ చిత్రానికి ఇది సీక్వెల్‌గా వచ్చిన సంగతి తెలిసిందే .ఈచిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించారు.. ఈచిత్రం విడుదలైన బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది.. ఈచిత్రంలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించింది.. ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో మంచి వసూళ్లను రాబడుతోంది.. ఇదిలా ఉండగా, హిందీలో కూడ ఈచిత్రం భారీ విజయం అందుకుంది.. జిఎస్టీ మినహా తెలుగు రాష్ట్రాల్లో దాదాపు రూ.26 కోట్ల షేర్‌ను వసూలు చేసిందని తెలిపారు. మిస్టికల్ అడ్వంచర్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించాయి.. కాల భైరవ సంగీతం అందించిన ఈచిత్రంలో వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి కీలకపాత్రల్లో నటించారు.

# లుక్‌లో చిన్న ఛేంజ్?!



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తాజా చిత్రం 'పుష్ప' పాన్‌ఇండియస్థాయిలో భారీగా రిలీజై సంచలన విజయాలను సృష్టించింది.. ఈచిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సెన్సేషన్‌గా మారింది. తాజాగా పుష్పకు రెండో భాగంగా పుష్ప2 'పుష్ప ది రూల్'పై భారీ అంచనాలు ఏర్పడిన సంగతి విదితమే. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.. ఇపుడు బన్నీ లుక్‌పై లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ టాక్ ఒకటి విన్పిసోతనంది.. ఈచిత్రంలో అల్లు అర్జున్ లుక్‌లో చిన్న ఛేంజ్ ఉంటుందని అంటున్నారు. పుష్పలో మాస్‌లుక్‌లో , గుబురు గడ్డంతో కన్పించిన పుష్పరాజ్ ఇపుడు కాస్త ట్రిమ్‌లో కన్పించను న్నారనే టాక్ విన్పిస్తోంది.. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తోంది.




# 'బనారస్' రిలీజ్ డేట్

కర్ణాటక శాసన సభకు నాలుగు పర్యాయాలు శాసన సభ్యుడిగా ఎన్నికైన జమీర్ అహ్మద్ కుమారుడు జైద్ ఖాన్ , బెల్ బాటమ్ ఫేం జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్‌ఇండియా ప్రాజెక్టు బనారస్‌తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు... బనారస్ సిటీ (వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథగా రూపొందింది.. ఈచిత్రంలో సోనాల్ మోంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిలకరాజ్ బల్లాల్ నిర్మిస్తున్న ఈ సినిమా వినాయక చవితి సందర్భంగా విడుదల తేదీని ప్రకటించారు. నవంబర్ 4న తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు..



# ప్రేక్షకులకు ధన్యవాదాలు

గౌతమ్ కృష్ణ, పూజిత పొన్నాడ జంటగా జికె ఫిలిం ఫ్యాక్టరీ, మనోజ్ ఆర్ట్‌క్రియేషన్స్ బ్యానర్లపై గౌతమ్ కృష్ణను దర్శకుడిగా తెరకెక్కిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఆకాశ వీధుల్లో. మనోజ్ డిజె, డాక్టర్ మణికంత నిర్మించారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఘన విజయం అందుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. గౌతమ్‌కృష్ణ మాట్లాడుతూ, ఈ చిత్రంపై మంచి రివ్యూలు, మౌత్ టాక్ వస్తోందన్నారు. తప్పకుండా థియేటర్లలోనే చూడండి అని అన్నారు. మంచి లవ్‌స్టోరీ , ఫ్యామిలీ డ్రామా, అని ఎమోషన్స్ అద్భుతంగా పండా యని అన్నారు.. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు.. తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కూడ విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.. త్వరలో ఆ డేట్‌ను ప్రకటిస్తామన్నారు. పూజితా పొన్నాడ మాట్లాడుతూ, సినిమాకు చాలా పాజిటివ్ స్పందన వస్తోందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు.



# 'కంచర్ల' ప్రారంభం

ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై కె.అచ్యుతరావు సమర్పణలో ఉపేంద్ర హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం కంచర్ల.. ఈచిత్రానికి రెడ్డెం యాదకుమార్ దర్శకత్వం వహించారు.. మీనాక్షి జైస్వాల్, ప్రణీత హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రంలో బహుబలి ప్రభాకర్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు.. ఈ సందర్భంగా హీరో ఉపేంద్ర, హీరోయిన్లపై తొలి షాట్‌ను దర్శకుడు రెడ్డెం యాద కుమార్ చిత్రీకరించగా, సమర్పకుడు కె.అచ్యుతరావు క్లాప్ ఇచ్చారు.. వినూత్న కథాంశంతో ఈచిత్రం రాబోతోందన్నారు.. అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు.



# జీర్ణవ్యవస్థను మెరుగుపరిచే..



**రేగు** పళ్లలో పోషకాలు, ఔషధ గుణాలు ఎక్కువ. వీటిలో విటమిన్ సి,కె, పొటాషియం అధికం. వీటితో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటివి దూరమవుతాయి. ఒత్తిడిగా ఉన్నప్పుడు నాలుగు పండ్లు తింటే ఫలితం ఉంటుంది. రేగులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. కాలేయం పని తీరును మెరుగుపరుస్తుంది. మనికి అవసరమయ్యే 24 రకాల అమైనో ఆమ్లాలలో 18 రేగులో లభిస్తాయట. వీటిల్లోని సుగుణాలు.. చర్మానికి మేలు చేస్తాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మలబద్ధకం ఉండదు. ఆకలిని పెంచుతుంది. నీరసంగా ఉన్నప్పుడు కొన్ని రేగు పళ్లు తిని చూడండి. వీటిల్లోని ఎనర్జీ బూస్టర్లు తక్షణ శక్తినిస్తాయి. పిల్లలకు చాలా మంచివి. మందమతులుగా ఉన్న పిల్లలచేత రోజూ కాసిన్ని రేగపండ్లు తినిపిస్తే బుద్ధి వికసిస్తుందట. ఈ చెట్టు ఆకులు, బెరడు, గింజల్లో కూడా ఔషధ గుణాలున్నాయి. ఆకు పసరును పండ్లకి పై పూతగా వాడితే త్వరగా తగ్గుతాయి. వీటిఓల్నఇ క్యాల్షియం పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు కండరాలనూ, దంతాలనూఇ, ఎముకల్నీ దృఢంగా మారుస్తాయి. రక్తం శుద్ధి అవుతుంది. గొంతునొప్పిని, ఆస్తమా, కండరాల నొప్పిని తగ్గించే గుణం వీటిలో ఉంది. రేగు గింజలను పొడి చేసి నూనెతో కలిపి రాసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి.

**చెరకు గడలు...** దీనిలో గ్లూకోజ్ శాతం ఎక్కువ. శరీరంలో తేమ కోల్పోయినప్పుడు డీ హైడ్రేట్ అవుతుంది. ఈ గడల్లో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఇనుము, మాంగనీసు ఉంటాయి. ప్రొటీన్లూ ఎక్కువే. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లూ, మంట, నొప్పి వంటి సమస్యలతో బాదపడేవారు గ్లాసు చెరకు రసంలో కొద్దిగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లూ కలిపి తీసుకోవడం మంచిది. ఇవి శరీరంలోని రకరకాల ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ కూడా శుభ్రపడుతుంది. ❑



# డైమండ్ రింగ్‌కి 'గిన్నిస్' రికార్డు !


'కొడితే ఏనుగు కుంభస్థలాన్నే బద్దలుకొట్టాల'నుకుంటారు కొందరు. కేరళకు చెందిన రిజీషా ఇందుకు మినహాయింపు కాదు. డిజైనింగ్‌పై మక్కువతో జ్యుయలరీ డిజైనింగ్ కోర్సు చేసిన ఆమె. తొలి ప్రయత్నంలోనే ప్రత్యేకమైన డిజైన్‌తో వజ్రపుటుంగరాన్ని తయారుచేసింది. వంద కాదు, వెయ్యి కాదు. ఏకంగా 24 వేల పై చిలుగుకు వజ్రాలు పొదిగిన ఈ ఉంగరం.. ఇటీవలే 'గిన్నిస్ వరల్డ్ రికార్డు'ల్లో చోటు సంపాదించింది. దీనికి సంబంధించిన షార్ట్ వీడియోను గిన్నిస్ బుక్ వారు తమ అధికారిక సోషల్ మీడియా పేజీలో పోస్ట్ చేయగా.. ఆ ఉంగరం అందానికి ప్రపంచమంతా ఫిదా అయిపోతోంది. మరి, అనుకోకుండా తన సొంతమైన ఈ అరుదైన రికార్డు గురించి రిజీషా ఏమంటుందో తెలుసుకుందాం..

రిజీషా పూర్తి పేరు.. రిజీషా తరూాతు వీటిల్ కేరళలోని కోజికోడ్‌కు చెందిన ఈ 27 ఏళ్ల అమ్మాయిది స్వర్ణకారుల కుటుంబం. అయితే తన కుటుంబంలో ఈ తరంలో కులవృత్తిని చేపట్టిన వారెవరూ లేరు. దాంతో తాను ఈ వృత్తిని స్వీకరించాలని నిర్ణయించుకుంది. చిన్న వయసు నుంచే డిజైనింగ్ పైఉన్న మక్కువతో జ్యుయలరీ డిజైనింగ్ చేయాలని సంకల్పించుకుంది రిజీషా.

**అనుకోని అవకాశం.. అరుదైన డిజైన్...** అనుకున్నట్లే బిటెక్ పూర్తయ్యాక కోజికోడ్‌లోని 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'లో 'లైఫ్‌స్టైల్ యాక్సెసరీ డిజైనింగ్'లో ఇటీవలే మాస్టర్స్ పూర్తిచేసిన ఆమెకు ఓ అరుదైన అవకాశం వచ్చింది. ఆమె ప్రతిభ, జ్యుయలరీ డిజూనింగ్‌పై ఆసక్తిని తెలుసుకున్న మలప్పురానికి చెందిన ఎస్‌డబ్ల్యూఎ డైమాన్స్ వారు ఆమెను ఓ ప్రత్యేకమైన ఉంగరం తయారుచేయమని సంప్రదించారు. దాన్నే మహాదవకాశంగా భావించిన రిజీషా.. ఇందుకోసం ఓ అరుదైన మోడల్‌ని ఎంచుకుంది. పింక్ ఆయిస్టర్ మాష్రూమ్‌ను పోలినట్లుగా ఉండే ఉంగరం తయారుచేయాలనుకుంది. అదే బొమ్మను కాగితంపై అందంగా చిత్రించింది. మరో నలుగురు కళాకారులతో కలిసి కేవలం 90 రోజుల్లో ఈ ఉంగరాన్ని తయారుచేసిందామె. అయితే దీని డిజైన్ ఎంత ప్రత్యేకమైందో.. దీని అణువణువూ పొదిగిన తెల్లటి వజ్రాలూ ఉంగరానికి అంతకుమించిన అందాన్ని తీసుకొచ్చాయని చెప్పచ్చు.

**'గిన్నిస్' రికార్డు.. ఉద్యోగమూ..!**

'ది టచ్ ఆఫ్ అమీ'గా నామకరణం చేసిన ఈ ఉంగరం తయారీలో భాగంగా.. ప్లాస్టిక్ మౌల్డ్ సహాయంతో 41 రకాల మష్రూమ్ పెటల్స్‌ని తయారుచేసింది రిజీష. ఆపై 3-డి ప్రింటింగ్ టెక్నాలజీతో వాటిని రీక్రియేట్ చేసి.. పింక్ ఆయిస్టర్ మాష్రూమ్ ఆకృతిని తీసుకొచ్చింది. దానిని బంగారంతో పూత పూసి.. ఉంగరం అణువణువునూ. మొత్తంగా 24,679 వజ్రాలతో చేత్తోనే పొదిగింది. దీని బరువు 344 గ్రాములు, కాగా ధర సుమారు రూ.80 లక్షలకు పైమాటే! అయితే ఇలా ఇన్ని వజ్రాలు పొదిగి ఓ ఉంగరం తయారుచేయడం ఇదే తొలిసారి కావడంతో.. ఈ ఆభరణం 'ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'తో పాటు ఇటీలే 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్'నూ సొంతం చేసుకుంది. గతంలో ఓ భారతీయ వజ్రాభరణాల సంస్థ 12,638 వజ్రాలతో ఉంగరం తయారుచేసి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కింది. ఇప్పుడు ఆ రికార్డును తన సృజనాత్మకతతో బద్దలు కొట్టింది రిజీషా. అంతేకాదు.. తన ప్రతిభను మెచిన ఎస్‌డబ్ల్యూఎ డైమండ్స్ వారు ఆమెకు 'చీఫ్ డైండ్ డిజైనర్'గా ఉద్యోగమిచ్చి గౌరవించడం విశేషం.





**అరుదైన రికార్డు తెచ్చిన సంతోషమిది !........** కేరళ రాష్ట్రంలోనే జ్యుయలరీ డిజైనింగ్‌లో చీఫ్ డైమండ్ డిజైనర్ వంటి ఉన్నత స్థానాన్ని అందుకున్న తొలి మహిళగా నిలిచింది రిజీషా. 'ఆభరణాల తయారీపై మక్కువకు తోడు మా కుల వృత్తికి ఆధునికతను జోడించి సరికొత్త డిజైన్లను రూపొందించడానికే ఈ కెరీర్‌ను ఎంచుకున్నా. అందుకే బిటెక్ పూర్తి కాగానే ఎన్‌ఐటిలో ప్రత్యేక కోర్సు చేశా. ఇక్కడ జ్యుయలరీ డిజైనింగ్‌లో ఉన్న అమ్మాయిలు తక్కువ ఒకవేళ ఉన్నా.. వారికి ఇక్కడ ప్రోత్సాహం కరువడంతో ఇతర రాష్ట్రాల్లో ఇతర దేశాల్లో తమ నైపుణ్యాలను చాటుతున్నారు. ఏదైనా నా తొలి డిజైన్‌కే ప్రతిష్ఠాత్మక గినిస్ రికార్డు రావడం చాలా సంతోషంగా ఉంది.' అంటూ ఉప్పొంగిపోతోందీ యువ డిజైనర్. ఇక ఈ విలువైన ఉంగరం తాలూకు వీడియోను ఇటీవలే గిన్నిస్ బుక్ వారు తమ అలధికారక ఇన్‌స్టా పేజీలో పోస్ట్ చేయగా.. అది వైరల్‌గా మారింది దాని అందానికి అదరూ ఫిదా అయిపోతున్నారు. ❑

# లంగావోణీల అందం

సంప్రదాయ వేడుకలు ఏవైనా టీనేజ్ అమ్మాయిలకు లంగావోణీలదే హవా. చుడీదార్, జీన్స్‌ప్యాంట్, టీషర్టులతో విసుగుచెందిన యువతులు పార్టీవేర్లకు మాత్రం లంగావోణీలనే ధరించాలంటున్నారు. ప్రత్యేకంగా వోణీలు హెవీబార్డర్లతో వస్తున్నాయి. ఖరీదైన డిజైన్ చేసిన జాకెట్లు, లంగాలతో రెడీమెడ్‌గా లభిస్తుండడంతో వీటిని ధరించి, అందరినీ ఆకట్టుకుంటున్నారు. మీకు నచ్చితే కొనేయండి..



**చెలి చిట్కా** క్యాలీఫ్లవర్‌తో వంటకాలు చేసేటప్పుడు అందులో కాసిని పాలు కలిపితే వంట మరింత రుచిగా ఉంటుంది.



## ఆరోగ్య భాగ్యం

# రికరెంట్ ఫీవర్



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

**ఇన్ఫెక్షన్స్ వల్ల జ్వరం రావడం** ఎ. వైరల్- తరుచుగా వచ్చి దానంతట అవే తగ్గిపోతుంటాయి. ఇబి పార్వోవైరస్, హెర్పిస్ వైరస్, హెచ్ఐవి వైరస్ ఇవి పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తాయి. వైరల్‌హెమరేజిక్

**బి. బాక్టీరియల్ :** అన్‌కాంప్లికేటెడ్‌గా ఇవి వస్తాయి. రిలాప్సింగ్ ఫీవర్, మెనింగో కాక్సిమియా, బ్రూసిల్లోసిస్, మెర్సియా, ఎంటిరోకోలైటిస్, మైక్రోబాక్టీరియా డెంగ్యూ ఫీవర్, ఎల్లోఫీవర్, కోలోరాడోటిన్ ఫీవర్, యూరినరీ ఇన్ఫెక్షన్స్, ఎండో కార్డయిటిస్, కొలంబైటిస్ ఆస్టియోమయలైటిస్, డెంటల్ అబ్సెస్.

**సి. పారసైటిక్ :** రిలాప్సింగ్ మలేరియా, రీఆక్టివేషన్ ఆఫ్ ప్లాస్మోడియం మలేరియా

**డి. ఫంగల్ ఇన్ఫెక్షన్స్ :** హిస్టోప్లాస్మోసిస్ కాస్టిడియో అయోడొమైకోసిస్.

**ఇ. ఇన్‌ఫ్లమేటరీ/ ఇమ్యూలాజికల్ కారణాలు:** ఇడిటబుల్ ఒరల్ సిండ్రోమ్, క్రోన్స్ డిసీజ్, స్టిల్స్ డిసీజ్, రుమాటాయిడ్ అర్థయిటిస్, బెస్ట్రి డిసీజ్, ఎరిడిటరీ పీరియాడిక్, ఫీవర్, ఐజిడ సిండ్రోమ్, హైపర్ ఐజిడి సిండ్రోమ్, ఫెమిలి యల్ కోల్డ్ ఆర్టికేరియా.

**2. నాన్ ఇన్ఫెక్షువస్ డిసీజెస్ :** ట్యూమర్స్, లింఫోమాస్ నరాల వ్యాధులు, డ్రగ్స్, మందులు, ఆటోఇమ్యూన్ డిసీజెస్, ల్యాకీమియా, హైపర్ సెన్సిలటీడిసీజ్, గ్రాన్యుల్‌మాటస్ డిసీజెస్.

**వ్యాధి లక్షణాలు :** జ్వరం గొంతునొప్పి, లింఫ్ గ్రంథుల వాపు, ఎపిగ్లోటైటిస్, చలి, వణుకు, ఆకలి లేకపోవడం, డీహైడ్రేషన్, తలనొప్పి కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, వికారం, నీరసం, డిప్రెషన్, కడుపునొప్పి, రాష్, రక్తహీనత, ఎరిదిమా నోడోసమ్, కాళ్లుచేతుల వాపు, రాత్రిళ్ల చెమటలు, హైపరస్ప్లీషియా,

**కాంప్లికేషన్స్ :** బ్లీడింగ్ డిస్‌ఆర్డర్స్, న్యూమోనియా, స్లీఎనిక్‌రప్చర్, హైపాటిక్, కార్డియాన్ ఫెయిల్యూర్. నరాల వ్యాధులు, యూరినరీ ఇన్ఫెక్షన్స్, త్రాంబోసైటోపీనియా వంటి కాంప్లికేషన్స్ కల్గుతాయి.

**చికిత్స :** ◗ పేదరికం, వృత్తి, కాంటాక్ట్, అపరిశుభ్రతను బట్టి వ్యాధి నిర్ధారణ చేయాల్సి వుంటుంది. ◗. రికరెంట్ ఫీవర్స్ చంటి పిల్లల్లో, వృద్ధుల్లో లోగ్రేడ్ టెంపరేచర్ కల్గి ఉంటుంది. ఉదా: పిల్లల్లో దంతాలు వచ్చినపుడు, స్ట్రెస్ టి.బి. థైరాయిడైటిస్, శ్వాసకోశ వ్యాధులు, యురీనరీ ఇన్ఫెక్షన్, మెడికేషన్, ఆటో ఇమ్యూన్ డిసీజెస్, సెప్సిస్,

◗ జ్వరం వచ్చినపుడు జ్వరం తీవ్రతను బట్టి బ్లారిహెట్స్ కప్పడం (చలి ఉన్నప్పుడు) వేడి పానీయాలు తీసుకోవడం, పొడి వాతావరణం లో, పరిశుభ్ర వాతావరణంలో వుండడం ముఖ్యం.

◗ డీహైడ్రేషన్ లేకుండా ఫ్లూయిడ్స్ ఎక్కించాలి.

◗ మంచి పోషకాహారం, పరిశుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవాలి. విశ్రాంతి అవసరం.

◗ అవసరమైతే రోగిని సపరేట్‌గా ఉంచి చికిత్స చేయాల్సి వుంటుంది. కాంటాక్ట్ వల్ల ఇన్ఫెక్షన్స్ వల్ల వ్యాధి ఇతరులకి సులభంగా వ్యాపిస్తుంది. నీట్‌నెస్ ముఖ్యం. ❑

# ఏకాగ్రత పెరుగుతుంది

రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడవాలా.. మనసు ప్రశాంతంగా ఉండాలా.. మేను మెరిసిపోవాలా.. ఆరోగ్యమూ కావలంటారా.. అయితే ఉదయం లేవగానే ఈ యోగాసనాలు వేయడానికి ప్రయత్నించండి. అన్నీ మీ సొంతమవుతాయి.

**ధ్యానం:** ఐదు నిమిషాలపాటు కళ్లు మూసుకుని ధ్యానం చేయండి. ఇలా రోజు చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. మనసు ప్రశాంతంగా మారుతుంది.

**చైల్డ్ పోజ్:** మ్యాట్‌పై మోకాళ్లను మడిచి పాదాలు పిరుదులను తాకేలా కూర్చోవాలి. ముందుకు వంటి చేతులు, తలను భూమికి తాకిస్తూ గాలి పీల్చుకోవాలి. ఈ స్థితిలో మీరు ఉండగలిగనంత సేపు ఉండాలి. ఆ తర్వాత పైకి లేచే క్రమంలో గాలిని బయటకు వదలాటి. ఇలా కనేఈసం అయిదే నుంచి పదిసార్లు చేయాలి. ఇలా చేయడం వల్ల పొట్ట తగ్గుతుంది. చర్మం కాంతులీనుతుంది.

**క్యాట్ కౌ ..** రెండు పీలు స్తూ, పొట్టను లోపలివైపున కు లాగాలి. ఇప్పుడు గాలి వదులుతూ తలను పైకి లేపాలి ఇలా ఇరవై సార్లు చేయాలి. ఈ ఆసనం వేయడం వల్ల మెడ భుజాలు, వెన్ను కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. నాడులు ఉత్తేజంగా మారతాయి. చాలాసేపు కూర్చొని పనిచేసేవారు దీన్ని ప్రయత్నిస్తే మంచిది. ❑



## ఆధ్యాత్మికం

# ఆత్మ విశ్వాసం



మనిషి దైనందిన జీవితంలో.. భగవం తున్ని అనేక రూపాలుగా భావించి, మలుచుకుని, ఆరాధిస్తున్నాడు. పూర్వం నుండి కూడా ఒక్కో మతానికి ఒక్కో రూపంగా, అనేక పేర్లతో పిలుస్తూ.. దైవారాధనచేస్తున్నారు. భగవంతుడు ఒక్కడే అనే నానుడి అనేక గ్రంథాలు విశదపరుస్తున్నా కూడా.. కులదైవాలుగా విశ్వసించడం అనాది నుండి ఆచార వ్యవహారంగా మారుపోయింది. భగవంతుడు నిరాకారుడు. అంటే ఆకారం లేనివాడు. అందుకే ఆత్మతో పోల్చుకుంటాము. శిలను శిల్పంగా మలిచి, ప్రతిష్టించి పూజలు చేస్తున్నాము. కానీ అందుకలడు ఇందు లేడనే సందేహం వలదని సాక్షాత్తు విష్ణు స్వరూపు డైన ప్రహ్లాదుడు విశ్వసించాడు. భగవంతుడు పంచభూతాలలో నిక్షిప్తమై ఉన్నాడు. దైవారా ధన వలన మనిషి జ్ఞానాన్ని పొందుతాడు. మనసు నిర్మలం చేత కామ, క్రోధ, మోహ, మద మత్సరాలను విడనాడి, మానవత్వానికి మరో రూపంగా జీవించగలుగు తాడు. దైవాన్ని ఆరాధిం చడం వలన కలిగే ఫలితం అనన్యమైనది. ధ్యానించడం వలన పాపాలు తొలగవు. పరమార్థ స్వరూపాన్ని అందులోని తాత్వికతను గుర్తెరిగిననాడే మనిషి నడవడికలో మార్పు వస్తుంది. ఆ మార్పు వలన జీవన సరళిలో స్పష్టత చేకూరినప్పుడే మనిషి కోరిక సఫలీకృత మైందని గ్రహించాలి. భారం మొత్తం భగవంతునిపై వేసి, మనం తేలిక పడినంత మాత్రాన కష్టాలు తీరిపోవు. చేసే పని సవ్యంగా జరగాలని విశ్వసిస్తూ.. పట్టుదలతో పూర్తి చేసినప్పుడే మనిషి గెలిచినట్టు. దైవారాధన అంటే ఆత్మ విశ్వాసం, నమ్మకం, ధైర్యం, ఇవి కలిగినప్పుడే ఫలితమనేది పొదిలో ఇమడగలుగుతుంది. మనిషి జీవితానికి ఒక సార్థకర చేకూరుతుంది. దైవారాధన వలన మనసుకు స్థిమితం కలుగుతుంది దీనివలన అజ్ఞానమనే చీకటి తొలగి, మనిషి మసలుకోవాల్సిన తీరు ఏర్పడుతుంది. సమ్యంగా నడిచినప్పుడే జన్మ ఫలితానికి ఒక నిండుదనం వస్తుంది. కోరికతో ఫలితం రాదు. దీనికి కష్టం పట్టుదల, తోడైతేనే ఫలితం సిద్ధిస్తుంది. ❑

# వీటితో తక్షణ శక్తి !

ఈ సీజన్‌లోనే మామిడి పండ్లు లభిస్తాయి. నేరుగా తినే కన్నా జ్యూస్ రూపంలో తీసుకుంటే తక్షణ శక్తి లభిస్తుంది. శరీరానికి కావలసి నపోషకాలు సమ కూరుతాయి. ❑

శరీరానికి కావలసిన పోషకాలు. యాంటీ ఆక్సిడెంట్లు అభిస్తాయి.

◗ బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్, రాస్ప్‌బెర్రీఈస్, గూస్‌బెర్రీస్ అని రకరకాల బెర్రీలు అందు బాటులో ఉన్నాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, తగినంత ఫైబర్ లభిస్తుంది. రోజూ అరకప్పు నుంచి ఒక కప్పు బెర్రీస్ తీసుకోవాలి గ్రిల్డ్ మీట్, సలాడ్స్‌తో కలిపి కూడా బెర్రీస్ తినొచ్చు.

◗ యాపిల్స్, పియర్స్‌లో చక్కెర తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

◗ నిమ్మజాతి పండ్లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కానీ ద్రాక్షపండ్లలో ఉండదు. వీటిని సలాడ్స్‌తో కలిపి తీసుకోవచ్చు. ద్రాక్షను అవకాడో ముక్కలతో కలిపి తీసుకుంటే మరింత ఆస్వాదించవచ్చు.

◗ యాపిల్స్, పియర్స్‌లో మాదిరిగానే ఆప్రికాట్స్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. అంతేకాకుండా విటమిన్ సి, ఫైబర్ అధికంగా లభిస్తుంది.

◗ అరటి పండ్లు ఏడాది పొడవునా లభిస్తాయి. వీటిని ఎనర్జీ పవర్ హౌజ్‌లుగా చెప్పుకోవచ్చు.

◗ వేసవిలో ముందుగా ఇష్టపడేది మామిడి పండ్లనే.



ఆట

# సూపర్‌ఫోర్‌లో సత్తాచాటిన పాకిస్థాన్

## ఐదు వికెట్ల తేడాతో భారత్‌పై విజయం



దుబాయి: భారత్ పాకిస్థాన్ జట్లు రెండోసారి తలపడిన ఆదివారం మ్యాచ్‌లో చివరినిమిషం వరకూ కూడా ఉత్కంఠభరితంగానే సాగింది. చివరకు ఐదు వికెట్ల నష్టానికి 19.5 ఓవర్లలో 182 పరుగులుసాధించి పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. 19వ ఓవర్‌నుంచి మ్యాచ్ మొత్తం నరాలు తెగే ఉత్కంఠతో సాగింది. చివరకు ఇఫ్తికర్ అహ్మద్, ఖుష్‌దిల్‌షాల బ్యాటింగ్‌లో జట్టుకు అవసరమైన చివరి రెండు బంతుల్లో రెండుపరుగులను సాధించేసారు. చివరి బంతి మిగిలి ఉండగానే పాక్ జట్టు విక్టరీ నమోదుచేసింది. చివరకు ఐదు వికెట్లతేడాతో మ్యాచ్‌గెలిచి భారత్‌పై విజయం నమోదుచేసింది. ఈ మ్యాచ్‌లో చివరివరకూ తమ పట్టునునిలుపుకుంటూ వచ్చినా బౌలింగ్‌లో కొంతమేర నిస్తేజం ఆవహించడంవల్లనే విజయం పాక్‌వైపు మళ్లిందని క్రికెట్ పండితుల అంచనా. పాక్‌జట్టులో మహ్మద్ రిజ్వాన్ 51 బంతుల్లో 71 పరుగులుచేసి రాణించాడు. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో పాక్ జట్టు విజయానికి ఆతడే కీలకం అయ్యాడు. రిజ్వాన్ తన మొదటి బాల్‌తోనే బౌండరీ బాదాడు. కెప్టెన్ బాబర్ ఆజమ్ కూడా మొదటి ఓవర్‌లోనే బౌండరీలే లక్ష్యంగా సాధించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేసింది. 44 బంతుల్లోనే 60 పరుగులుచేసి ఆసియా టోర్నీలో మొట్టమొదటి హాఫ్‌సెంచరీ నమోదుచేసాడు. 182 పరుగుల లక్ష్యసాధనతో బరిలోకి దిగిన పాకిస్థాన్ టీమ్‌లో బాబర్ ఆజమ్ 14 పరుగులుచేసాడు. ఆరంభంలోనే ఔట్ అయినా మరో ఓపెనర్ రిజ్వాన్ మాత్రం అర్థసెంచరీకిపైగా పరుగులుచేసి జట్టును ట్రాక్‌లోకి తెచ్చాడు. రిజ్వాన్ ఆరు బౌండరీలు, రెండు సిక్సులు కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఆతడికి తోడుగా వమ్మద్ నవాజ్ 20 బంతుల్లోనే ఆరుఫోర్లు, రెండు సిక్స్‌లతో 42 పరుగులుచేసి బ్యాట్‌ను ఝుళిపించాడు. కానీ టీమ్‌స్కోరు 147 వద్ద రిజ్వాన్ ఔట్ కాగా అక్కడినుంచి భారత్ జట్టు నిలువరించేప్రయత్నంచేసింది. ఈ క్రమంలోనే ఆసిఫ్ ఆలీ 18 బంతుల్లో రెండుఫోర్లు ఒకసిక్స్‌తో 16 పరుగులుచేసాడు. ఈక్రమంలోనే ఆసిఫ్ ఆలీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను చివరిలో అర్షదీప్‌సింగ్ నేలపాలుచేసాడు. దాంతో మ్యాచ్ భారత్ జట్టుచేతుల్లోంచి జారిపోయింది. ఆలైఫ్ తర్వాత సిక్స్, ఫోర్ బాదిన ఆసిఫ్ పాక్‌ను విజయతీరాలకు చేర్చి ఔట్ అయ్యాడు. చివరిలో ఖుష్‌దిల్‌షా 14 నాటౌట్‌గాను, ఇఫ్తికర్ అహ్మద్ రెండు పరుగులుచేసి నాటౌట్‌గా మ్యాచ్‌ను గెలిపించి పాక్‌పరువును కాపాడారు. మ్యాచ్‌లో అంతకుముందు విరాట్‌కోహ్లీ బ్యాట్‌తో మెరుపులు మెరిపించాడు. 44 బంతుల్లో నాలుగుఫోర్లు ఒక సిక్స్‌తో అర్థశతకానికిపైగాచేసాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేసింది. ఆతనితోపాటు కెఎల్‌రాహుల్ 20 బంతుల్లో ఒకఫోరు, రెండు సిక్స్‌లతోపాటు మొత్తం 28 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్‌శర్మ 16 బంతుల్లో మూడుఫోర్లు, రెండుసిక్స్‌లతో 28 పరుగులుచేసి జట్టుస్కోరును పెంచగలిగాడు. సూర్యకుమార్ యాదవ్‌పది బంతుల్లో రెండుఫోర్లతో 13 పరుగులు మాత్రమే చేసాడు. అలాగే రిషబ్‌పంత్‌కూడా 12 బంతుల్లో రెండు ఫోర్లతో 14పరుగులుచేసి నిరాశపరిచారు. హార్థిక్‌పాండ్యా అయితే ఒక్కపరుగులేకుండానే తేలిపోయాడు. అయినా కూడా చివరి ఓవర్‌వరకూ క్రీజులో నిలిచిన కోహ్లీ భారత్‌కి 181 పరుగుల స్కోరును అందించాడు. పాక్ బౌలర్లలో షదాబ్‌ఖాన్ రెండు వికెట్లు తీసాడు. నసీమ్‌షా, హారిస్ రవూఫ్, మహ్మద్ హాస్నేన్, మహ్మద్‌నవాజ్‌లు తలొక వికెట్ పడగొట్టారు. కీలక సమయాల్లో భారత్ చెత్త బౌలింగ్, ఫీల్డింగ్‌లు పాకిస్థాన్‌కు కలిసివచ్చాయి.

# ఆసియాకప్‌టోర్నీలో క్రికెటర్లమధ్య అసహనం

## గుణతిలక, రషీద్‌ఖాన్ల మధ్య వాగ్వాదం

**దుబాయి:** ఆసియాకప్ టోర్నీలో సూపర్‌ఫోర్‌కు వెళ్లేక్రమంలో జట్ల ఆటగాళ్లలో అసహనం పెరుగుతోంది. తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. దీనితో ఇరుజట్లమధ్య కవ్వింపులు, గొడవలు కూడాప్రారంభం అయ్యాయి. శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య జరిగిన సూపర్4 మ్యాచ్‌లో శ్రీలంక క్రికెటర్ దనుష్క గుణతిలక ఆఫ్ఘనిస్తాన్ టాప్ స్పిన్నర్ రషీద్‌ఖాన్‌లమధ్య వాగ్వాదంచోటుచేసుకుంది. నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న భానుక రాజపక్సె చొరవతీసుకోవడంతో సద్దుమణిగింది. శ్రీలంక విజయానికి చివరి 30 బంతుల్లో 49 పరుగులుచేయాల్సివచ్చింది. క్రీజులోకి వచ్చిన భానుక రాజపక్సె, నవీన్ ఉల్‌హక్ బౌలింగ్‌లో వరుసగా నాలుగు,నాలుగు,ఆరు బాదాడు. అదే ఓవర్‌లో చివరిబంతికి రాజకపక్సె క్యాచ్ ఇచ్చాడు. ఫీల్డర్ షిన్వారీ మాత్రం చేతుల్లోపడిన బంతిని వదిలేసాడు. దాంతో ఆఫ్ఘన్‌టీమ్ తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ కనిపించారు. తర్వాత 17వ ఓవర్‌లో రషీద్‌ఖాన్ బౌలింగ్‌కి రాగా అప్పటికే మూడు ఓవర్లు బౌలింగ్‌చేసిన ఆతడు వికెట్‌లేకుండా 28 పరుగులిచ్చాడు. రషీద్‌ఖాన్ ఒత్తిడికి తగ్గట్లే ఓవర్ మొదటి బంతికే గుణతిలక ఫోర్ కొట్టాడు. రషీద్ ఆఫ్‌స్టంప్‌కి వెలుపలగా విసిరిన బంతిని గుణతిలక రివర్స్ స్వీప్‌షాట్ ఆడేసి థర్డ్‌మ్యాన్‌దిశగా బౌండరీకి తరలించాడు. సహనం కోల్పోయిన రషీద్‌ఖాన్ నోరుజారగా గుణతిలక కూడా బదులిస్తూ ముందుకువచ్చాడు. ఇద్దరిమధ్య వాగ్వాదం పెరగడంతో అక్కడే ఉన్న రాజపక్సె సర్దిచెప్పి పంపించేసాడు. అదే ఓవర్‌లో గుణతిలకని రషీద్‌క్లీన్‌బౌల్డ్‌చేసాడు. చివరకు శ్రీలంక నాలుగు వికెట్ల తేడాతో విక్టరీ సాధించింది. ఇదే టోర్నీ లీగ్‌దశలో శ్రీలంక ఎనిమిది వికెట్ల తేడాతో ఆఫ్ఘన్‌చేతిలో ఓటమి పాలయింది.

# ఇంటర్నేషనల్ టి20లకు ముష్ఫికర్ గుడ్‌బై



**దుబాయి:** బంగ్లాదేశ్ సీనియర్ వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీమ్ ఇంటర్నేషనల్ టి20లకు రిటైర్మెంట్‌ప్రకటించాడు. యుఎఇ వేదికగా జరుగుతున్న ఆసియా కప్ 2022లో ఆడిన 35 ఏళ్ల ముష్ఫికర్ రహీమ్ అంచనాల్ని అందుకోలేకపోయాడు. దాంతో బంగ్లాదేశ్ టీమ్‌కూడా ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంకచేతిలో ఓడిపోయి గ్రూప్‌దశలోనే ఇంటిబాటపట్టింది. ఈనేపథ్యంలో 35 ఏళ్ల రహీమ్ ఇంటర్నేషనల్ టి20లకు గుడ్‌బై చెపుతున్నట్లుప్రకటించాడు. ఆసియా కప్‌టోర్నీలోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు బంతులు ఆడిన ముష్ఫికర్ రహీమ్ ఒక్కపరుగుకే ఔట్ అయ్యాడు. రషీద్‌ఖాన్‌చేతిలో ఆతడు ఎల్బీగా దొరికాడు. తర్వాత శ్రీలంకతో జరిగినమ్యాచ్‌లోను ఐదు బంతుల్లో నాలుగు పరుగులకే ఔట్ అయ్యాడు. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ బంగ్లాదేశ్‌ప ఏలవంగా ఓడిపోయింది. గ్రూప్బఇనుంచి బంగ్లాదేశ్ ఇంటిబాట పట్టగా ఆటీమ్ కంటే బలహీనమైన ఆఫ్ఘనిస్తాన్ సూపర్‌ఫోర్‌కి అర్హత సాధించడం విశేషం. 2006 నుంచి టి20ల్లో ఆడుతున్న ముష్ఫికర్ రహీమ్ ఇప్పటివరకూ 102 మ్యాచ్‌లాడి 114.94 స్ట్రైక్‌రేట్‌తో 1500 పరుగులుచేసాడు. ఇందులో ఆరు అర్థసెంచరీలుమాత్రమే ఉన్నాయి. టెస్టు వన్డేలపై ఫోకస్ పెట్టేందుకు ఇంటర్నేషనల్ టి20లకు రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. కానీ ప్రైవేటు టి20 లీగ్స్‌లో ఆడేందుకు ఫ్రాంచైజీలకు అందుబాటులో ఉంటానని రహీమ్ స్పష్టంచేసాడు.

# అత్యధిక టి20ల విజేతగా శ్రీలంక కెప్టెన్ రికార్డు



**దుబాయి:** ఆసియాకప్‌టోర్నీ సూపర్‌ఫోర్‌లో శ్రీలంక అఫ్ఘన్‌జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్ల తేడాతోశ్రీలంక జట్టు గెలిచింది. అయితే ఈమ్యాచ్‌లో శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక అరుదైన రికార్డుసాధించాడు. టి20ల్లో అత్యధిక విజయాలు సాధించిన లంక కెప్టెన్‌గా రికార్డుసాధించాడు. ఆతడు ఇప్పటివరకూ 31 మ్యాచ్‌లకు కెప్టెన్సీ నిర్వహిస్తే 14 మ్యాచ్‌ల్లో శ్రీలంక గెలిచింది. 16 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. కెప్టెన్‌గా ఆతడి విన్నింగ్ పర్సంటేజి 46.77 శాతంగా ఉంది. అంతకుముందు అత్యధిక టి20 మ్యాచ్‌లు గెలిచిన కెప్టెన్లుగా 13 విజయాలతో జయవర్ధనే సంగక్కర, చండీమాల్‌లు సమానంగా ఉన్నారు. వీరిలో అత్యధిక ఇన్నింగ్స్ పర్సంటేజి ఉన్నవారిలో 65.78శాతంతో జయవర్ధనే మొదటి స్థానంలో ఉన్నాడు. మ్యాచ్‌పరంగాచూస్తే టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 175 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్‌పై గెలిచింది. శ్రీలంక బౌలర్లు దిల్షాన్ మధుషనక రెండు వికెట్లు తీస్తే ఆసిత ఫెర్నాండో, మహీష్ తీక్షణ తలొక వికెట్ తీసారు.

# గుజరాత్ జెయింట్స్‌లోకి యూనివర్సల్ బాస్

## లెజెండ్స్ లీగ్‌కోసం రానున్న క్రిస్‌గేల్



**న్యూఢిల్లీ:** ఆదాని స్పోర్ట్స్‌లైన్ మేనేజ్‌మెంట్‌లోని గుజరాత్ జెయింట్స్ యూనివర్సల్‌బాస్‌క్రిస్ గేల్‌ను తమ యజట్టులోకి తీసుకుంది. ఈనెల 16నుంచి కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో లెజెండ్స్ లీగ్‌క్రికెట్‌ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ లీగ్‌కోసం జమైకన్ ఆల్‌రౌండర్ వీరేంద్ర సెహ్వాగ్ సారథ్యంలోని గుజరాత్ జెయింట్స్ తరపున క్రిస్‌గేల్ ఆడుతున్నాడు. ముసాయిదా నిబంధనలప్రకారం లెజెండ్స్ లీగ్‌క్రికెట్‌ఫ్రాంచైజీలు తమ అందుబాటులో ఉన్న పర్సులిమిట్‌తో అదనపు ప్లేయర్లను ఎంచుకుని పూర్తిజట్టును ఖరారుచేసుకోడానిక ఇమూడురోజుల గడువు ఉంది. వర్చువల్‌డ్రాఫ్ట్ సమయంలో ఇప్పటివరకూ 15 మంది ప్లేయర్లను కొనుగోలుచేసేందుకు గుజరాత్ జెయింట్స్ ఇప్పటికే 5.5.1 కోట్లు ఖర్చుచేసింది. ఇంకా 4.28 కోట్ల పర్సుమనీ మిగిలింది. ఈసొమ్ముతోనే క్రిస్‌గేల్‌ను కొనగా మరికొందరిని కొనేవీలుకూడా ఉంది. క్రిస్‌గేల్ టి20 స్పెషలిస్టు మాత్రమేకాదు. ఆతడు టి20 క్రికెట్‌లో అనేక రికార్డులతో ఉన్నాడని లెజెండ్స్ లీగ్‌క్రికెట్ సిఇఒ సహవ్యవస్థాపకుడు రామన్ రహేజా అన్నారు. ఇకపోతే గుజరాత్ జెయింట్స్ జట్టు చాలాపటిష్టంగా కనిపిస్తున్నది. పార్థివ్‌పటేల్ వెస్టిండీస్ బ్యాటర్ లెండిల్ సిమన్స్ లాంటి టాపార్డర్ బ్యాటర్లుఉన్నారు. శ్రీలంక మిస్టరీ స్పిన్నర్ అజంతా మెండిస్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ డేనియల్ వెట్టోరి లాంటి స్పిన్‌దళం ఉంది. మిచెల్ మెక్లెనాగన్‌వంటి పేసర్లు కూడా ఉన్నారు. ఇక జట్టులో కెప్టెన్‌గా వీరేంద్ర సెహ్వాగ్, పార్థీవ్‌పటేల్, క్రిస్‌గేల్, ఎల్డన్ చిగుంబురా, క్రిస్ ట్రెమ్లెట్, రిచర్డ్ లెవి, గ్రేమ్‌స్వాన్, జోగిందర్‌శర్మ, అశోక్‌దిండా, డేనియల్ వెట్టోరి, కెవిన్‌ఒబ్రెయిన్, స్టువర్ట్ బిన్నీ, మిచెల్ మెక్లెనాఘన్, లెండిల్‌సిమ్మన్స్, మన్విందర్‌బిస్లా, అజెంతా మెండిస్‌లున్నారు.

# జాతీయ క్రీడల మస్కట్ విడుదల చేసిన అమిత్‌షా





**అహ్మదాబాద్:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించే జాతీయ క్రీడాపోటీలకు సంబంధించిన మస్కట్, క్రీడాగీతాన్ని విడుదల చేసారు. 36వ జాతీయ క్రీడాపోటీలు ఏకా ఏరినా ట్రాన్స్ స్టేడియాలో ప్రారంభం అవుతున్నాయి. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రి అనురాగ్‌ఠాకూర్‌లు కూడా ఈ పోటీల ప్రారంభ వేడుకల్లో పాల్గొంటున్నారు. అలాగే ఈక్రీడలకోసం ఒక వెబ్‌సైట్‌తోపాటు మొబైల్ అప్లికేషన్‌ను కూడా ప్రారంభించారు. క్రీడలద్వారా సమైక్యత అన్న నినాదంతో ఈ జాతీయ క్రీడలు నిర్వహిస్తున్నారు. 36వ జాతీయ క్రీడలు ఏడేళ్ల తర్వాత పునఃప్రారంభం అవుతున్నాయి. ఈనెల 29 నుంచి అక్టోబరు 12వ తేదీ వరకూ జరుగుతాయి. గతంలో 2015లో జాతీయ క్రీడలు కేరళలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఏడువేలమంది క్రీడాకారులు హాజరవుతారని అంచనా. 36విభాగాల్లో వీరు పాల్గొంటారు. ఒకవిధంగా చెప్పాలంటే ఒలింపిక్‌క్రీడల తరహాలోనే జరుగుతున్నాయి. మల్లాఖంబ్, యోగాసనాలు కూడా మొట్టమొదటిసారి జాతీయ క్రీడల్లో ప్రవేశిస్తున్నాయి.

# క్యూఆర్ కోడ్స్ స్కాన్ చేస్తే..మీ ఖాతా ఖాళీ !

**ముంబై, సెప్టెంబరు 4:** మీకు లక్కీ డ్రా వచ్చింది. మీకు ఉచితంగా డబ్బులు పంపిస్తామని సైబర్ మోసగాళ్లు మీరు ఫోన్ చేసి క్యూఆర్ కోడ్



స్కాన్ చేయండి అంటూ మోసగాళ్లు ప్రజల వీక్‌నెస్‌ను బేస్ చేసుకుని ఏదో రకంగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఫ్రీగా వస్తే ఏదైనా తీసుకోవడానికి రెడీ అయిపోయే చాలా మంది, ఫ్రీగా డబ్బులు పంపిస్తాను అంటే ఎందుకు వద్దు అనాలి అని భావించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. నిత్యం అనేక మంది సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి ఇబ్బందులు పడుతున్నారు. డబ్బు పంపిస్తామంటూ మోసగాళ్లు పంపిన క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి కష్టపడి సంపాదించిన డబ్బును చాలా మంది పోగొట్టుకుంటున్నారు. ఆ తర్వాత లబోదిబోమంటున్నారు. సైబర్ క్రైమ్ అధికారుల ప్రకారం, ఇలాంటి మోసాలకు గురిఅవుతున్న వారు ఎక్కువగా విద్యార్థులు, యువకులు, ఉద్యోగులే కావడం విశేషం. చాలా క్యూఆర్ కోడ్ మోసాలు ఇ-కామర్స్ సైట్‌లలో పోస్ట్ చేయబడిన ప్రకటనల ద్వారా, వస్తువులను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం వంటి సందర్భాల్లో జరుగుతున్నాయి. సైబర్ క్రిమినల్స్ వారిని చాట్ ద్వారా సంప్రదిస్తారు మరియు కాంటాక్ట్ నంబర్‌ను తీసు కుని ఆపై వాట్సాప్ చాట్ చేయడం ప్రారంభిస్తారు. వస్తువు ధర గురించి కూడా చర్చించకుండా, వస్తువు కావాలంటే వారు పంపిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయమని చెప్తారు. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భారీ తగ్గింపు ధరలో ఆ వస్తువు లభిస్తుందని చెప్తారు. తద్వారా వారు నేరుగా వారి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు కాజేస్తారు. మోసగాళ్ల మాటలను గుడ్డిగా నమ్మి, బాధితులు అమాయకంగా సైబర్ క్రిమినల్స్ పంపిన క్యూఆర్‌కోడ్‌లను స్కాన్ చేస్తారు. వారు కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకుంటారు. ఇలాంటి అపూర మోసాలు నమోదవుతున్న నేపథ్యంలో పోలీసులు పౌరులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండాలని కోరుతున్నారు. క్యూఆర్‌కోడ్ అనేది మీరు ఇతరులకు డబ్బులు పంపించడానికి పంపే కోడ్‌అని, ఎవరైనామీకు క్యూఆర్‌కోడ్ పంపి స్కాన్ చేయండి, నేను మీకు డబ్బులు పంపిస్తాను అని చెబితే స్కాన్ చేయొద్దని సూచిస్తున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు.

# డిపాజిట్లపై సిటీ యూనియన్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు





**ముంబై, సెప్టెంబరు 4:** ప్రైవేట్ రంగ సంస్థ సిటీ యూనియన్ బ్యాంకు రెండు కోట్ల రూపాయల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూరిటీ ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను బ్యాంకు పెంచింది. సాధారణ ప్రజలకు 4.00శాతం నుంచి 6.00శాతం. సీనియర్ సిటిజన్‌లకు 4.00శాతం నుంచి 6.25శాతం అందించనుంది. 7 నుంచి 14 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.00శాతం వడ్డీరేటు, 15-45 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న టర్మ్ డిపాజిట్లపై 4.10శాతం వడ్డీరేటును అందిస్తోంది. 46-90 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.15శాతం వడ్డీరేటు లభిస్తుంది. 91-180 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న టర్మ్ డిపాజిట్లపై 4.25శాతం వడ్డీ, 181-270 రోజుల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.50 శాతం వడ్డీ లభిస్తుంది. 271-364 రోజుల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.00 శాతం వడ్డీరేటు, 365-399 రోజుల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.50శాతం వడ్డీరేటు, 400 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీరేటును బ్యాంకు అందిస్తుంది. 401-699 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.50శాతం వడ్డీరేటు, 700 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.75శాతం వడ్డీరేటు లభిస్తుంది. 701రోజుల నుంచి 10 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.50శాతం, 5 సంవత్సరాల మెచ్యూరిటీ కాలవ్యవధితో పన్ను ఆదా చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.00 శాతం వడ్డీరేటును ఇస్తోంది. సీనియర్ సిటిజన్‌లకు అదనంగా 0.25 శాతం వడ్డీని అందిస్తుంది.

# వాణిజ్యం

# డిజిటల్ కరెన్సీపై ఆర్‌బిఐ కసరత్తులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిజిటల్ కరెన్సీని ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఆర్‌బిఐ తన డిజిటల్ కరెన్సీని విడుదల చేసేందుకు అమెరికాకు చెందిన ఫిన్‌టెక్ కంపెనీ ఎఫ్ఐఎస్‌తో చర్చలు జరుపుతోంది. అదే సమయంలో ఈ సంవత్సరం తన డిజిటల్ కరెన్సీని ప్రారంభించే ముందు సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) కోసం పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని ఆర్‌బిఐ నాలుగు ప్రభుత్వం రంగ బ్యాంకులను కోరింది. ఆర్‌బిఐ మద్దతు ఉన్న సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ డిజి టల్ ఫార్మాట్‌లో నిల్వ చేయబడుతుంది. పేపర్ కరెన్సీకి మార్చడానికి ఒక ఆప్షన్ ఉంటుంది. ఆర్‌బిఐ డిజిటల్ కరెన్సీకి చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. తగిన నియంత్రణతో సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని సిద్ధం చేయడానికి ఆర్‌బిఐ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఉపయోగిస్తుందని భావిస్తు న్నారు. ఆర్‌బిఐ పైలట్ ప్రాజెక్ట్ కోసం నమోదు చేసుకున్న బ్యాంకులలో దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడాలున్నాయి. ఈయేడాది ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను సమర్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో డిజిటల్ కరెన్సీ లేదా సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని ఆర్‌బిఐ జారీచేయనున్నట్లు ప్రకటించారు. సెంట్రల్ బ్యాంకు నిర్వహించే డిజిటల్ కరెన్సీకి స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నాయని, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో సంప్రదించి



డిజిటల్ రూపాయిని ప్రవేశపెట్టే నిర్ణయం తీసుకున్నామని నిర్మలా సీతారామన్ గతంలో చెప్పానరు. భారతదేశంలో బ్యాంకింగ్ ట్రెండ్, ప్రోగ్రెస్ నివేదికను విడుదల చేస్తూ, సిబిఇసిల డైనమిక్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రాథమికి నమూనాను ప్రాథమికంగా అనుసరించడం, విస్తృతంగా పరీక్షించడం అవసరం. తద్వారా ఇది ద్రవ్యవిధానం, బ్యాంకింగ్ వ్యవస్థపై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది.

# 80% పెరిగిన మొబిక్విక్ రాబడులు

**ముంబై, సెప్టెంబరు 4:** మార్చి 2022తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్ మొత్తం ఆదాయం 80శాతం పెరిగి 543 కోట్ల రూపాయలకు చేరుకుంది. గతయేడాది కంపెనీ మొత్తం ఆదాయం 302.3 కోట్ల రూపాయలుగా ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.30 కోట్లతో పోలిస్తే దాని కంట్రిబ్యూషన్ మార్జిన్ రూ.145 కోట్లకు పెరిగిందని, 2021-22 ద్వితీయార్థంలో కార్యాచరణ లాభాలను నమోదు చేసిందని మొబిక్విక్ తెలిపింది. కంపెనీ చెల్లింపులు, డిజిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రెండు విభాగాల నుంచి ఆదాయాన్ని ఆర్జిస్తోంది. మొబిక్విక్ సహ-వ్యవస్థాపకురాలు ఉపాసన టకు మాట్లాడుతూ, రెండవ అర్థభాగంలో ఎబిటా లాభదాయకంగా ఉండడం అత్యంత ముఖ్యమైన అంశం. ఫిన్‌టెక్ కంపెనీ వేగంగా అభివృద్ధి చెందుతుంది. స్వల్పకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడమేకాకుండా, పూర్తి-సేవ నియోబ్యాంకుగా రూపాంతరం చెందాలనే దీర్ఘకాలిక లక్ష్యాన్ని కూడా సాధించగలదని ఆమె అన్నారు. కంపెనీ పనితీరు మరింత వేగవంతమవడానికి ప్రణాళికలను కలిగి ఉన్నట్లు ఉపాసన టకు అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు, వ్యాపారులకు ఆర్థిక యాప్‌గా మారడమే కంపెనీ లక్ష్యం అని, దీనికోసం ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తున్నట్లు కూడా ఆమె తెలిపారు.





## వెన్‌కాబ్ ధరలు


Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 102 |
| డ్రెస్డ్ | (Dressed) | 124 |
| విత్ స్కిన్ | (with skin) | 180 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 205 |

# విద్యుత్ వాహనాలపై కేంద్రం కీలక నిర్ణయం !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఎలక్ట్రిక్ వాహనాల ప్రమాదాలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అదనపు భద్రతా అవసరాల కోసం ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీల పరీక్ష ప్రమాణాలను సవరించింది. నిబంధనల కోసం డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మార్చి-జూన్ మధ్యకాలంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో వినియోగదారుల ఈవీ వెహికల్స్ అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో ప్రభుత్వం ఈవీ వెహికల్స్ పరీక్ష ప్రమాణాలను సమీక్షించడానికి, వాటిని బలోపేతం చేసే చర్యలను సిఫార్సు చేయడానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. తాజాగా ఆ కమిటీ సభ్యులు కేంద్రానికి ఈవీ టెస్టింగ్ ప్రమాణాల్ని మార్చాలని సిఫార్స్ చేస్తూ ఓ రిపోర్ట్‌ను అందించారు. ఆ రిపోర్ట్‌లో మంటలకు దారితీసే అంతర్గత సెల్ షార్ట్-సర్క్యూట్ కారణంగా బ్యాటరీ సెల్‌లు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఆన్‌బోర్డ్ ఛార్జర్, బ్యాటరీ ప్యాక్ డిజైన్ అదనపు భద్రతా అంశాలను ఇందులో పేర్కొన్నారు. వచ్చే నెల 1 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనలపై ప్రభుత్వం వాటాదారుల నుంచి సలహాలను కూడా కోరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.